నల్లగొండ వార్త

నల్లగొండ, సూర్యాపేట, యాదాద్రి భువనగిరి

శుక్రవారం 10, మార్చి 2023 16 పేజీలు






# మగువలేనిదే మనుగడ లేదు

సీనియర్ సివిల్ జడ్జి జిట్టా శ్యామ్‌కుమార్




2లో...

# వడ్డీలేని రుణాల విడుదల చేయడంపై హర్షం



జిల్లాలో 13,820 సంఘాలకు వర్తింపు

నేరుగా స్వయం సహాయక సంఘాల ఖాతాల్లో జమ

రెండు సంవత్సరాల నిధులు విడుదల

నడిగూడెం, ప్రభాతవార్త

ఈ ఏడాది అంతర్జాతీయ మహిళా దినోత్సవం కానుకగా స్వయం సహాయక సంఘాలకు వడ్డీ లేని రుణాలు ఇస్తున్నట్లు ప్రభుత్వం ప్రకటించింది. ఒకటి ఆరోగ్య మహిళ, రెండవది వడ్డీ లేని రుణం. దీంతో మహిళలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. గత కొంత కాలంగా వడ్డీ లేని రుణాలు పెండింగ్‌లో ఉన్నాయి. మహిళా దినోత్సవం సందర్భంగా వడ్డీ లేని రుణాల నిమిత్తం పట్టణ, గ్రామీణ ప్రాంతాల మహిళా స్వయం సహాయక సంఘాలకు ప్రభుత్వం రూ. 750 కోట్లు విడుదల చేసింది. ఈ విషయాన్ని రాష్ట్ర పురపాలక శాఖ మంత్రి కల్వకుంట్ల తారకరామారావు ప్రకటించిన సంగతి తెలిసిందే. ముందుగా మున్సిపాలిటీలలోని స్వయం సహాయక సంఘాలకు వడ్డీ లేని రుణాలు అందజేసి తరువాత గ్రామాల్లోని స్వయం సహాయక సంఘాలకు ఇవ్వనున్నారు. సంఘాల సభ్యులు బ్యాంకులలో రుణాలు తీసుకుని చెల్లిస్తున్నారు. వారి సంక్షేమం దృష్ట్యా వడ్డీ లేని రుణాలు ఇచ్చేందుకు ప్రభుత్వం నిధులు మంజూరు చేసింది.



2లో..

# డీలర్ల నియామకంపై చొరవ చూపని అధికారులు

అవస్థల పాలవుతున్న పల్లె ప్రజానీకం

# అంతులేని జాప్యం



**గుండాల ప్రభాతవార్త:** మారుమూల గ్రామీణ ప్రాంతాల్లో నిలువ నీడలేని నిరుపేదలకు నిత్యవసర సరుకులను పంపిణీ చేసేందుకు రూపకల్పన చేసిన రేషన్ షాపుల్లో ఏళ్ల తరబడి నుంచి ఇంచార్జి రేషన్ డీలర్లతోనే కాలం వెళ్లదీస్తున్నారు. ఇదిలా ఉంటే గత పాలకులు నిరుపేదలకు అందుబాటులోనే కావాల్సినన్ని సరుకులను మార్కెట్ రేట్ కంటే తక్కువకు ఈ రేషన్ డీలర్ల ద్వారా పంపిణీ జరిగేది. ప్రస్తుత రేషన్ షాపుల ద్వారా కేవలం రేషన్ బియ్యం వరకే పంపిణీ జరుగుతుంది. ఇంచార్జ్ రేషన్ డీలర్లతో వినియోగదారులకు సకాలంలో రేషన్ బియ్యాన్ని సరఫరా చేయలేకపోతున్నారన్న ఆరోపణలు లేకపోలేదు.

ఇదిలా ఉండగా గతంలో రేషన్ డీలర్లుగా విధులు నిర్వహించి చనిపోయిన సంఘటనలు అనేకంగా ఉన్నాయి. ఇటువంటి సందర్భంలో వారి వారసత్వంగా ఉన్న కుటుంబ సభ్యుల్లో ఒకరికి నియామక పత్రాలు అందజేయాల్సి ఉంది. ఇందుకు 10వ తరగతి ఖచ్చితంగా ఉత్తీర్ణత కావాల్సి ఉండాల్సిందే. గత కొన్ని సంవత్సరాలుగా రేషన్ డీలర్ల నిలిచిపోవడంతో ఇంచార్జి రేషన్ డీలర్లతోనే అధికారులు నెట్టుకొస్తున్నారు. ఫలితంగా అటు రేషన్ డీలర్లు,

2లో...



2లో...

# కోమటిరెడ్డీ.. నీ క్షమాపణ వద్దు.. ప్రవర్తన మార్చుకో

ఆధిపత్య అహంభావాన్ని భరించం

ఉత్తమ్‌కుమార్‌రెడ్డి స్పందించాలి

టిపిసిసి ఉపాధ్యక్షుడు డాక్టర్ చెరుకు సుధాకర్‌గౌడ్



2లో...

# మహిళలు ఇంటికే పరిమితం కాకూడదు

జిల్లా మొదటి అదనపు న్యాయమూర్తి కె.మారుతిదేవి

బీబీనగర్, మార్చి 9 ప్రభాతవార్త

మహిళలు ఇంటికే పరిమితం కాకుండా అధైర్య పడకుండా చట్టాలపై అవగాహన పెంచుకుని, సంఘంలో, ఆర్థికంగా ఎదగాలని జిల్లా మొదటి అదనపు న్యాయమూర్తి కె.మారుతిదేవి అన్నారు. బీబీనగర్‌లోని నెమరుగొమ్ముల గ్రామంలో జిల్లా న్యాయ సేవా అధికార సంస్థ, జాతీయ మహిళా కమిషన్

# వడ్డీ లేని రుణాల విడుదలపై హర్షం

ఒకప్పుడు వంటింటికే పరిమితమైన మహిళలు నేటి ఆధునిక యుగంలో పురుషులతో పాటు సమానంగా అన్ని రంగాల్లో పోటీ పడుతున్నారు. పలు రంగాల్లో పురుషుల కంటే ముందు వరుసలోనే ఉన్నారు. పాలకులు 33 శాతం రిజర్వేషన్ కల్పించిన తరువాత రాజకీయ, ఉద్యోగ, ఉపాధి, విద్య తదితర రంగాలలో తమదైన ముద్ర వేసుకుని రాణిస్తున్నారు. ప్రభుత్వాలు కూడా మహిళా సంక్షేమం, అభివృద్ధికి పలు పథకాలను ప్రవేశపెట్టి సమర్ధవంతంగా అమలు చేస్తుండడంతో మహిళలు ఉపయోగించుకుని అభివృద్ధి చెందుతున్నారు. ఎక్కడైతే స్త్రీలను గౌరవిస్తారో అక్కడ దేవతలు పూజలందుకుంటారు. భారత సంస్కృతిలో మహిళలకు ఎంతో ప్రాధాన్యత ఉంది. మహిళా సాధికారత సాధించేందుకు మహిళల సమగ్ర వికాసానికి వారిని సంఘటిత శక్తిగా తయారు చేయడమే లక్ష్యంగా ప్రభుత్వం మహిళా స్వయం సహాయక సంఘాలను ఏర్పాటు చేసింది. మహిళలను పొదుపు వైపు మళ్లించడం ద్వారా వారి కుటుంబాలను ఆర్థికంగా బలోపేతం చేయడం, అదే విధంగా ఆర్థిక క్రమశిక్షణ కల్పించడానికే ఈ సంఘాల ఏర్పాటు ముఖ్య ఉద్దేశ్యం. సమాజ సమస్యలపై అవగాహన పెంపొందించడం వాటి పరిష్కారంలో మహిళా సంఘాలను భాగస్వామ్యం చేయడం. ఈ సంఘాలపై నిత్య పర్యవేక్షణ ఉంటుంది. మహిళా సంఘాల ద్వారా తీసుకున్న రుణాలతో ఎంతో మంది ఉపాధి అవకాశాలను మెరుగుపర్చుకున్నారు. అందుకే ప్రభుత్వం మహిళా సమాఖ్యలను ఏర్పాటు చేసి వారి అభివృద్ధికి రుణాలను మంజూరు చేస్తూ ఉపాధి అవకాశాలు మెరుగుపరుస్తున్నారు. సంఘాల పనితీరును బట్టి ఏ, బి, సి, డి గ్రేడ్‌లను కూడా కేటాయిస్తారు. రుణాలు మంజూరు చేసి తిరిగి సకాలంలో చెల్లించేలా చర్యలు కూడా తీసుకుంటారు. ఈ ఏడాది అంతర్జాతీయ మహిళా దినోత్సవం కానుకగా స్వయం సహాయక సంఘాలకు వడ్డీ లేని రుణాలు ఇస్తున్నట్లు ప్రభుత్వం ప్రకటించింది. ఒకటి ఆరోగ్య మహిళ, రెండవది వడ్డీ లేని రుణం. దీంతో మహిళలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. గత కొంత కాలంగా వడ్డీ లేని రుణాలు పెండింగ్‌లో ఉన్నాయి. మహిళా దినోత్సవం సందర్భంగా వడ్డీ లేని రుణాల నిమిత్తం పట్టణ, గ్రామీణ ప్రాంతాల మహిళా స్వయం సహాయక సంఘాలకు ప్రభుత్వం రూ. 750 కోట్లు విడుదల చేసింది. ఈ విషయాన్ని రాష్ట్ర పురపాలక శాఖ మంత్రి కల్వకుంట్ల తారకరామారావు ప్రకటించిన సంగతి తెలిసిందే. ముందుగా మున్సిపాలిటీలలోని స్వయం సహాయక సంఘాలకు వడ్డీ లేని రుణాలు అందజేసి తరువాత గ్రామాల్లోని స్వయం సహాయక సంఘాలకు ఇవ్వనున్నారు. సంఘాల సభ్యులు బ్యాంకులలో రుణాలు తీసుకుని చెల్లిస్తున్నారు. వారి సంక్షేమం దృష్ట్యా వడ్డీ లేని రుణాలు ఇచ్చేందుకు ప్రభుత్వం నిధులు మంజూరు చేసింది. ఏ సంఘం అయితే రుణం తీసుకుని కిస్తీలు సకాలంలో వడ్డీతో సహా చెల్లిస్తేనే వడ్డీ లేని రుణం వర్తిస్తుంది. ఈ క్రమంలో సూర్యాపేట జిల్లాలో 2018-19, 2019-20 సంవత్సరంలో రుణాలు తీసుకున్న స్వయం సహాయక సంఘాలకు వడ్డీ లేని రుణం మంజూరైంది. సూర్యాపేట జిల్లాలో తుంగతుర్తి, సూర్యాపేట, కోదాడ, హుజూర్‌నగర్ నాలుగు నియోజకవర్గాలు ఉన్నాయి. 2018-19, 2019-20 సంవత్సరాల్లో రుణాలు తీసుకున్న స్వయం సహాయ సంఘాలకు వడ్డీ లేని రుణం మంజూరైంది. తీసుకున్న రుణాలను సకాలంలో వడ్డీతో సహా చెల్లించిన సంఘాలకు వడ్డీ లేని రుణంగా తిరిగి సంఘాల ఖాతాల్లో జమ చేస్తున్నారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా కోదాడ నియోజకవర్గంలోని నడిగూడెం, మునగాల, చిలుకూరు, కోదాడ, మోతె, అనంతగిరి మండలాల్లోని 4156 సంఘాలకు గాను రూ. 1356.41 లక్షలు వడ్డీ లేని రుణం మంజూరు కాగా చెక్కు కోదాడ ఎమ్మెల్యే మల్లయ్యయాదవ్ పంపిణీ చేశారు. రెండు సంవత్సరాలకు సంబంధించి సదరు వడ్డీ సైతం నేరుగా సంఘాల ఖాతాల్లో జమ కానుంది. హుజూర్‌నగర్ నియోజకవర్గంలోని చింతలపాలెం, గరిడేపల్లి, హుజూర్‌నగర్, మఠంపల్లి, మేళ్లచెరువు, నేరేడుచర్ల, పాలకవీడు మండలాల్లోని 3884 సంఘాలకు గాను రూ. 1241.49 లక్షలు వడ్డీ లేని రుణం మంజూరైంది. సూర్యాపేట నియోజకవర్గంలోని ఆత్మకూరు(ఎస్), చివ్వెంల, పెన్‌పహాడ్, సూర్యాపేట మండలాల్లోని 2928 స్వయం సహాయక సంఘాలకు రూ. 930.38 లక్షలు వడ్డీ లేని రుణం మంజూరైంది. తుంగతుర్తి నియోజకవర్గంలోని జాజిరెడ్డిగూడెం, మద్దిరాల, నాగారం, నూతనకల్, తిరుమలగిరి, తుంగతుర్తి మండలాల్లోని 2852 స్వయం సహాయక సంఘాలకు రూ. 728.30 లక్షలు వడ్డీ లేని రుణం మంజూరైంది. నాలుగు నియోజకవర్గాల్లోని 13,820 స్వయం సహాయక సంఘాలకు రూ. 4256.58 లక్షలు వడ్డీ లేని రుణం మంజూరైనట్లు అధికారులు పేర్కొన్నారు. 2020-21, 2021-22 సంవత్సరాలకు సంబంధించిన వడ్డీ లేని రుణం మంజూరు కావాల్సి ఉంది. ప్రభుత్వం మహిళా దినోత్సవం కానుకగా వడ్డీ లేని రుణం నిధులు విడుదల చేయడం పట్ల మహిళలు హర్షాతిరేకాలు వ్యక్తం చేస్తున్నారు.

# అంతులేని జాప్యం

ఇటు వినియోగదారులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. కొంతమంది రేషన్ డీలర్లు వయోభారం మీద పడి తాము రేషన్ షాపులను నిర్వహించలేమని, స్వచ్ఛందంగా రాజీనామా చేసిన సంఘటన సైతం ఉన్నాయి. ఈ రేషన్ షాపులు సైతం ఇంచార్జి డీలర్లతోనే కొనసాగిస్తున్నారు. ఇది ఇలా ఉండగా పరిపాలన సౌలభ్యంలో భాగంగా ఆవాస గ్రామాలను, తండాలను నూతన గ్రామ పంచాయతీలు ఏర్పాటు చేస్తూ ప్రభుత్వ ఉత్తర్వులు జారీ చేసింది. ఏండ్లు గడిచిపోతున్న నూతన గ్రామపంచాయతీలుగా గుర్తించిన ఆవాస గ్రామాల్లో ఇటీవల నూతనంగా 34 రేషన్ షాపులను ఏర్పాటు చేసినా నేటికీ రేషన్ డీలర్ల నియామకం జరగలేదు. ఫలితంగా పాత రేషన్ డీలర్లే నెలలో కొన్ని రోజులు వచ్చి సదరు నూతన గ్రామపంచాయతీలుగా రూపుదిద్దుకున్న గ్రామాల్లో రేషన్ బియ్యాన్ని పంపిణీ చేయాల్సిన దుస్థితి నెలకొంది. ఉమ్మడి నల్లగొండ జిల్లాలో పరిధిలో సుమారుగా 247 రేషన్ షాప్ డీలర్లు ఖాళీగా ఉండడంతో గత కొన్ని సంవత్సరాలుగా ఇంచార్జి డీలర్లతోనే సంబంధిత అధికారులు రేషన్ బియ్యాన్ని పంపిణీ చేయిస్తున్నారు. వాస్తవంగా ఈ గ్రామాల్లో అయితే రేషన్ డీలర్ పోస్టులు ఖాళీలు అయితే తక్షణమే నోటిఫికేషన్ ఇచ్చి భర్తీ చేయాలని, సివిల్ సప్లై అధికారులు సంబంధిత అధికారులకు లిఖితపూర్వకంగా వివరాలను పంపించడం జరుగుతుంది. ఖాళీ అయిన రేషన్ డీలర్ల నియామకాన్ని ఆర్డీఓలు నోటిఫికేషన్ జారీ చేసి భర్తీ చేయాల్సి ఉంది. గత కొన్ని సంవత్సరాలుగా యాదాద్రి భువనగిరి జిల్లాలో ఖాళీలను భర్తీ చేయకపోతుండడంతో సుమారుగా 95 రేషన్ షాపులు ఇంచార్జి రేషన్ డీలర్లతోనే సాగుతున్నాయి. కాగా యాదాద్రి భువనగిరి జిల్లాలో 515 రేషన్ షాపుల ద్వారా 216962 రేషన్ కార్డు లబ్ధిదారులకు బియ్యం దొరుకుతుంది. ఇప్పటికైనా రేషన్ డీలర్ల నియామకంలో జరుగుతున్న అంతులేని జాప్యాన్ని నివారించి నెలవారీగా సకాలంలో రేషన్ సరుకులను ఏమేరకు పంపిణీ చేయిస్తారో వేచి చూడాల్సిందే.

# కోమటిరెడ్డీ.. నీ క్షమాపణ వద్దు... ప్రవర్తన మార్చుకో

**నల్లగొండ టౌన్, మార్చి 9 ప్రభాతవార్త**

భువనగిరి ఎంపి కోమటిరెడ్డి వెంకటరెడ్డి నీ క్షమాపణలు వద్దే వద్దు. నీ ప్రవర్తన మార్చు కుంటే క్షమించినట్లేనని, వెంకటరెడ్డి వ్యక్తిగతంగా కాదు నా జీవితంలో ఏనాడు వ్యక్తిగతంగా ఎవరినీ దూషించలేదని అలా అని నిరూపిస్తే అమరవీరుల స్థూపం వద్ద ముక్కు నేలకు రాసుకుంటానని టీపీసీసీ ఉపాధ్యక్షుడు డాక్టర్ సుధాకర్‌గౌడ్ ఆవేదన వ్యక్తం చేస్తూ మాట్లాడారు. గురువారం పట్టణంలోని నవ్య హాస్పిటల్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమా వేశంలో ఆయన మాట్లాడుతూ నా కుటుంబం గత 40 ఏళ్లుగా అనేక కష్టాలను చూసిం దన్నారు. నా జీవితంలో ఏ నాడు ఇలాంటి మాటలు పాడాల్సి వస్తుందని కలలో కూడా ఊహించలేదన్నారు. పార్లమెంట్ సభ్యుడిగా ఉండి నా కుమారుడిని, నన్ను తిట్టిన తీరు కన్నతల్లిని అవమానపర్చ డమేనన్నారు. ఇలాంటి అనైతిక మాటలు మాట్లాడి న్యాయస్థానంపై గౌరవం ఉందని మాట్లాడుతుంటే సభ్య సమాజం సిగ్గుపడు తుందన్నారు. ఇవాళ పున్నా కైలాష్ నేతను బెదిరిస్తున్నా వారు ఏ పార్టీలో ఉన్నారన్నారు. మునుగోడు ఉప ఎన్నికల్లో రాజగోపాల్‌రెడ్డి కోసం ఓట్ల కోసం డబ్బులు పంచింది మీరు కాదా అన్నారు. సోనియాగాంధీ సాధికారత కోసం తెలంగాణ ఇస్తే పాలేగాండ్లగా బిసి, ఎస్సీ, ఎస్టీలను చూస్తున్నారన్నారు. నీకు కోర్టుల మీద గౌరవం ఉంటే రాజ్యాంగం మీద గౌరవం ఉంటే ఇలాగేనా మాట్లాడేదని విమర్శించా చారు. ఉత్తమ్ కుమార్‌రెడ్డి నల్లగొండ ఎంపీగా ఉన్నందున స ఏందించావాలన్నారు. ఉత్తమ్‌ను కోమటిరెడ్డి వెంకటరెడ్డి తిడితే మమ్ముల్ని బాధించిందన్నారు. కోమటిరెడ్డికి పాశ్చాత్తాపం లేదని ఏనాడు వారి వ్యాఖ్యలను పునఃపరిశీలన చేసుకోలేదని, పార్టీకి అక్కరొచ్చే పనిచేయమంటే కాళ్లల్ల కట్టెలు పెడుతున్నాడ న్నారు. ఆధిపత్య అహంభావంతో పోతే బహుజనులు భరించడానికి సిద్ధంగా లేదన్నారు. ఎవరు ఇలా మాట్లాడినా భరించ డానికి సిద్ధంగా లేమని తెలిపారు. వెంకటరెడ్డి కాంగ్రెస్ కార్యకర్తగా ఉన్నప్పుడే 1991లో మిర్యా లగూడ ఎంపిగా పోటీ చేసి 50 వేల ఓట్లు తెచ్చుకున్నానని, ఇవాళ నువ్వు నా రాజకీయ జీవితాన్ని గురించి మాట్లాడతావా అని నిలదీశారు. తీరు మారు చ్చుకోకపోతే ప్రజలే గుణపాఠం చెబుతారన్నారు. ఎబిసిసి మాజీ అధ్యక్షురాలు ఈడి కేసులతో సతమతమవుతుంటే కోమటిరెడ్డి కేంద్ర మంత్రి నితిన్ గడ్కరీని కలవడం ఎంత మేరకు సమంజసమన్నారు. చెరుకు సుధాకర్‌ను పార్టీలకతీతంగా ఉద్యమ కారునిగా, బహుజన వర్గాలకు చెందిన నాయ కుడిగా సమాజం చూస్తుందన్నారు. సుధాకర్‌ను పార్టీగా ఏనాడు తెలంగాణ సామాజిక శక్తులు చూడలేదని, సామాజిక శక్తిగానే చూశామని మహాజన సోషలిస్టు పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు తీగల ప్రదీప్‌గౌడ్ అన్నారు. కోమటిరెడ్డి భావోద్వేగ ంతో మాట్లాడిన మాటలు కావని అగ్రకుల అహం కారంతో మాట్లాడిన మాటలుగానే మహాజన సోషలిస్టు పార్టీ, ఎమ్మార్పీఎస్ చూస్తుందన్నారు. చెరుకు సుధాకర్ కుటుంబాన్ని అంతం చేయడం భావోద్వేగం అవుతుందా అని ఆయన ప్రశ్నిం చారు. తక్షణమే కోమటిరెడ్డి వెంకటరెడ్డిని కాం గ్రెస్ పార్టీ నుండి సస్పెండ్ చేయాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం కూడా సుధాకర్ కుటుంబానికి రక్షణ కల్పించాలన్నారు. తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా కోమటిరెడ్డి వెంకటరెడ్డికి వ్యతిరేకంగా ధర్నాలు, రాస్తారోకోలతో అగ్గి రాజేస్తామన్నారు. ఈ సమావేశంలో టిపిసిసి ప్రధాన కార్యదర్శి కొండేటి మల్లయ్య, నాయ కులు తండు సైదులుగౌడ్, ఆడెపు నాగార్జున, యాతాకుల రాజయ్య, బకరం శ్రీనివాస్, పం దుల సైదులు, ఐతగోని జనార్ధన్‌గౌడ్, నర్సింగ్ మురళీధర్‌గౌడ్, పలస యాదగిరి, కొండేటి మురళి, కొమిరే స్వామి, బొజ్జ చిన్న, జీడిమెట్ల రవీందర్, కారింగ్ నర్సింహ, కొంపెల్లి రామ న్నగౌడ్, బొజ్జ దేవయ్య, ఎరుకల శంకర్‌గౌడ్ పాల్గొన్నారు.

# మహిళలు ఇంటికే పరిమితం కాకూడదు

(మొదటి పేజీ తరువాయి..)

సంయుక్త ఆధ్వర్యంలో మహిళా చట్టపరమైన హక్కుల సాధికారత అంశంపై న్యాయ విజ్ఞాన సదస్సును నిర్వహించారు. ముఖ్య అతిథిగా హాజరైన ఆమె మాట్లాడుతూ కోర్టుకు వచ్చే కేసులను చూస్తూ మనస్సు చలించి పోతుందన్నారు. బాలికలు, మహిళలు అప్రమత్తంగా ఉండాలన్నారు. జిల్లా న్యాయ సేవా అధికార సంస్థ కార్యదర్శి, ప్రధాన జూనియర్ సివిల్ జడ్జీ కె.దశరథ రామయ్య మాట్లాడుతూ జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ ద్వారా న్యాయ సహాయం, న్యాయ సలహా, చట్టాలపై అవగాహన కలుగచేయడం, లోక్ అదాలత్ ద్వారా కేసుల పరిష్కారం వంటి విధులు నిర్వర్తిస్తూ ,దినిలో భాగంగా జాతీయ మహిళా కమిషన్ వారి లక్ష్యం ప్రతి మహిళ చట్టాల పట్ల అవగాహన కల్పించుకొని, వారి హక్కుల సాధికారత సాదించుకోవడానికి ఈ కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. న్యాయవాదులు ఎన్.రమేష్‌కుమార్, జి.శంకర్ కుటుంబ చట్టాలు, గృహ హింస, వరకట్న నిషేదం, పిఎన్‌డిటి చట్టం తదితర చట్టాలపై అవగాహన కల్పించారు. చట్టాలపై అవగాహన కలిగించేలా రూపొందించిన కరపత్రాలను అందజేశారు. మహిళా కానిస్టేబుల్స్‌ను ఈ సందర్భంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి యర్కల సుధాకర్‌గౌడ్, ఎంపిడిఓ శ్రీవాణి, భువనగిరి సిఐ వెంకటేశ్వర్లు, ఎస్ఐ సైదులు, మహిళా సంఘాల సభ్యులు, మహిళలు, అంగన్‌వాడి సూపర్‌వైజర్లు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# మగువలేనిదే మనుగడ లేదు

**హుజూర్‌నగర్‌టౌన్ మార్చి 9 ప్రభాతవార్త**




మగువ లేనిదే మనుగడ లేదని, సృష్టికి మూలం స్త్రీయేనని సీనియర్ సివిల్ జడ్జి జిట్టా శ్యామ్‌కుమార్ అన్నారు. అంతర్జాతీయ మహిళ దినోత్సవం సందర్భంగా గురువారం స్థానిక న్యాయస్థానంలో జరిగిన మహిళ న్యాయవిజ్ఞాన సదస్సులో ఆయన పాల్గొని మాట్లాడారు. ప్రతి పురుషుడి విజయం వెనుక స్త్రీ హస్తం ఉంటుందనే నానుడి ముమ్మాటికి వాస్తం అన్నారు. బాలికలు, స్త్రీల సంరక్షణ కొరకు భారత రాజ్యాంగంలోని ఆర్టికల్ 15 ప్రకారం అనేక రకాల చట్టాలు చేయబడ్డా యన్నారు. ఈ చట్టాల ద్వారా మహిళలను ఎవరైనా వేధించినా, ఇబ్బంది పెట్టినా కఠిన శిక్షలకు గురికాక తప్పదన్నారు. జూనియర్ సివిల్ జడ్జి సంకేతమిత్ర మాట్లాడుతూ అనాదికాలం నుండి మహిళలను పూజించే ఏకైక దేశం భారతదేశం అన్నారు. లింగ వివక్షకు ఎవరైనా పాల్పడి గర్భస్రావం చేయిస్తే కఠిన శిక్షలకు గురికాక తప్పదన్నారు. ఈ కార్యక్ర మంలో బార్ అసోసియేషన్ కార్యదర్శి జక్కుల నాగేశ్వరరావు,అధికార ప్రతినిధి కాల్వ శ్రీనివాసరావు, ఏజిపి ఉప్పల గోపాలకృష్ణమూర్తి, సిడిపివో విజయలక్ష్మి, సిఐ రామలింగారెడ్డి, ఎస్ఐవెంకటరెడ్డి, ఉపాధ్యాయులు చనగాని యాదగిరి, న్యాయవాదులు సుంకరి ప్రదీప్, పార్ధసబోయిన మౌనిక, రవికుమార్, కృష్ణయ్య, అంజయ్య, రాఘవరావు, కొట్టు సురేష్, రామినేని వెంకటేష్, కమతం నాగార్జున, చంద్రయ్య,అంగన్‌వాడీ టీచర్లు, ఆయాలు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా సిడిపివో విజయలక్ష్మిని మహిళ న్యాయవాదులు సుంకరి ప్రదీప్, ప్రార్ధనబోయిన మౌనికలను న్యాయమూర్తులు ఘనంగా సన్మానించారు.

# ఆధార్‌ను అప్‌డేట్ చేయించుకోవాలి

**జిల్లా కలెక్టర్ కె.శశాంక**

**మహబూబాబాద్,మార్చి09,ప్రభాతవార్త:**

2016కు ముందు ఆధార్‌కార్డు పొందిన ప్రతి ఒక్కరు మరోకసారి వివరాలను సరిచూసుకొని అప్‌డేట్ చేయించుకోవాలని జిల్లా కలెక్టర్ కె.శశాంక అన్నారు. గురువారం ఐడిఓసిలోని చాంబర్‌లో సంబంధిత అధికారులతో సమీక్షించారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ.. పుట్టిన పిల్లలకు ఫింగర్‌ప్రింట్ ఉండనందున వారి డేట్ ఆఫ్ భర్త్‌తో తల్లిదండ్రుల ఫింగర్‌ప్రింట్స్‌తో ఆధార్‌కార్డు పొందుతారని, ఐదు సంవత్సరాల తర్వాత ఆధార్‌కార్డును పిల్లల ఫింగర్‌ప్రింట్‌తో అప్‌డేట్ చేయించుకోవాలని తెలియజేశారు. ఆసుపత్రులలో పిల్లలు జన్మించినప్పుడే కేసీఆర్ కిట్ మంజూరిలో ట్యాబు ద్వారా పోర్టల్‌లో సమాచారం నమోదు చేయడం జరుగుతుందని అందులోనే ఆధార్ ప్రక్రియ కూడా నమోదు చేయాలన్నారు. ఆధార్ అప్‌డేట్‌పై ప్రజలందరికీ తెలిసేవిధంగా పత్రికలలో, కేబుల్స్‌లో విస్తృత ప్రచారం చేయాలని ఆదేశించారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ డేవిడ్, ఏఎస్‌పి చెన్నయ్య, డిడబ్ల్యూఓ వరలక్ష్మి, డిఎంహెచ్‌వో హరీష్‌రాజు, ఈడీఎం ప్రశాంత్ పాల్గొన్నారు.

## అమరుల త్యాగాలను స్మరించుకుందాం: మల్లు నాగార్జున్‌రెడ్డి

అర్వపల్లి, మార్చి 9, ప్రభాతవార్త:



అమరుల త్యాగాలను స్మరించడం కోసం ఎర్రజెండా కృషి చేస్తుందని సీపీఎం పార్టీ జిల్లా కార్యదర్శి మల్లు నాగార్జునరెడ్డి అన్నారు. మండల కేంద్రంలో గురువారం తెలంగాణ సాయుధ పోరాట యోధురాలు మల్లు స్వరాజ్యం భవన నిర్మాణ కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. తుంగతుర్తి ప్రాంతంలో తెలంగాణ సాయుధ పోరాటంలో ఎంతో మంది మహనీయులు భూమి, భుక్తి కోసం వెట్టి చాకిరి విముక్తి కోసం ప్రాణాలు త్యాగం చేశారన్నారు. అణగారిన వర్గాల చైతన్య పరిచి రజాకార్లకు, జమీందారులకు వ్యతిరేకంగా పోరాటం చేసిన అమరుల త్యాగాలు ఎప్పటికి వృదా కావన్నారు. పేదవారి పక్షాన, హక్కుల కోసం ఎర్రజెండా ఎగురవేస్తూ పోరాటాలు చేస్తామన్నారు. భవన నిర్మాణాన్ని ఎంపీపీ మన్నె రేణుక లక్ష్మీ నర్సయ్యయాదవ్ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో సీపీఎం పార్టీ జిల్లా కార్యవర్గ సభ్యులు కొలిశెట్టి యాదగిరిరావు, బుర్ర శ్రీనివాస్, మండల కార్యదర్శి వజ్జె శ్రీనివాస్, శిగ వెంకన్న, అవిలయ్య, అబ్బులు, వినయ్, ఎల్లయ్య, యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

## గ్రామాల్లో నీటి ఎద్దడి సమస్యను పరిష్కరించాలి: ఎంపీపీ నెమ్మాది బిక్షం


పెన్‌పహాడ్, మార్చి 9, ప్రభాతవార్త:



మండలంలోని గ్రామాల్లో నెలకొన్న మంచినీటి ఎద్దడి సమస్య పరిష్కారానికి సంబంధిత అధికారులు కృషి చెయ్యాలని ఎంపీపీ నెమ్మాది బిక్షం అన్నారు. గురువారం మండల కేంద్రంలోని మండల పరిషత్తు కార్యాలయంలో మిషన్ బగీరథ సిబ్బందికి, పంచాయితీ కార్యదర్శులకు ఏర్పాటు చేసిన సమావేశంలో పాల్గొని మాట్లాడారు. వేసవి కాలం ఐనందున ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన మిషన్ భగీరథ నీటి లికేజిలను అరికట్టి అన్ని గ్రామాలకు మంచినీరు అందేలా చూడాలని తెలిపారు. అలసత్వం వహించిన అధికారులపై కఠిన చర్యలు ఉంటాయని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ శేషగిరిరావు, ఇంచార్జి ఎంపీడీఓ బాణాల శ్రీనివాస్, ఇంచార్జి ఎంపీఓ చెరుకుపల్లి జానయ్య, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ గ్రామ కమిటీ ఎన్నిక

మోతె, మార్చి 9, ప్రభాతవార్త:



గురువారం మండల పరిధిలోని విబలాపురం గ్రామంలో మండల కాంగ్రెస్ పార్టీ అద్యక్షులు కీసర సంతోష్‌రెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్ గ్రామ కమిటీని ఎన్నుకోబడింది. గ్రామశాఖ అద్యక్షులుగా మైనంపాటి వీరారెడ్డి తండ్రి పుల్లారెడ్డి, మహిళా అద్యక్షురాలుగా దోసల రమణ భూపతిరెడ్డి, యూత్ అద్యక్షుడిగా పసన శ్రీనివాస్, ఉపాధ్యక్షులుగా ఉప్పుల ఉపేందర్, సోమిరెడ్డి నర్సిరెడ్డి, వర్కింగ్ కమిటీ అద్యక్షులు పులిగుజ్జు శ్రీశైలం నియమించబడ్డారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అద్యక్షులు కీసర సంతోష్‌రెడ్డి, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ పులి ఈదయ్య, కాంగ్రెస్ నాయకులు కొర్ర రాములునాయక్, గుర్రం శ్రీనివాస్‌రెడ్డి, గుండ్ల లక్ష్మారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## సాగర్ కాలువలో యువకుని శవం లభ్యం

పెన్‌పహాడ్, మార్చి 9, ప్రభాతవార్త:





మండల పరిధిలోని అన్నారం బ్రిడ్జి గ్రామం వద్ద నాగార్జునసాగర్ కాలువలో యువకుని శవం లభ్యమైంది మృతుడు మిర్యాలగూడ పట్టణానికి చెందిన ఆవుల దొడ్డి అజయ్‌కుమార్(25) గా గుర్తించినట్లు మృతుని మేనమామ అవిరబోయిన సైదులు పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం సోమవారం స్నేహితులతో హోలీ పండుగ జరుపుకున్న తర్వాత మధ్యాహ్న సమయంలో చిల్లాపురం వద్ద నాగార్జునసాగర్ ఎడమ కాలువలో స్నానం కోసం వెళ్లి ప్రమాదవశాత్తు కాలుజారి సాగర్ కాలువలో పడడంతో వరద తాకిడి వేగంగా ఉండటం వల్ల ఆ తాకిడికి కొట్టుకొని మృతి చెంది గ్రామ వద్ద శవం లభ్యమైనట్లు తెలిపారు. మృతునికి తల్లి వెంకటరమణ ఉన్నది. పోస్టుమార్టం నిమిత్తం ఆసుపత్రికి తరలించి శవాన్ని బందువులకు అప్పగించినట్లు పోలీసులు తెలిపారు.

## ఉద్యమకారుని అంత్యక్రియల్లో పాల్గొన్న నాయకులు

పెన్‌పహాడ్, మార్చి 9, ప్రభాతవార్త:



మండల పరిధిలోని సింగారెడ్డిపాలెం గ్రామానికి చెందిన తెలంగాణ మలిదశ ఉద్యమకారుడు కంబంపాటి లింగయ్య బుధవారం అనారోగ్యంతో మృతి చెందగా గురువారం గ్రామంలో నిర్వహించిన ఆయన అంత్యక్రియల్లో ఎంపీపీ నెమ్మాది బిక్షం నాయకులు పాల్గొన్నారు. ఉద్యమాకారుడి పాడేను మోసి నివాళులర్పించారు. కుటుంబానికి ప్రగాడ సంతాపం తెలిపారు. ఆయనతో పాటు సర్పంచ్ షేక్ షరీప్ ఉద్దీన్, మండల పార్టీ అద్యక్షులు దొంగరి యుగేందర్, నాయకులు మామిడి అంజయ్య, మిరియాల వెంకటేశ్వర్లు, పేర్ల శ్రీదర్, ఒగ్గు గోపి, ఒగ్గు వెంకన్న, నాగార్జున ఉన్నారు.

## అక్రమంగా ఇసుక తరలిస్తున్న వ్యక్తులపై కేసు నమోదు

అర్వపల్లి, మార్చి 9, ప్రభాతవార్త:

అక్రమంగా ఇసుక తరలిస్తున్న వ్యక్తులపై కేసు నమోదు చేసిన సంఘటన మండల కేంద్రంలో గురువారం చోటుచేసుకుంది. పోలీసుల వివరాల ప్రకారం ఏటూరు నాగారం నుండి హైదరాబాద్‌కు అక్రమంగా లారీలో ఇసుక తరలిస్తుండగా అర్వపల్లి వద్ద మైనింగ్ సిబ్బంది తనిఖీ నిర్వహించగా సరైన పత్రాలు లేకపోవడం పట్ల పిర్యాదు చేయడంతో కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ అంజిరెడ్డి తెలిపారు.

## వివాహ వేడుకల్లో పాల్గొన్న జెడ్‌పీటీసీ దావుల వీరప్రసాద్

అర్వపల్లి, మార్చి 9, ప్రభాతవార్త:

మద్దిరాల మండల కేంద్రంలో టీఆర్ఎస్ పార్టీ యువజన నాయకుడు నరేష్ మమతల వివాహానికి రైతుబంధు సమితి జిల్లా అధ్యక్షులు ఎస్ఏ రజాక్, జాజిరెడ్డిగూడెం మండల జెడ్‌పీటీసీ దావుల వీరప్రసాద్ యాదవ్‌లు హాజరై వధూవరులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో మద్దిరాల వైస్ ఎంపీపీ బెజ్జంకి శ్రీరాంరెడ్డి, మండల సర్పంచ్‌ల ఫోరం అద్యక్షులు కుందూరు విష్ణువర్ధన్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



## నూతన వధూవరులను ఆశీర్వదించిన ఎమ్మెల్యే

మోతె, మార్చి 9, ప్రభాతవార్త:



మండల పరిధిలోని నామవరం గ్రామంలోని శ్రీనివాస ఫంక్షన్ హాల్‌లో మోతె గ్రామానికి చెందిన బీఆర్ఎస్ నాయకులు నకిరేకంటి మల్లయ్య కుమారుడి వివాహానికి హాజరై నూతన దంపతులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అద్యక్షులు శీలం సైదులు, మాజీ ఎంపీపీ ఆరే లింగారెడ్డి, జిల్లా నాయకులు ఏలూరు వెంకటేశ్వరరావు, ఉపాధ్యక్షులు కారింగుల శ్రీనివాస్‌గౌడ్, మండల యూత్ అధ్యక్షులు జానీ పాషా, మాజీ జెడ్‌పీటీసీ నవిలే పుష్ప రామకోటయ్య, శ్రీనివాస్‌రెడ్డి, మధుసుదన్‌రెడ్డి, జిల్లపల్లి ముత్తయ్య, ఇండ్ల వెంకటేశం, సీతారాములుగౌడ్, ఇండ్ల కృష్ణ, బొల్లం వెంకన్న, దోసపాటి నరేష్ తదితరులు పాల్గొన్నారు.

## హాత్ సే హాత్ జోడో యాత్ర ప్రారంభం

కోదాడ రూరల్, మార్చి 9 ప్రభాతవార్త



మండల పరిధిలోని చిమిర్యాల, మంగలితండా గ్రామాల్లో గురువారం హాత్ సే హాత్ జోడో యాత్ర కార్యక్రమాన్ని మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు తూమాటి వరప్రసాద్‌రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు గత ఎన్నికల్లో ఇచ్చిన హామీలను అమలు చేయకుండా ప్రజలను మోసం చేశాయని విమర్శించారు. డబుల్ బెడ్ రూమ్ ఇళ్లు, కెజి టు పిజి ఉచిత విద్య హామీలిచ్చి రాష్ట్ర ప్రభుత్వం తప్పుకుందన్నారు. రాష్ట్రంలో పుట్టిన ప్రతి బిడ్డపై రూ. 1.52 లక్షల అప్పు భారం పడిందన్నారు. ధరణి పేరుతో రైతులు దగా పడుతున్నారని, భూములను చరబట్టే కబ్జాలను ప్రోత్సహిస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. కాంగ్రెస్ పార్టీ హయాంలోనే అన్ని వర్గాల ప్రజలకు సంక్షేమ పథకాలు అందాయన్నారు. అనంతరం కరపత్రాన్ని ఆవిష్కరించారు. ఇంటింటికి పోస్టర్లను అతికించి ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో చిమిర్యాల గ్రామ సర్పంచ్ కొండా శైలజ, వర్కింగ్ ప్రెసిడెంట్ రేవూరి వెంకటాచారి, గ్రామశాఖ అధ్యక్షుడు కొత్తా గురవయ్య, కొండా పూర్ణ, పాలకి సురేష్, మాజీ సర్పంచ్ గద్దల వెంకటేశ్వర్లు, ధరావత్ వీరు, చెన్న శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

## స్థల పరిశీలన

నల్లగొండ టౌన్, మార్చి 9 ప్రభాతవార్త



పట్టణంలోని గడియారం సెంటర్ వద్ద గల ఆర్‌అండ్‌బి అతిథి గృహం నూతన భవన నిర్మాణం కోసం గురువారం స్థానిక ఎమ్మెల్యే కంచర్ల భూపాల్‌రెడ్డి శాఖా అధికారులతో కలిసి స్థల పరిశీలన చేశారు. నాలుగు అంతస్తుల్లో ఆరు సూట్లతో రూ. 6.25 కోట్ల వ్యయంతో నిర్మించనున్న నూతన భవనానికి త్వరలో శంఖుస్థాపన చేయనున్నట్లు ఎమ్మెల్యే తెలిపారు. ఆయన వెంట ఆర్‌అండ్‌బి ఇంజనీరింగ్ అధికారులు ఎస్‌సీ నర్సింహ, మున్సిపల్ కమీషనర్ కెవి రమణాచారి, నాయకులు చీర పంకజ్ యాదవ్, కౌన్సిలర్లు ఖయ్యుంబేగ్, మహ్మద్ సమీయుద్దీన్, బోయినపల్లి శ్రీనివాస్, కొమ్ము శంకర్ తదితరులు ఉన్నారు.

## రైతు, కార్మిక సంఘాల ఆధ్వర్యంలో ఛలో ఢిల్లీ


మునగాల, మార్చి 9 ప్రభాతవార్త



కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న ప్రజా, కార్మిక విధానాలను వ్యతిరేకిస్తూ సిఐటియు, రైతు, వ్యవసాయ, కార్మిక సంఘాల ఆధ్వర్యంలో ఏప్రిల్ 5న నిర్వహించే ఛలో ఢిల్లీ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు బుర్రి శ్రీరాములు పిలుపునిచ్చారు. గురువారం సిఐటియు, రైతు, వ్యవసాయ, కార్మిక సంఘాల మండల సంయుక్త విస్తృత స్థాయి సమావేశం రైతు స ఘంఘం మండల అధ్యక్షుడు చందా చంద్రయ్య అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా బుర్రి శ్రీరాములు మాట్లాడుతూ కేంద్రంలో ఉన్న బిజెపి ప్రభుత్వం కార్మికులకు, రైతులకు, వ్యవసాయ కార్మికులకు ఉపయోగపడకుండా కార్పోరేట్ శక్తులకు ఉపయోగ పడుతుందన్నారు. ప్రభుత్వ రంగ సంస్థలను ప్రైవేట్ వ్యక్తులకు అప్పనంగా అందించి ప్రజలను నట్టేట్లో ముంచుతుందన్నారు. మోదీ అధికారంలోకి వచ్చిన తరువాత నిత్యావసర వస్తువుల ధరలు విపరీతంగా పెరిగి సామాన్యులకు అందకుండా పోతున్నాయన్నారు. ఛలో ఢిల్లీ ధర్నాను విజయవంతం చేయాలన్నారు. ఈ సమావేశంలో రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షులు మేదరమెట్ల వెంకటేశ్వరరావు, రైతు సంఘం మండల కార్యదర్శి దేశిరెడ్డి స్టాలిన్‌రెడ్డి, సిఐటియు మండల కన్వీనర్ బచ్చలకూర స్వరాజ్యం, నాయకులు సైదా, ఆరె కృష్ణారెడ్డి, సోమపంగు జానయ్య, మల్లారెడ్డి రామ కృష్ణారెడ్డి, నాగరాజు, కిన్నెర వెంకన్న, గడ్డం వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

## వాస్విక్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో పుస్తె, మెట్టెలు అందజేత


మునగాల, మార్చి 9 ప్రభాతవార్త



మండల పరిధిలోని ఆకుపాముల గ్రామానికి చెందిన మాజీ ఎంపిటిసి జెల్లా వెంకటేశ్వర్లు, మంగమ్మ దంపతుల కుమార్తె జ్యోతిర్మయి వివాహ ప్రధాన మహోత్సవం సందర్భంగా ఆసిఫ్‌నగర్ సీఐగా విధులు నిర్వహిస్తున్న చెర్వుపల్లి శ్రీనివాస్ సహకారంతో గురువారం వాస్విక్ ఫౌండేషన్ అధ్యక్షుడు నిడికొండ నరేష్‌కుమార్, వైస్ ప్రెసిడెంట్ నూకల భాస్కర్‌రెడ్డి ఆధ్వర్యంలో వధువు తల్లిదండ్రులకు మంగళసూత్రం, మెట్టెలు అందజేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ కేశగాని వెంకటేశ్వర్లు, సింగిల్‌విండో ఛైర్మన్ వల్లపురెడ్డి రామిరెడ్డి, వేమూరి సత్యనారాయణ, పోలంపల్లి వెంకట్, చెరుకుపల్లి సత్యం, దునక వేలాద్రి తదితరులు పాల్గొన్నారు.

## గోడౌన్ నిర్మాణానికి అనుమతి ఇవ్వాలని కలెక్టర్‌కు వినతి

నడిగూడెం, మార్చి 9 ప్రభాతవార్త



మండల కేంద్రమైన నడిగూడెం, వల్లాపురం గ్రామాల్లో ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘం ఆధ్వర్యంలో గోడౌన్‌ల నిర్మాణానికి అనుమతి ఇవ్వాలని సింగిల్‌విండో ఛైర్మన్ పుట్టా రమేష్ గురువారం కలెక్టర్ వెంకట్రావ్‌ను కలిసి వినతిపత్రం అందజేశారు. సొసైటీ పరిధిలోని చివరి గ్రామాలకు గోడౌన్స్‌లు లేకపోవడంతో రైతులు ఇబ్బందులు పడుతున్నారన్నారు. ఎరువులను గోడౌన్‌లలో ఏర్పాటు చేసి అమ్మే అవకాశం ఉంటుందన్నారు. ఈ మేరకు అనుమతి ఇవ్వాలని రమేష్ కోరారు. ఈ సందర్భంగా కలెక్టర్‌ను శాలువాతో సన్మానించారు.

# ప్రజలను చైతన్యం చేయడానికే జన చైతన్య యాత్రలు

నల్లగొండ టౌన్, మార్చి 9 ప్రభాతవార్త




కార్పోరేట్ భాజపా మతోన్మాద, కేంద్ర ప్రభుత్వ విధానాలను ప్రతిఘటించాలని సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు జూలకంటి రంగారెడ్డి పిలుపునిచ్చారు. గురువారం స్థానిక దొడ్డి కొమురయ్య భవన్‌లో సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు తుమ్మల వీరారెడ్డి అధ్యక్షతన ఏర్పాటు చేసిన జిల్లా కమిటీ సమావేశంలో ఆయన మాట్లాడుతూ కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం అవలంభిస్తున్న ప్రజా, రైతు, యువజన, విద్యార్థి, కార్మిక, మహిళా వ్యతిరేక విధానాలను ప్రజలకు తెలియజేసేందుకు, కేంద్ర ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలను ఎండగడుతూ ఈ నెల 17 నుండి 29 వరకు రాష్ట్ర వ్యాప్తంగా మూడు జనచైతన్య యాత్రలు చేస్తున్నామన్నారు. సిపిఎం జిల్లా కార్యదర్శి ముదిరెడ్డి సుధాకర్‌రెడ్డి మాట్లాడుతూ మోదీ ప్రభుత్వ విధానాలతో రైతులు పెద్ద ఎత్తున నష్టపోతున్నారన్నారు. ఇటీవల ప్రవేశపెట్టిన బడ్జెట్‌తో వ్యవసాయ కార్మికులకు ఉపాధి హామీ పథకంలో నిధుల కుదింపుతో పనిదినాలు కోల్పోయి కనీస వేతనం కూడా రాదన్నారు. జిల్లాలో పోడు భూములు సాగు చేసుకుంటున్న గిరిజను ల అందరికీ పోడు పట్టాలు ఇవ్వాలని, ఇంటి స్థలం లేని నిరుపేదలందరికీ ఇంటి స్థలం ఇచ్చి నిర్మాణానికి నిధులు కేటాయించాలని డిమాండ్ చేశారు. జనచైతన్య యాత్ర మిర్యాలగూడ, నల్లగొండ, నకిరేకల్, చిట్యాల కేంద్రాల్లో పెద్ద ఎత్తున బహిరంగ సభలు నిర్వహిస్తామన్నారు. ప్రజలు, ప్రజాతంత్రశక్తులు పాల్గొనాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో నారి ఐలయ్య, డబ్బికార్ మల్లేశం, బండా శ్రీశైలం, పాలడుగు నాగార్జున, కొండేటి నాగిరెడ్డి, కందాల ప్రమీల, సయ్యద్ హాశం, పాలడుగు ప్రభావతి, సిహెచ్. లక్ష్మీనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## స్వపరిపాలనా దినోత్సవం

నడిగూడెం, మార్చి 9 ప్రభాతవార్త



మండలంలోని కాగితరామచంద్రాపురం ప్రాథమిక పాఠశాల(ఎస్సీ కాలనీ)లో గురువారం స్వపరిపాలనా దినోత్సవాన్ని నిర్వహించారు. విద్యార్థులు ఉపాధ్యాయులుగా వ్యవహరించిన తీరు ఆకట్టుకుంది. విద్యాశాఖ మంత్రి, డీఈవో, ఎంఈవో తదితర పోస్టుల్లో విద్యార్థులు చక్కగా ప్రదర్శించి నైపుణ్యాలను చాటుకున్నారు. ముగింపు సమావేశంలో ప్రధానోపాధ్యాయుడు రామినేని సతీష్ మాట్లాడుతూ స్వపరిపాలన దినోత్సవ నిర్వహణతో విద్యార్థులకు ఉపాధ్యాయ వృత్తి ప్రాధాన్యత తెలుస్తుందన్నారు. గెలుపొందిన వారికి బహుమతులను ప్రదానం చేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు పద్మ, లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## స్వంత ఖర్చులతో బోరు నిర్మాణ పనులు చేపట్టిన సర్పంచ్

అనంతగిరి, మార్చి 9 ప్రభాతవార్త



మండల పరిధిలోని వసంతాపురం గ్రామంలోని హరిజన స్మశానవాటికలో గ్రామ సర్పంచ్ పులిగండ్ల శ్రీనివాసరావు తన స్వంత నిధులు రూ. 60 వేలతో బోరు నిర్మాణ పనులు చేపట్టి దాతృత్వాన్ని చాటుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామ సమగ్రాభివృద్ధికి తన వంతు కృషి చేస్తానన్నారు. గ్రామాభివృద్ధికి ప్రజలంతా పార్టీలకతీతంగా సహ కరించాలన్నారు. ఈ కార్యక్రమంలో పంచాయితీ కార్యదర్శి గురులక్ష్మి, బొర్ర వెంకటేశ్వర్లు, వీరబాబు, రాములు, వెంకటి, ఏసు, వీరబాబు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## నేడు లబ్దిదారుల ఎంపికకు ఇంటర్వ్యూలు

కోదాడ టౌన్, మార్చి 9 ప్రభాతవార్త

కోదాడ పురపాలక సంఘ పరిధిలో మైనార్టీ సంక్షేమ శాఖ ద్వారా ఆర్థిక సహాయం కొరకు దరఖాస్తులు చేసుకున్న లబ్దిదారులను ఎంపిక చేయడానికి గాను నేడు మెప్మా కార్యాలయంలో బ్యాంకు అధికారుల సమక్షంలో ఇంటర్వ్యూలు నిర్వహిస్తున్నట్లు మున్సిపల్ కమీషనర్ మహేశ్వర్‌రెడ్డి గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. దరఖాస్తుదారులంతా ఆధార్ కార్డు, ఆహార భద్రతా కార్డు, కుల, ఆదాయ, విద్యార్హతలకు సంబంధించిన, దరఖాస్తుతో జతపర్చిన ధృవపత్రాలన్నీ ఒరిజనల్ సర్టిఫికెట్‌లతో ఇంటర్వ్యూలకు హాజరు కావాలని ఆయన తెలిపారు.

## విద్యార్థులు చదువులో ముందుండాలి

కనగల్, మార్చి 9 ప్రభాతవార్త



విద్యార్థులు చదువులో ముందుండాలని, పరీక్షల సమయంలో ఎలాంటి భయాందోళనకు గురి కావద్దని జనయేత్రి ఫౌండేషన్ జిల్లా ఉపాధ్యక్షురాలు కంబాల శివలీల పేర్కొన్నారు. గురువారం గుర్రంపోడు మండలం కొప్పోలు గ్రామంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలోని పదవ తరగతి విద్యార్థులకు పరీక్ష ప్యాడ్లు, పెన్నులు ఆమె పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ విద్యార్థులు మంచిగా పరీక్షలు రాసి ఉత్తమ ఫలితాలను సాధించి తల్లిదండ్రులు, పాఠశాలకు మంచి పేరు ప్రఖ్యాతలు తీసుకురావాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కమిటీ సభ్యులు దాసోజు కృష్ణమాచారి, జోగు మల్లిఖార్జున్, ప్రధానోపాధ్యాయురాలు కృష్ణవేణి, ఉపాధ్యాయులు మమత, అంజయ్య, ఫాతిమాజుహార్, గాఫర్ తదితరులు పాల్గొన్నారు.

## అభివృద్ధి పనులు త్వరగా పూర్తి చేయాలి

నల్లగొండ టౌన్, మార్చి 9 ప్రభాతవార్త

పట్టణంలో జరుగుతున్న అభివృద్ధి పనులను త్వరగా పూర్తి చేయాలని మున్సిపల్ కమీషన్ డాక్టర్ కె.వి రమణాచారి సంబంధిత కాంట్రాక్టర్లు, అధికారులను ఆదేశించారు. గురువారం పట్టణంలోని పలు కాలనీలలో జరుగుతున్న అభివృద్ధి పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మిర్యాలగూడ రోడ్డులో జరుగుతున్న రోడ్డు నిర్మాణ పనులను త్వరగా పూర్తి చేయాలని అవసరమైతే కూలీల సంఖ్యను పెంచి అయినా పనులను త్వరగా పూర్తి చేయాలని ఆదేశించారు. అదే విధంగా గొల్లగూడ సమీపంలో గల పెద్ద బండ వద్ద జరుగుతున్న రోడ్డు నిర్మాణ పనులను



త్వరగా పూర్తి చేయాలని, అవుట్‌డోర్ స్టేడియం వద్ద చేపట్టిన నిర్మాణ పనులను, హైద్రాబాద్ రోడ్డులో జరుగుతున్న రోడ్డు నిర్మాణ పనులను త్వరగా పూర్తి చేయాలని సూచించారు. పట్టణంలో మీడియన్‌లో ఉన్న మొక్కలు వాడిపోకుండా ప్రతి రోజు నీటిని పట్టాలని, చనిపోయిన మొక్కల స్థానంలో కొత్తవాటిని నాటాలని ఆదేశించారు. అంతే కాకుండా ప్రభుత్వ ఆసుపత్రిలో నిర్మించిన నిరాశ్రయుల భవనం చుట్టూ చెట్లను పెంచాలని, బార్డర్లకు పెయింటింగ్, టైల్స్ వేసి ప్రారంభానికి సిద్ధంగా ఉంచాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో డీఈలు అశోక్, నర్సింహారెడ్డి, ఏసీపీ నాగిరెడ్డి, శానిటరీ ఇన్‌స్పెక్టర్లు ముర్తుజా, శంకర్, శ్రీనివాస్, మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా మహిళా దినోత్సవం వేడుకలు

ఆలేరు, మార్చి 9, (ప్రభాతవార్త):



ఆలేరు మండలం కేంద్రంలోని గొలనుకొండ గ్రామంలో మార్చి 8 తారీకు రోజున కరెన్సీపై అంబేద్కర్ ఫోటో సాధన సమితి, అంబేద్కర్ విగ్రహ ప్రతిష్టాపన కమిటీ ఆధ్వర్యంలో, బైరపాక బెంజిమెన్, అధ్యక్షతన ప్రపంచ మహిళా దినోత్సవం సందర్భంగా, ముఖ్యఅతిథిగా రాకేష్ మాస్టర్ డాన్సర్, జెరిపోతుల పరుశురాం కరెన్సీపై అంబేద్కర్ ఫోటో సాధన సమితి జాతీయ అధ్యక్షులు శ్రీమతి జన్ని వెన్నెల ఓయూ జాక్ రాష్ట్ర మహిళా కన్వీనర్, గ్రామ సర్పంచ్ బైరపాక లక్ష్మీ, బాకీ లక్ష్మీ ఎంపీటీసీ మహమ్మద్ ఖాసీం అలీ, బైరపాక సుప్రదీప్, ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. కళాకారులు గజ్జెల్లి రామచందర్, సురేష్ మహజన, కవిత, బాలు, ఆ పాటలతో అలరించారు. వార్డు సభ్యులు, కొమ్మురాజుల సరోజన, ఎగ మామిడి కవిత, తీగల లక్ష్మీ, గందమామల మహేశ్వరి, ముత్యాల లక్ష్మీ, బైరపాక రజిత, ఎరుకల మహేశ్వరి, అంగన్‌వాడీ టీచర్స్, బైరపాక సంపూర్ణ, ఇందూరి పద్మ, కొమ్మురాజుల ప్రియాంక, ఆశా వర్కర్స్ తండ సువర్ణ, రొయ్యల కల్పన, సంఘ బంధం అధ్యక్షురాలు మారుపెల్లి జ్యోతి, విబికే భువనగిరి ఉపేంద్ర, విద్యా కమిటీ చైర్మన్ మహమ్మద్ గౌసియా, రేషన్ డీలర్స్ కాంద్రు విక్టోరియా, పేరం రమాదేవి, శివాలయం గుడి చైర్మన్ భీమగాని జయమ్మ, పాఠశాల సిబ్బంది కాళ్ల తదితరులకు జ్ఞాపికను అందజేసి సన్మానం చేసి ఘనంగా నిర్వహించారు.

## మహిళలు అన్ని రంగాల్లో రాణించాలి : గ్యార నరేష్

ఆలేరు, మార్చి 9, (ప్రభాతవార్త):



మహిళలు అన్ని రంగాల్లో రాణించాలని వైయస్సార్ టీపీ అసెంబ్లీ కోఆర్డినేటర్ గ్యార నరేష్ అన్నారు. గురువారం పట్టణ కేంద్రంలో మహిళా అంతర్జాతీయ దినోత్సవం సందర్భంగా పుట్ట సంతోషాను వైయస్సార్ టీపీ ఆధ్వర్యంలో ఘనంగా శాలువాతో సత్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ ప్రత్యేక రాష్ట్రం ఏర్పడ్డాక మహిళలకు రక్షణ కల్పించడంలో పూర్తిగా విఫలమైందని, ఇక నైనా ప్రభుత్వాలు కండ్లు తెరిచి మహిళలపై జరుగుతున్న అత్యాచారాలను అరికట్టాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఆలేరు యూత్ మండల కార్యదర్శి కొంపల్లి సందీప్, సోషల్ మీడియా కన్వీనర్ జాగింటి పురుషోత్తం, 6వ వార్డు అధ్యక్షులు రాగాల విష్ణు, షేక్ జానిమియా, శ్రీరాములు, నవీన్ తదితరులు పాల్గొన్నారు.

## ఆర్థిక సాయం అందజేత

అర్వపల్లి, మార్చి 9, (ప్రభాతవార్త):



మండల పరిధిలోని కోడూరు గ్రామానికి చెందిన దేశగాని శ్రీనివాస్‌గౌడ్ ఇటీవల మృతి చెందారు. గురువారం మృతుని కుటుంబానికి చిన్ననాటి స్నేహితులు 2022 ఎస్ఎస్‌సీ బ్యాచ్ ఆర్థిక సహాయంగా 20 వేల రూపాయల నగదును కుటుంబానికి అందజేశారు. ఈ కార్యక్రమంలో కరుణాకర్, జంపన్న, వెంకన్న, మహేష్, సూర్యం, ఉపేందర్, నరసింహాచారి, జానయ్య, తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ పాఠశాలల బలోపేతానికి కృషి చేస్తున్న ప్రభుత్వం

తుంగతుర్తి, మార్చి 9, (ప్రభాతవార్త):

కార్పొరేట్ పాఠశాలలు దీటుగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రభుత్వ పాఠశాలల బలోపేతానికి కృషి చేస్తుందని ఉమ్మడి జిల్లా డీసీసీబీ డైరెక్టర్ గుడిపాటి సైదులు అన్నారు. గురువారం మండల పరిధిలోని కొత్తగూడెం గ్రామంలో మన ఊరు మన బడి కార్యక్రమంలో భాగంగా ప్రాథమిక పాఠశాలకు మంజూరైన 34 లక్షల రూపాయల నిధులతో అదనపు తరగతి గదులకు ఎమ్మెల్యే ఆదేశాల మేరకు నిర్వహించిన భూమి పూజ కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు. ప్రభుత్వ పాఠశాలల బలోపేతం కోసం రాష్ట్ర ప్రభుత్వం కోట్లాది రూపాయలు వెచ్చించి పాఠశాలల్లో మౌలిక వసతులు కొరత తీర్చేందుకు ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. మన ఊరు మనబడి ప్రణాళికతో ప్రభుత్వ పాఠశాలల స్వరూపం పూర్తిగా మారిపోతుందన్నారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ మట్టపల్లి శ్రీశైలం యాదవ్, స్థానిక సర్పంచ్ నకిరెకంటి విజయ్, బీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు తాటికొండ సీతయ్య, జిల్లా నాయకులు గుండగాని రాములుగౌడ్,



ఎస్ఎంసీ చైర్మన్ బుద్ద అంజయ్య, గొట్టిపర్తి ఎంపీటీసీ కేతిరెడ్డి, లతా విజయకుమార్‌రెడ్డి, పాఠశాల ప్రధానోపాధ్యాయులు హస్రా పర్వీన్, స్థానిక నాయకులు సింహాద్రి, నాగరాజు, నరేష్, సైదులు, వెంకన్న, మల్లయ్య, ఉప్పలయ్య, చంద్రు చంటి తదితరులు పాల్గొన్నారు.

# మహిళలను ఆదుకునేందుకు ప్రభుత్వం కృషి :బొల్లం మల్లయ్యయాదవ్

మోతె, మార్చి 9, (ప్రభాతవార్త):

మహిళలను ఆదుకునేందుకు ప్రభుత్వం కృషి చేస్తుందని శాసనసభ్యులు బొల్లం మల్లయ్యయాదవ్ అన్నారు. గురువారం మోతె ఎంపీడీఓ కార్యాలయంలో మండలానికి చెందిన 15 మందికి రూ15 లక్షల కళ్యాణ లక్ష్మీ చెక్కులను లబ్ధిదారులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కళ్యాణలక్ష్మీ సద్వినియోగం చేసుకోవాలని కళ్యాణ లక్ష్మీ పేదలకు వరం అని, రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ సంక్షేమ పథకాల పితామహుడని ఆయన కొనియాడారు. కళ్యాణలక్ష్మీ, షాదీ ముబారక్ పథకాలు అమల్లోకి వచ్చిన తర్వాత బాల్య వివాహాల సంఖ్య పూర్తిగా తగ్గిపోయిందని మల్లయ్యయాదవ్ అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ చారి, డిప్యూటీ తాసిల్దార్ సూరయ్య, మాజీ ఎంపీపీ ఆరే లింగారెడ్డి, మండల పార్టీ అధ్యక్షులు శీలం సైదులు, టీఆర్ఎస్ నాయకులు ఏలూరి వెంకటేశ్వరరావు, ఎంపీటీసీల ఫోరం అధ్యక్షులు కాంపాటి వెంకన్న, ఆయా గ్రామాల సర్పంచులు గుండాల గంగులు, శ్రీనివాస్‌రెడ్డి, కోటేష్, సంద్ర పద్మ మధు, ఎంపీటీసీలు మద్ది మధుసుదన్‌రెడ్డి, సంద్ర పద్మ మధుసుదన్‌బాబు,



సొసైటి వైస్ చైర్మన్ మల్సూర్, మాజీ జడ్పిటీసీ నవీన్ పుష్ప రామకోటి, మండల యూత్ అధ్యక్షులు జానీ పాషా, మిక్కిలి నేని సతీష్, కారింగుల శ్రీనివాస్‌గౌడ్, జిల్లెపల్లి ముత్తయ్య, నరేష్, వెంకటేశ్వర్లు, శివరంజన్‌రెడ్డి, చింతలపాటి రవిగౌడ్, బాబు, బానోత్ వెంకన్న, టీఆర్ఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## పేదల జీవితాల్లో వెలుగు రేఖలు నింపుతున్న కేసీఆర్

తుంగతుర్తి, మార్చి 9, (ప్రభాతవార్త):



రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ పేదల జీవితాల్లో వెలుగు రేఖలు నింపుతున్నాడని ఉమ్మడి జిల్లా డీసీసీబీ డైరెక్టర్ గుడిపాటి సైదులు అన్నారు. గురువారం మండల పరిధిలోని బండరామారం గ్రామంలో రెండో విడత కంటి వెలుగు కార్యక్రమాన్ని బీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు తాటికొండ సీతయ్యతో కలిసి ప్రారంభించి మాట్లాడారు. మనిషిక ఉన్న అవయవాల్లో కన్ను కూడా ప్రత్యేక స్థానం ఉందని అట్టి కళ్లతోనే ప్రపంచాన్ని చూడవచ్చని అన్నారు. అలాంటి కళ్ల సరిగా కనిపించకపోతే జీవితం దుర్భరం అవుతుందని అన్నారు. ఇలాంటి కంటి వెలుగు కార్యక్రమాన్ని ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ ఎంపీటీసీ మద్ది నాగలక్ష్మీ, ఉపసర్పంచ్ పులుసు ఇందిరా, ఉప్పలయ్య, టీఆర్ఎస్ జిల్లా నాయకులు గుండగాని రాములు, టీఆర్ఎస్ గ్రామశాఖ అధ్యక్షులు వీరబోయిన రమేష్, వార్డు మెంబర్లు, వైద్యాధికారి డాక్టర్ నాగునాయక్, హెల్త్ అసిస్టెంట్లు గాజుల సోమయ్య, యాదగిరి, ఆకారపు ముత్తి లింగం, ఆకారపు వెంకన్న, అంగన్వాడి టీచర్లు, ఆశా వర్కర్లు, ఆరోగ్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఆయిల్‌ఫామ్ సాగు వల్ల రైతుకు అధిక లాభాలు

తుంగతుర్తి, మార్చి 9, (ప్రభాతవార్త):

ఆయిల్‌పామ్ సాగు చేయడం వల్ల రైతులు అధిక లాభాలు సాధించవచ్చని ఉద్యానవన శాఖ అధికారి వి. స్రవంతి అన్నారు. గురువారం మండల కేంద్రంలోని నేవురుగొమ్ముల సురేంద్రరావు రైతు వేసిన ఆయిల్ పామ్ తోటలో మొక్కలు నాటే కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు. ఆయిల్‌పామ్ సాగు చేయుట వల్ల ఎకరానికి 10 టన్నుల గెలలు దిగుబడి వస్తుందని, నాటిన నాలుగవ సంవత్సరం నుంచి దిగుబడి ప్రారంభమవుతుంది అని తెలిపారు. ఆయిల్‌పామ్ సాగుచేసే రైతులకు ప్రభుత్వం డ్రిప్పుకి, ఎరువులకి అంతర పంటలకు రాయితీలు ఇస్తుంది అని అన్నారు. ఎస్సీ, ఎస్టీ రైతులకు




100శాతం బీసీ సన్న చిన్న కారు రైతులకు 90శాతం ఇతర కేటగిరి రైతులకు 80శాతం రాయితీ కల్పిస్తుందని అన్నారు. ఎరువులు, అంతర పంటల యాజమాన్యానికి ఒక ఎకరానికి 4200 చొప్పున మొదటి నాలుగు సంవత్సరాలు రాయితీ ఉందని అన్నారు. నమ్మకమైన నీటి వసతి గల రైతులు ఆయిల్‌పామ్ పంటను సాగు చేసి, అధిక ఆదాయం పొందవచ్చని తెలిపారు. ఆసక్తి గల రైతులు ఉద్యాన శాఖ వారికి దరఖాస్తు చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో రైతులు నెమరుగొమ్ముల సురేంద్రరావు, నిర్మల లాక్యానాయక్, డ్రిప్ ఇరిగేషన్ ప్రతినిధి సైదులు పాల్గొన్నారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన హరిశంకర్‌గౌడ్

ఆలేరు, మార్చి 9, (ప్రభాతవార్త):

ఆలేరు పట్టణ కేంద్రంలోని వై.యస్.యన్ గార్డెన్‌లో జరిగిన బొట్ల కిష్టయ్య కుమార్తె అశ్విని, ప్రశాంత్ వివాహంకు బీజేపీ రాష్ట్ర నాయకులు సుధాగాని హరిశంకర్‌గౌడ్ గురువారం రోజున హాజరై, నూతన వధూవరులను ఆశీర్వదించారు.



## ప్రజలంతా కంటి వెలుగును సద్వినియోగం చేసుకోవాలి

అనంతగిరి, మార్చి 9 ప్రభాతవార్త



తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన రెండో విడత కంటి వెలుగు కార్యక్రమం పేదల జీవితాల్లో వెలుగులు నింపుతుందని ఎంపిపి చుండూరు వెంకటేశ్వర్లు అన్నారు. గురువారం మండల పరిధిలోని కొత్తగూడెంలో ఏర్పాటు చేసిన కంటి వెలుగు శిబిరాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అంధత్వరహిత తెలంగాణ నిర్మాణమే లక్ష్యంగా ముఖ్యమంత్రి కెసిఆర్ కంటి వెలుగు కార్యక్రమానికి శ్రీకారం చుట్టారన్నారు. ప్రజలు కంటి పరీక్షలను నిర్లక్ష్యం చేయకుండా సరైన చికిత్సలు చేయించుకుని మందులు, అద్దాలు పొంది కంటి సమస్యలను దూరం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్, ఎంపిటిసి, ఎంపీవో, కార్యదర్శి, వైద్యులు, ఆశా వర్కర్లు, వైద్య సిబ్బంది, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

## సమస్యల పరిష్కారానికి కృషి చేస్తా

కోదాడ టౌన్, మార్చి 9 ప్రభాతవార్త



మున్సిపాలిటీ పరిధిలోని అన్ని వార్డుల్లో నెలకొన్న సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని మున్సిపల్ చైర్‌పర్సన్ వనపర్తి శిరీష లక్ష్మీనారాయణ పేర్కొన్నారు. గురువారం మున్సిపాలిటీ పరిధిలోని 18వ వార్డులో నెలకొన్న డ్రైనేజి, పారిశుధ్య సమస్యలను ఆమె పరిశీలించారు. ఈ సందర్భంగా పలువురు వార్డు ప్రజలు డ్రైనేజి సమస్య, పరిసరాల అపరిశుభ్రత కారణంగా ఈగలు, దోమలు వ్యాప్తి చెంది అనారోగ్యం పాలవుతున్నామని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్‌పర్సన్ మాట్లాడుతూ డ్రైనేజితో పాటు పరిసరాల అపరిశుభ్రత సమస్యను పరిష్కరిస్తానని వార్డు ప్రజలకు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు వనపర్తి లక్ష్మీనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## పనుల్లో నాణ్యతా ప్రమాణాలు పాటించాలి

నడిగూడెం, మార్చి 9 ప్రభాతవార్త



మన ఊరు - మన బడి పనుల్లో నాణ్యతా ప్రమాణాలను పాటించాలని జిల్లా అటవీశాఖ అధికారి, మండల ప్రత్యేక అధికారి సతీష్‌కుమార్ అన్నారు. స్థానిక బాలికల ఉన్నత పాఠశాలలో గురువారం మన ఊరు - మన బడి పనులను పరిశీలించిన అనంతరం ఆయన మాట్లాడారు. సాధ్యమైనంత తొ oదరలో పనులను పూర్తిగావించాలన్నారు. తరగతి గదుల్లో విద్యార్థులతో మాట్లాడి వారి విజ్ఞానాన్ని పరిశీలించారు. మండల పరిషత్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో గ్రామాల్లో మంచి నీటి సమస్య లేకుండా చూడాలన్నారు. మిషన్ భగీరథ పైపులు లీకవకుండా ఎప్పటికప్పుడు మరమ్మత్తులు చేపట్టాలన్నారు. పల్లె ప్రకృతి వనాల్లో నాటిన మొక్కలను ఎండిపోకుండా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ నాగేశ్వరరావు, ఎంపీడీవో యర్రయ్య, ప్రధానోపాధ్యాయురాలు కనకమ్మ, మహ్మద్ అఫ్జల్ తదితరులు పాల్గొన్నారు.

## ఎన్ఎంఎంఎస్‌కు పాలవరం విద్యార్థుల ఎంపిక

అనంతగిరి, మార్చి 9 ప్రభాతవార్త



ఇటీవల నిర్వహించిన నేషనల్ మీన్స్ మెరిట్ స్కాలర్‌షిప్‌కు మండల పరిధిలోని పాలవరం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 8వ తరగతి చదువుతున్న నలుగురు విద్యార్థులు ఎంపికైనట్లు ప్రధానోపాధ్యాయుడు లింగారెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పాఠశాలకు చెందిన సింహాద్రి, స్వప్న నందిని, హేమ, పల్లవిలు ఎన్ఎంఎంఎస్‌కు ఎంపిక కావడం అభినందనీయమన్నారు. ఈ సందర్భంగా గురువారం విద్యార్థులను ఆయన ఉపాధ్యాయులతో కలిసి అభినందించారు. మరిన్ని విజయాలు సాధించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ బెల్లంకొండ నాగేంద్రమ్మ ధనమూర్తి, ఎంపిటిసి మట్టపల్లి సంధ్య సైదులు, ఎస్ఎంసి చైర్మన్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## పేద కుటుంబానికి ఆర్థిక సహాయం

కోదాడ రూరల్, మార్చి 9 ప్రభాతవార్త



అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని కోదాడ ఎల్ఐసి మహిళా ఉద్యోగులు తమకు తోచినంత సహాయంతో అనారోగ్యంతో బాధపడుతున్న నిరుపేద కుటుంబానికి నిత్యావసరాలతో పాటు నగదును ఆర్థిక సహాయంగా అందజేసి అండగా నిలిచారు. మండల పరిధిలోని దొరకుంట గ్రామంలో గత కొంత కాలంగా అనారోగ్యంతో బాధపడుతున్న బాధిత కుటుంబానికి సహకారం అందించి తమ ఉదారతను చాటుకున్నారు. ఈ కార్యక్రమంలో ఎబీఎం కిషన్, సువర్ణరాణి, మౌనిక, రోస్లీన్, లావణ్య, శృతి, గ్రామ మాజీ సర్పంచ్ గద్దల వెంకటేశ్వర్లు, శ్రీనివాసరావు, నరేష్ తదితరులు పాల్గొన్నారు.

## కంటి వెలుగు కార్యక్రమాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలి

కోదాడ టౌన్, మార్చి 9 ప్రభాతవార్త

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ఏర్పాటు చేసిన కంటి వెలుగు కార్యక్రమాన్ని పట్టణ ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని మున్సిపల్ కమిషనర్ మహేశ్వరరెడ్డి తెలిపారు. గురువారం మున్సిపాలిటీ పరిధిలోని 15, 24, 34 వార్డులలో కంటి వెలుగు కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పోషక విలువలతో కూడిన ఆహారం తీసుకోకపోవడం వలన ఏర్పడే కంటి జబ్బులను నిర్లక్ష్యం చేయకుండా కంటి వెలుగు కార్యక్రమంలో పరీక్షలు చేయించుకుని కంటి సమస్యలు రాకుండా కాపాడుకోవాలన్నారు. చిన్న నిర్లక్ష్యం వలన శుక్లాలు ఏర్పడి ఆపరేషన్లకు దారి తీస్తాయన్నారు. వాటిని త్వరగా వైద్యం ద్వారా కాపాడుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో వార్డు కౌన్సిలర్లు మైసా రమేష్, గంధం యాదగిరి, షఫీ, డాక్టర్లు బంకా వీరేంద్రనాద్, విజయ్‌కుమార్, సందీప్, గంధం పాండు, కె. చినవెంకయ్య, లక్ష్మీనారాయణ, పుల్లయ్య, బత్తుల రాజేష్, బొల్ల శ్రీనివాస రావు, సత్యవతి, పార్వతి, కందరబోయిన వేలాద్రి, సింగం శ్రీను, మైసా వేలాద్రి, అంబటి కోటేశ్వరరావు, ఆర్‌పిలు, ఎఎన్ఎంలు, ఆశా వర్కర్లు, వార్డు ప్రజలు పాల్గొన్నారు.



## మహిళలు అన్ని రంగాల్లో రాణిస్తేనే సమాజాభివృద్ధి

కోదాడ రూరల్, మార్చి 9 ప్రభాతవార్త



మహిళలు అన్ని రంగాల్లో రాణిస్తేనే సమాజాభివృద్ధి సాధ్యమవుతుందని కోదాడ ఆవోపా అధ్యక్షుడు ఇమ్మడి రమేష్, రాష్ట్ర ఆవోపా ఉపాధ్యక్షులు ఇరుకుళ్ల చెన్నకేశవరావులు పేర్కొన్నారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా బుధవారం రాత్రి పట్టణంలోని గుడుగుంట్ల అప్పయ్య ఫంక్షన్ హాల్‌లో నిర్వహించిన మహిళా దినోత్సవ వేడుకల్లో వారు ముఖ్య అతిథులుగా పాల్గొని మాట్లాడారు. ప్రస్తుత సమాజంలో పురుషులతో సమానంగా మహిళలు అన్ని రంగాల్లోనూ ముందుంటున్నారని, మహిళలు అన్ని రంగాల్లో రాణిస్తేనే సమాజం సుభిక్షంగా ఉంటుందన్నారు. సృష్టికి మూలమైన మహిళలను ప్రతి ఒక్కరు గౌరవించాలన్నారు. అనంతరం వివిధ హోదాలలో ఉన్న ఆర్యవైశ్య మహిళలను శాలువా, పుష్పగుచ్ఛాలతో బహుమతులను అందజేసి ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఆవోపా కోదాడ ప్రధాన కార్యదర్శి రాజశేఖర్, కోశాధికారి ఒరుగంటి శ్రీనివాసరావు, చల్లా ప్రకాష్‌రావు, వెంపటి మధుసూదన్, ఫైడిమర్రి నారాయణరావు, ప్రభాకర్, గరిణె శ్రీధర్, వంగవీటి శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు కరాటే బెల్టులు, సర్టిఫికెట్ల ప్రధానం

కోదాడ రూరల్, మార్చి 9 ప్రభాతవార్త



పట్టణంలోని గణేష్‌నగర్‌లో శ్రీ చైతన్య పాఠశాల ఆవరణలో సుమన్ షోటోకాన్ కరాటే అకాడమీ ఆధ్వర్యంలో కరాటే విద్యార్థిని విద్యార్థులకు గురువారం మున్సిపల్ చైర్‌పర్సన్ వనపర్తి శిరీష లక్ష్మీనారాయణ బెల్టులు, సర్టిఫికెట్లను ప్రధానం చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ విద్యార్థులు చదువుతో పాటు మనోధైర్యం కల్పించే మార్షల్ ఆర్ట్స్ క్రీడలు నేర్చుకోవాలన్నారు. ఒకప్పుడు నగరాలకే పరిమితమైన ఇటువంటి కరాటే శిక్షణ కోదాడ ప్రాంత వాసులకు అందుబాటులోకి తెచ్చిన కరాటే మాస్టర్ క్రాంతికుమార్‌ను అభినందించారు. తల్లిదండ్రులు తమ పిల్లలకు కరాటేలో తప్పకుండా శిక్షణ ఇప్పించాలన్నారు. కరాటే అనేది ముఖ్యంగా ఆత్మరక్షణ కోసం ఉపయోగించుకునేది మాత్రమే కాకుండా మానసిక ఒత్తిడిని దూరం చేసి శారీరక దృఢత్వాన్ని పెంపొందించి ఆత్మస్థైర్యాన్ని నింపుతుందన్నారు. అనంతరం కరాటే మాస్టర్ క్రాంతికుమార్ మాట్లాడుతూ కరాటే ఆత్మరక్షణకు, ఆత్మవిశ్వాసానికి దోహదపడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో క్రీడాకారులు నవీన్‌కుమార్, రవికుమార్, రమేష్, మురళి తదితరులు పాల్గొన్నారు.

## ప్రధానోపాధ్యాయుడిని సస్పెండ్ చేయడం సరికాదు

అనంతగిరి, మార్చి 9 ప్రభాతవార్త

స్థానిక సెలవు ప్రకటించిన భీల్యానాయక్ తండా జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడు రాజేష్‌పై సస్పెన్షన్ చర్యలు తీసుకోవడం సరికాదని, వెంటనే సస్పెన్షన్ ఉత్తర్వులు వెనక్కి తీసుకోవాలని తెలంగాణ రాష్ట్ర ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ మండల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు ఉపేందర్, ఆంజనేయులు గురువారం ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. స్థానిక సెలవులు ఇచ్చుకునే అధికారం ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులకు ఉంటుందని, సమాచార నిమిత్తం సెలవు ఇచ్చిన విషయాన్ని ఉన్నతాధికారులకు పంపించడం జరుగుతుందన్నారు. స్థానిక సెలవు ఇవ్వడాన్ని నేరంగా చూపి ప్రధానోపాధ్యాయుడిని సస్పెండ్ చేయడాన్ని సంఘం పక్షాన తీవ్రంగా ఖండిస్తున్నట్లు తెలిపారు. స్థానిక సెలవు జారీపై అధికారులు ఎవరికి ఉంటాయో ప్రభుత్వం స్పష్టత ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఉపాధ్యాయులను బలిచేసే అస్పష్టమైన విధానాలను సంఘం పక్షాన వ్యతిరేకిస్తున్నట్లు తెలిపారు.

# ఆయిల్‌ఫాం మొక్కలు నాటే కార్యక్రమాన్ని ప్రారంభించిన చైర్మన్ రామకృష్ణారెడ్డి

మోత్కూరు, ప్రభాతవార్త :

యాదాద్రి భువనగిరి జిల్లా మోత్కూరు మండలం దత్తప్పగూడెం గ్రామ రైతు కంచర్ల వేణుగోపాల్ రెడ్డి వ్యవసాయ క్షేత్రంలో 7 ఎకరాలోల ఆయిల్ పామ్ మొక్కలను నాటే కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా రాష్ట్ర ఆయిల్ ఫెడ్ చైర్మన్, బిఆర్ఎస్ పార్టీ యాదాద్రి భువనగిరి జిల్లా అధ్యక్షులు కంచర్ల రామకృష్ణారెడ్డి హాజరై, మొదటి మొక్కను నాటారు. అనంతరం వారు మాట్లాడుతూ.. ఆయిల్ ఫామ్ సాగుతోనే రైతుల అభివృద్ధి, రైతులను ఆర్థికంగా అభివృద్ధి చేయానలి రాష్ట్ర ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్‌రావు రాష్ట్ర వ్యాప్తంగా ఆయిల్ పామ్ సాగును విస్తరణకు శ్రీకారం చుట్టారు. రైతులు మూస పద్ధతిలో ఒకే పంట కాకుండా కాలానికి, మారుతున్న వాతావరణ పరిస్థితులకు అనుగుణంగా శ్రమ తక్కువగా ఉండి అధిక



ఆదయనిచ్చే పంటల వైపు రైతులు అడుగులు వేయాలి, అలా చేసినప్పుడే రైతులు ఆర్థికంగా అభివృద్ధి చెందుతారు. అలాంటి వాటిలో ముఖ్యమైన పంట ఆయిల్ ఫామ్ సాగు దీనిలో శ్రమ తక్కువగా ఉంటుంది. కూలీల అవసరం పెద్దగా ఉండదు. అలాగే చీడపీడల బెడద కూడా ఉండదు. పండించినటువంటి పంటను అమ్మటానికి దళారీ వ్యవస్థ ఉండదు. ఆయిల్ ఫెడ్ సంస్థనే కొనుగోలు చేస్తుంది. దానితోపాటు పంటను ఫ్యాక్టరీ దగ్గరకు తీసుకువెళ్లేందుకు రవాణా ఖర్చులు కూడా ఇవ్వం జరుగుతుంది కావున రైతులందరూ ఆయిల్ పామ్ సాగువైపు దృష్టి పెట్టాలని అన్నారు. మన జిల్లా, మండల ప్రజలకు ఈ పంట కొత్తదని ఎలాంటి అపోహాలకు గురి అవ్వద్దు, ఆయిల్ ఫెడ్ సిబ్బంది అందూటులో ఉంటూ మీకు ఆయిల్ పామ్ సాగులో సలహాలు, సూచనలు ఇస్తుంటారు. ఈ కార్యక్రమంలో అడ్డగూడూరు సింగిల్ విండో చైర్మన్ పొన్నాల వెంకటేశ్వర్లు, జిల్లా నాయకులు గోరుపల్లి సంతోష్‌రెడ్డి, ఎలుగు సోమయ్య, బిఆర్ఎస పార్టీ గ్రామ ప్రధాన కార్యదర్శి ఎలుగు యాదయ్య, ఆయిల్ ఫెడ్ జిల్లా అధికారి ప్రవీణ్, ఫీల్డ్ ఆఫీసర మమత, రైతులు తదితరులు పాల్గొన్నారు.

# మృతుని కుటుంబానికి ఆర్థిక సహాయం

మోత్కూర్ ప్రభాతవార్త:



మండలంలోని దాచారం గ్రామంలో మంగళవారం ఇటీవల మృతిచెందిన సిలివేరు వెంకన్న భార్య సలివేరు శోభ కుటుంబంను కర్నె జ్యోతి వీరేశం పరామర్శించి రూ.5వేలు ఆర్థిక సహాయం చేశారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ మంగపండ్ల మల్లయ్య, మాజీ ఉపసర్పంచ్ కప్పల లింగయ్య, మాజీ సర్పంచ్ జినుకల మల్లయ్య, పామనుగుల్లా రవి, వార్డ్ మెంబర్ భీమనబోయిన మల్లయ్య, ముక్కామల సైతులు, ముక్కామల మహేష్, సూరారం నవీన్, జాల మల్లయ్య, నరేందర్ తదితరులు పాల్గొన్నారు.

# మున్సిపాలిటీ అభివృద్ధికి బిఆర్ఎస్ పార్టీ కట్టుబడి ఉంది

**-శ్రీసీతారామస్వామి విగ్రహ ప్రతిష్టాపన మహోత్సవానికి హాజరైన ఎమ్మెల్యే**

**-మోత్కూరు మండలంలో విస్తృతంగా పర్యటించిన ఎమ్మెల్యే గాధరి కిషోర్**

మోత్కూరు, ప్రభాతవార్త :

మోత్కూరు పట్టణ కేంద్రంలోని శ్రీఆంజనేయ స్వామి వారి ఆలయంలో శ్రీసీతారామస్వామి విగ్రహ ప్రతిష్టాపన మహోత్సవానికి ముఖ్య అతిధిగా తుంగతుర్తి ఎమ్మెల్యే గాధరి కిషోర్‌కుమార్ హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం మోత్కూరు మున్సిపాలిటీ కార్యాలయంలో 2023 -24 సంవత్సరం మున్సిపాలిటీ బడ్జెట్ సమావేశంలో పాల్గొని ఆయన ప్రసంగించారు. మున్సిపాలిటీ అభివృద్ధికి బిఆర్ఎస్ పార్టీ కట్టుబడి ఉందని, ఇందులో భాగంగానే మోత్కూరు మున్సిపాలిటీ రోడ్డు వెడల్పు కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని, అందుకు పట్టణ ప్రజలు సహకరించాలని ఆయన కోరారు. మున్సిపల్ బడ్జెట్ సమావేశాల్లో అన్ని శాఖల అధికారులతో పట్టణ అభివృద్ధిపై ఎమ్మెల్యే చర్చించారు. కరెంటు ఫోల్స్ షిఫ్టింగ్ గురించి విద్యుత్ ఈఈను ఫోల్స్ షిఫ్టింగ్‌ను చేయాల్సిందిగా ఆదేశించారు. మరియు టీయూ ఎఫ్ఐడీసీ నిధులతో చేపట్టాల్సిన పనుల గురించి పబ్లిక్ హెల్త్ ఈఈ, ఆర్ అండ్ బీ డీఈ ఇరిగేషన్




ఈఈతో చర్చించారు. అనంతరం మున్సిపల్ కౌన్సిల్ సభ్యులకు ఐడీ కార్డులను జారీ చేశారు. అనంతరం మోత్కూరు పట్టణంలోని మన బస్తీ మన బడి కార్యక్రమంలో భాగంగా మండల ప్రాథమిక పాఠశాలలు 1,2 మరియు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పలు అభివృద్ధి కార్యక్రమాలు ప్రారంభోత్సవాలు, శంకుస్థాపనలు నిర్వహించారు. మోత్కూరు మార్కెట్ కార్యాలయంలో మహిళా దినోత్సవం సందర్భంగా ఏర్పాటు చేసిన మహిళా సాధికారత సమావేశంలో ముఖ్యఅతిధిగా పాల్గొని ఎమ్మెల్యే గాధరి కిషోర్ మాట్లాడుతూ .. తెలంగాణ రాష్ట్రంలో మహిళలకు పెద్ద పీట కేసిఆర్ ప్రభుత్వం



వేస్తుందని ఆయన అన్నారు. మహిళలు అన్ని రంగాలలో రాణించి ప్రభుత్వాన్ని అండదండగా ఉండాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర ఆయిల్‌ఫెడ్ చైర్మన్ కంచర్ల రామకృష్ణారెడ్డి, మోత్కూరు మున్సిపల్ చైర్మన్ తీపిరెడ్డి సావిత్రమ్మ, మేఘారెడ్డి, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కొణతం యాకూబ్‌రెడ్డి, స్థానిక ఎంపీపీ రక్త కల్పన, జడ్పీటీసీ గోరుపెళ్లి శారద సంతోష్‌రెడ్డి, మున్సిపల్ వైస్‌చైర్మన్ బొల్లెపెళ్లి వెంకటయ్య, బిఆర్ఎస్ మండల, పట్టణ అధ్యక్షులు పొన్నెబోయిన రమేష్, బొడ్డుపెళ్లి కళ్యాణ్‌చక్రవర్తి, మున్సిపల్ కౌన్సిలర్‌లు పురుగుల వెంకన్న, కుమారస్వామి, లెంకల సుజాత, రజిత, మరియు శ్రీసీతా రామస్వామి ఆలయ కమిటీ సభ్యులు, పుర ప్రముఖులు తదితరులు పాల్గొన్నారు.

# బిఆర్ఎస్ యువత నేత జన్మదిన వేడుకలు


తుర్కపల్లి ప్రభాతవార్త:



తుర్కపల్లి మండలం మాదాపూర్ గ్రామానికి చెందిన బీఆర్ఎస్ యువ నేత గట్టు తేజస్వి నిఖిల్ జన్మదిన వేడుకలను గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి బీఆర్ఎస్ నియోజకవర్గ, మండల నాయకులు, జర్నలిస్టులు శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ సీతరాజు, జర్నలిస్టులు పెండం రవి, దుగ్యాల రవికుమార్, గడిపే ఇంద్రయ్య, పల్లె నరేష్ గౌడ్, కొలనుపాక కొండల్, ఎండి చాంద్‌పాషా, కొండం నాగరాజు గౌడ్, అక్కారం కృష్ణ, ఎస్‌కే.బురాన్, ఆదిమూలం సురేష్, నాయుకులు తదితరులు పాల్గొన్నారు.

# ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్ అందజేత


వలిగొండ ప్రభాతవార్త:



మండలంలోని గొర్నేపల్లికి చెందిన పొలగోని యాదయ్య ఇటీవల అనారోగ్యానికి గురయై అసుపత్రి పాలుకాగా వైద్య ఖర్చుల నిమిత్తం భువనగిరి శాసనసభ్యులు పైళ్ల శేఖర్‌రెడ్డి సహకారంతో ముఖ్యమంత్రి సహాయ నిధి నుండి మంజూరి అయిన రూ.23వేల చెక్‌ను గురువారం సర్పంచ్ గూడూరు శివశాంతి రెడ్డి బాధితునికి అందించారు. ఈ కార్యక్రమంలో గూడూరు శ్రీధర్‌రెడ్డి, కల్కురి నర్సింహా, వడిచర్ల మల్లేశం, పొదగోని మల్లేశం, రెడపాక వంకర్, కల్కురి స్వామి తదితరులు పాల్గొన్నారు.

# ఆయిల్‌ఫాం మొక్కలపై అవగాహన కల్పించిన రామకృష్ణారెడ్డి

ఆత్మకూరు(ఎం) ప్రభాతవార్త:



ఆత్మకూరు మండలం కూరెళ్ల గ్రామ రైతు గనగాని నర్సింహా, గనగాని వెంకటేశ్వర్లు వ్యవసాయ క్షేత్రంలో 8 ఎకరాల్లో ఆయిల్ పామ్ మొక్కలను నాటే కార్యక్రమానికి ముఖ్యఅతిధిగా రాష్ట్ర ఆయిల్ ఫెడ్ చైర్మన్, బిఆర్ఎస్ పార్టీ యాదాద్రి భువనగిరి జిల్లా అధ్యక్షులు కంచర్ల రామకృష్ణారెడ్డి హాజరై మొదటి మొక్కను నాటారు. అనంతరం రైతులకు అవగాహన సదస్సును నిర్వహించి ఆయిల్ పామ్ సాగులో మెళుకులు, సాగు వలన కలిగే లాభాలు రైతులకు వివరించారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ ఉప్పలయ్య, డీసీసబీ మాజీ చైర్మన్ మోతే సోమిరెడ్డి, ఎంపీటీసీ పాపయ్య, ఆయిల్ ఫెడ్ జిల్లా అధికారి ప్రవీణ్, ఫీల్డ్ ఆఫీసర్ జోస్న, రైతులు తదితరులు పాల్గొన్నారు.

# బావిలో పడి యువకుడు మృతి

భూదాన్ పోచంపల్లి ప్రభాతవార్త:






బావిలో పడి యువకుడు మృతి చెందిన సంఘటన భూదాన్ పోచంపల్లి పరిధిలోని సీతవాణిగూడెంలో చోటుచేసుకుంది. పోలీసులు, మృతుని కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల ప్రకారం ఒంటెద్దు స్వామి(25) గత మంగళవారం హోలీ పండుగను పురస్కరించుకుని సరదగా స్నేహితులతో కలిసి ఈతకని వెళ్లి బావిలో దూకి గల్లంతయ్యాడు. స్వామి తల్లి ఆచూకీ కోసం వెతుకుతూ బావిగట్టుపై దుస్తులు, చెప్పులను గమనించడం జరిగింది. వెంటనే పోలీసులకు సమాచారం తెలియజేశారు. సీఐ మహేష్, ఎస్ఐ సైదిరెడ్డిలు రంగంలోకి దిగి బుధవారం ఉదయం నుంచి ఫైర్ సిబ్బందిచే బావిలోని నీటిని తోడివేయించారు. దీంతో గురువారం ఉదయం స్వామి మృతదేహం లభ్యమైంది. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం భువనగిరి ఏరియా ఆసుపత్రికి తరలించారు. కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు ఎస్ఔ సైదిరెడ్డి కేసు నమోదు చేసుకున్నారు. మృతుడు స్వామికి తల్లిదండ్రులతో పాఉ ఇద్దరు సోదరీమణులు ఉన్నారు.

# మృతుని కుటుంబానికి ఆర్థిక చేయూత

వలిగొండ ప్రభాతవార్త:



మండలంలోని సుంకిశాల గ్రామానికి చెందిన కొమల్ల నరేష్ అనారోగ్యంతో మృతి చెందగా గురువారం మాజీ సర్పంచ్ పైళ్ల సంధ్యారాణి ఉపందర్‌రెడ్డి మృతుని కుటుంబాన్ని పరమార్శించి మనోధైర్యాన్నిచ్చి రూ.10వేలు ఆర్థిక సహాయాన్ని అందించారు. ఈ కార్యక్రమంలో సీపీఎం గ్రామ కార్యదర్శి కే.కృష్ణయ్య, పొలేపల్లి స్వామి, కాటెపల్లి పాండు, మంగ బాలయ్య, పాండు తదితరులు పాల్గొన్నారు.

# పదవ తరగతి పబ్లిక్ పరీక్షలు పకడ్బందీగా నిర్వహించాలి

## : అదనపు కలెక్టర్ భాస్కర్‌రావు



*ప్రభాతవార్త ప్రతినిధి, నల్లగొండ :*

ఏప్రిల్ 3వ తేది నుండి ప్రారంభమయ్యే పదవ తరగతి పబ్లిక్ పరీక్షలు పకడ్బందీగా నిర్వహించుటకు అన్ని ఏర్పాట్లు చేయాలని అధనపు కలెక్టర్ (రెవిన్యూ)భాస్కర్‌రావు అధికారులను ఆదేశించారు. గురువారం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో అధనపు కలెక్టర్ ఛాంబర్‌లో పదవ తరగతి వార్షిక పరీక్షల నిర్వహణ ఏర్పాట్లపై అధనపు కలెక్టర్ సంబంధిత శాఖ అధికారులతో సమన్వయ కమిటి సమావేశం నిర్వహించారు. ఈ సందర్బంగా అధనపు కలెక్టర్ మాట్లాడుతూ అత్యంత జాగరూకతతో పరీక్షల నిర్వహణకు ఏర్పాట్లు చేయాలని, ఏ చిన్న పొరపాటు జరిగినా విద్యార్థుల భవిష్యత్తుపై ప్రభావం చూపుతుందని అన్నారు. పరీక్షలు సజావుగా, ప్రశాంత వాతావరణంలో జరిగేలా అనుబంధ శాఖల అధికారులను సమన్వయంతో పని చేయాలని కోరారు. ఏప్రిల్ 3 నుండి 13వ తేది వరకు ఉదయం 9.30 గంటల నుండి మధ్యాహ్నాం 12.30 గంటల వరకు నిర్వహించన్నుట్లు తెలిపారు. పదవ తరగతి పరీక్షలకు 19414 మంది విద్యార్థిని, విద్యార్థులు హాజరు కానునానరని ఇందుకోసం 107 పరీక్ష కేంద్రాల వద్ద గట్టి బందోబస్తు ఏర్పాటు చేయాలని, తహశీల్దార్లు పరీక్షా కేంద్రాల వద్ద 144 సెక్షన్ అమలు చేయాలని, సమీపంలోని జిరాక్స్ సెంటర్లను మూసి ఉంచేలా చర్యలు తీసుకోవాలని, విద్యార్థులు సకాలంలో పరీక్షా కేంద్రాలకు హాజరయ్యేలా ఆర్టీసి అధికారులు బస్సులను నడపాలని, వైద్య అధికారులు పరీక్షా కేంద్రాల వద్ద ఫస్ట్ ఎయిడ్ కిట్స్, ఓఆర్‌ఎస్ ప్యాకేట్లు, మాస్కులు మందులతో మెడికల్ పాయింట్ ఏర్పాటు చేయాలని, విద్యుత్‌లో అంతరాయం కలుగకుండా చూడాలని విద్యుత్ అధికారులను ఆదేశించారు.

### సెల్‌ఫోన్‌లకు అనుమతి లేదు

పరీక్షా కేంద్రంలోకి సెల్‌ఫోన్‌లు ఎలక్ట్రానిక్ గాడ్జెట్స్ వంటివి విద్యార్థులు, ఇన్విజిలెటర్లు, చీఫ్ సూపరింటెండెంట్‌లతో సహాలోనికి తీసుకు వెళ్ళడానికి అనుమతి లేదని స్పష్టం చేశారు. తీసుకురాకుండా తనిఖీ చేసి సమీపంలోని కలెక్టింగ్ పాయింట్‌లో డిపాజిట్ చేయాలనీ అన్నారు. పరీక్ష కేంద్రాల వద్ద పరిశుభ్రంగా ఉండేలా పంచాయతీ, మున్సిపల్‌శాఖలు పారిశుద్య నిర్వహణ చేయాలని ఆయన ఆదేశించారు. ఈ సమావేశంలో డి.ఈ.ఓ భిక్షపతి, ఆర్.డబ్ల్యూ.ఎస్. ఈఈ ముజిబుద్దిన్, పోలీస్, విద్యుత్ పోస్టల్, ఆర్‌టిసి మున్సిపల్ కమీషనర్‌లు తదితర శాఖల అధికారులు పాల్గొన్నారు. పరీక్షా పత్రాలు ఓపెన్ చేయడం, సీల్ వేయడం వంటి ప్రక్రియ వీడియో, సిసి కెమెరాల సర్వ లైన్స్‌లో చేపట్టాలని పరీక్ష అనంతరం పరీక్ష కేంద్రాల నుండి పత్రాలను డి.ఆర్.డి.సి. సెంటర్‌కు తరలింపు ప్రక్రియను పోస్టల్ అధికారులు పకడ్బందీగా నిర్వహించాలని పురపాలక సంఘాలు, పంచాయితీ సెక్రటరీల ఆధ్వర్యంలో పరీక్ష కేంద్రాలలో పరీక్షకు ముందు, పరీక్ష ముగిసిన తరువాత పారిశుద్ధ్య నిర్వహణ పకడ్బందీగా నిర్వహించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఇంటర్మీడియేట్ అధికారి దస్రు నాయక్, జిల్లా పరీక్షల కమిటి సభ్యులు ఇస్మాయిల్, భాను నాయక్, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# వేటు పడినా... ఆగని పిల్లి దాతృత్వం

## రోజుకు లక్షకు పైగా ఆర్థిక సహాయాలు

*తిప్పర్తి, మార్చి9, ప్రభాతవార్త:*


నల్లగొండ అసెంబ్లీ నియోజకవర్గం బిఆర్‌ఎస్ నేత పిల్లి రామరాజు వచ్చే ఎన్నికల్లో పార్టీ టికెట్ లక్ష్యంగా తన ప్రజాసేవ కార్యక్రమాల్లో జోరు పెంచారు. సిట్టింగ్ ఎమ్మెల్యే కంచర్ల భూపాల్‌రెడ్డి పార్టీలో తనకు ప్రత్యర్థిగా తయారైన పాత మిత్రుడు రామరాజును పట్టణ పార్టీ అధ్యక్ష పదవి నుండి తొలగించి రాజకీయంగా దెబ్బతీశానని భావించిన సంతోషం కాస్తా పిల్లి దూకుడుతో ఆయనకు ఎన్నో రోజు ఉండేటట్లుగా కనిపించడం లేదు. పట్టణ పార్టీ అధ్యక్ష పదవి నుంచి తనను తొలగించి పార్టీ కోసం, ప్రజాసేవ కోసం మరింత స్వేచ్ఛను, పదోన్నతని కల్పించినట్లుగా కంచర్లపై వ్యంగ్యాస్త్రాలు విసిరిన రామరాజు అన్నట్లుగానే ప్రజల్లో తన కార్యక్రమాల జోరు పెంచేశారు.



హోలీ వేడుకల్లో కంచర్ల ప్రదర్శన ధీటుగా తాను సైతం అంటూ రామరాజు బైక్ ర్యాలీతో హంగామా చేశారు. రామరాజు యాదవ్ తన అర్‌కెఎస్ ఫౌండేషన్ ప్రజాసేవ కార్యక్రమాల్లో భాగంగా సగటున రోజుకు లక్షకు పైగా ఖర్చు చేస్తూ కష్టాలో ఉన్న ప్రజలకు ఆర్థిక సహాయం చేస్తుండగా బుధవారం కూడా ఒక లక్షా ముప్పైవేల ఆర్థిక సహాయాన్ని అందించడం విశేషం. మాడ్గులపల్లి మండలం దాచారం ఆంజనేయస్వామి ఆలయ నిర్మాణానికి రూ. లక్షా 116, మున్సిపాలిటీ 15వ వార్డులో కంబాలపల్లి లింగమ్మ కుటుంబానికి, రెండో వార్డు పానగల్ ఇటికాల మల్లమ్మ కుటుంబానికి, దండంపల్లి చినపాక శ్రవణ్ కుమార్ కుటుంబానికి తలా రూ.10వేల చొప్పున ఆర్థిక సహాయం అందించి నిత్య దాతృత్వంలో తనకు తిరుగులేదని చాటుకున్నారు. పట్టణ పార్టీ అధ్యక్ష పదవి నుంచి రామరాజును తొలగించినప్పటికి ఆయన పార్టీలోని తన వర్గీయులతో కలిసి ప్రజాసేవ కార్యక్రమాలను పార్టీ బ్యానర్ కింద తన ఫౌండేషన్ పేరుతో చేస్తుండడం ఈ సందర్బంగా గమనార్హం. దీంతో పట్టణ పార్టీ అధ్యక్ష పదవి నుంచి తనను తొలగించిన సందర్భంగా రామరాజు చెప్పినట్లుగా అసలు ఆట ఇప్పుడు మొదలైందని, కంచర్లకు ముందుంది ముసళ్ళ పండుగ అని నిరూపించే విధంగా తన ట్రేడ్ మార్క్ ఆర్థిక సహాయాలతో రామరాజు చేస్తున్న ప్రజాసేవ కార్యక్రమాలు నియోజకవర్గ రాజకీయాల్లో కాక రేపుతున్నాయి.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన ఎంపిపిల ఫోరం జిల్లా అధ్యక్షులు మంచికంటి వెంకటేశ్వర్లు

*గుర్రంపోడ్, మార్చి9, ప్రభాతవార్త:*



మేండు మధుకర్‌రెడ్డి గ్రీష్మ రెడ్డి వివాహ మహోత్సవం నలగొండలోని జూలకంటి ఇంద్రారెడ్డి ఫంక్షన్‌హాల్ జరగగా అట్టి వివాహ వేడుక హాజరై నూతన వధూ వరులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో పాల్వాయి యూత్ కాంగ్రెస్ లీడర్ కొండకింది వినోద్‌రెడ్డి, గట్టుపల్లి అనిల్‌రెడ్డి, టింకు రెడ్డి, గట్టుపల్లి రవీందర్ రెడ్డి, మాచిన కొండల్‌రెడ్డి, గిరి, శ్రీను, తదితరులు పాల్గొన్నారు.

## కంటి వెలుగు శిబిరాన్ని వినియోగించుకోవాలి

*శాలిగౌరారం, మార్చి 9 ప్రభాతవార్త*

కంటి వెలుగు శిబిరాన్ని వినియోగించుకోవాలని సర్పంచ్ ఒగోటి మల్లమ్మ రామచంద్ర కోరారు. గురువారం మండలంలోని ఎన్‌జి కొత్తపల్లి గ్రామంలో ఏర్పాటు చేసిన కంటి వెలుగు శిబిరాన్ని ఆమె ప్రారంభించి మాట్లాడారు. కంటి సమస్యలు ఉన్న ప్రతి ఒక్కరికీ పరీక్షలు చేసి ఉచితంగా అద్దాలు అందజేస్తారని తెలిపారు. ఈ కార్యక్రమంలో పంచాయితీ కార్యదర్శి వేముల బాలరాజు, ఎఎన్‌ఎం సుప్రియ, డాక్టర్, ఆశా కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## పేదల పార్టీ తెలుగుదేశం

*గరిడేపల్లి మార్చి 9 ప్రభాతవార్త*

తెలుగదేశం పేదల పార్టీ అని పార్టీ అభివృద్ధికి ప్రతి ఒక్కరు కృషి చేయాలని తెలుగుదేశం పార్టీ నాయకులు మండవ వెంకటేశ్వర్లు పిలుపునిచా ్చరు. అనంతరం ఆయన మాట్లాడుతూ పేదవానికి కూడు, గుడ్డ అందించిన పార్టీ



తెలుగుదేశం అని తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వచి ్చన తర్వాత తెలంగాణ ప్రాంతంలో పేద ప్రజలకు నిజమైనస్వాతంత్ర్యం లభించిందన్నారు. రెండు రూపాయలకు కిలో బియ ్యం, పేదలకు పక్కా ఇండ్ల నిర్మాణాలు,ఆడపిల్లకు ఆస్తిలో సమానహక్కులాంటి ప్రజారంజకమైన పరిపాలన అందించి పేదల గుండెల్లో తెలుగుదేశం నిలిచిందన్నారు. ఈ కార్యక్రమంలో గరిడేపల్లి మండల కన్వీనర్ కీసరి నాగయ్య ముదిరాజ్, బిసిసెల్ రాష్ట్ర నాయకులు గుండు వెంకటేశ్వర్లుగౌడ్, మామిడి వెంకన్నగౌడ్, మాచర్ల రవి, మర్రి రాములు, ఎల్లావుల ఉపేందర్, ఎస్‌కె.రంజాన్, రామచంద్రరావు, వెంకటేశ్వర్లు, బుర్ర కోటయ ్య, బాణోతు వీరయ్య, పాండునాయక్, నాగయ్యనాయక్, నరసింహ, అంజయ్య, మల్లమ్మ తదితరులు పాల్గొన్నారు.

## 100 పడకల హాస్పిటల్ పనులను పరిశీలించిన ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య

*నకిరేకల్, మార్చి 9, ప్రభాతవార్త :*



నకిరేకల్ పట్టణంలో రూ. 32కోట్లతో నిర్మిస్తున్న 100పడకల హాస్పిటల్ పనులను ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య గురువారం పరిశీలించారు. పనుల్లో నాణ్యత లోపించకుండా పనులు చేయాలని నిర్దేశిత గడువు లోపు హాస్పిటల్ పనులు పూర్తవ్వాలని సంబంధిత కాంట్రాక్టర్‌ను ఆదేశించారు. అనంతరం పట్టణంలో జరుగుతున్న రోడ్డు విస్తరణ పనులలో భాగంగా డ్రైనేజీ పనులను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో నకిరేకల్ మున్సిపల్ చైర్మన్ రాచకొండ శ్రీనివాస్ గౌడ్, కౌన్సిలర్లు వెంకన్న నాయక్, బిక్షం రెడ్డి, మురారిశెట్టి ఉమారాణి కృష్ణమూర్తి, లక్ష్మీనారాయణ గౌడ్, సదానందం నడికుడి వెంకటేశ్వర్లు, రాచకొండ శ్రవణ్, రాజు, రాచకొండ వెంకటేశ్వర్లు, గుర్రం గణేష్ తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా హ్యాండ్ బాల్ జట్టుకు జెర్సీలను అందించిన నకిరేకల్ యంపిపి బచ్చుపల్లి శ్రీదేవిగంగాధర్‌రావు

*నకిరేకల్, మార్చి 9, ప్రభాతవార్త :*



మంగళపల్లి హైస్కూల్‌లో 8రోజుల శిక్షణ అనంతరం ఈనెల 10వ తేది నుండి నిజామాబాద్‌లో జరగబోయే రాష్ట్ర స్థాయి జూనియర్ బాలుర హ్యాండ్‌బాల్ పోటీలలో పాల్గొనే నల్లగొండ జిల్లా జట్టుకు తన మామగారు బచ్చుపల్లి రామలింగరావు చేతుల మీదుగా క్రీడాకారులకు జెర్సీలను అందజేశారు. అనంతరం ఎంపిపి మాట్లాడుతూ పిఈటి పుల్లయ్య పట్టుదలకి అభినందనలు అని రాష్ట్రస్థాయిలో నల్లగొండ జిల్లా పేరు నిలబెట్టాలని క్రీడాకారులను సూచించారు. ఈకార్యక్రమంలో గ్రామ ఉపసర్పంచ్ శ్రీను, పాఠశాల ప్రధానోపాధ్యాయులు సత్యనారాయణ, పాఠశాల ఉపాధ్యాయ బృందం మరియు బిజిఆర్ సైన్యం ప్రతినిధులు పాల్గొన్నారు.

## కేసిఆర్ కుటుంబ పాలన నిరోధించుటకే తెలంగాణ బచావో సదస్సు

*నల్లగొండ అర్బన్, మార్చి 9, ప్రభాతవార్త :*

తెలంగాణ ఉద్యమ పార్టీ అని తెలంగాణ ప్రజలు రెండు దఫాలుగా బిఆర్‌ఎస్‌ను గెలిపిస్తే చివరికి బంగారు తెలంగాణ అని చెప్పి దోపిడి తెలంగాణగా మార్చిన కేసిఆర్ కుటుంబ దోపిడిని నిరోధించుటకే ప్రొఫెసర్ కోదండరాం సార్ ఆధ్వర్యంలో తెలంగాణ బచావో సదస్సు తేది 10/03/2023న హైదరాబాద్‌లో ఎస్టీ ఫంక్షన్‌హాల్ బాగ్‌లింగంపల్లిలో తెలంగాణ బచావో సదస్సు నిర్వహించడం జరుగుతుంది. ఈ సదస్సుకు దాదాపు 30 మంది ఉద్యమ సంఘాల ప్రతినిధులు, మందకృష్ణ, మాదిగ, ప్రొఫెసర్ హరగోపాల్, మాజి ఐఏఎస్ ఆఫీసర్ ఆకునూరి మురళి, అందెశ్రీ, విమలక్క, గద్దర్, తదితరులు హాజరవుతున్నారు. కావున నల్లగొండ జిల్లాలోని ప్రజా సంఘాల ప్రతినిధులు తెలంగాన ఉద్యమకారులు విద్యార్థులు కార్మిక కర్షకులు ప్రజాస్వామ్యవాదులందరూ స్వేచ్ఛాంధంగ పాల్గొని ఈ నియంతృత్వ కేసిఆర్ ప్రభుత్వాన్ని దించుటకై ఐక్యమవుటకు కలిసి రావాలసిందిగా కోరుతున్నాము.

## ఎన్‌సిడి కిట్ల పంపిణి

*గుర్రంపోడ్, మార్చి9, ప్రభాతవార్త:*

గుర్రంపోడ్ మండల పరిధిలో గల పాశంవారిగూడెంలో ఎన్‌సిడి కిట్లను పాశం అలివేలమ్మ మరియు బిఆర్‌ఎస్ రాష్ట్ర నాయకులు పాశం గోపాల్ రెడ్డి ఆశవర్కర్ పాశం శ్రీలత చేతుల మీదుగా బిపి, షుగర్ ఉన్న పేషంట్లకు కిట్లు ఇవ్వడం జరిగింది. ఈకార్యక్రమంలో సెక్రటరీ నవత, గ్రామ సిబ్బంది, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

# చెరువు ఎండుతోంది.. పొలాల గొంతు ఎండుతోంది..

**- ఆయకట్టు ప్రశ్నార్థకమే**

**- అడుగంటుతున్న భూగర్భ జలాలు**

**- ఎండిపోతున్న బోర్లు, పట్టించుకోని అధికారులు, ప్రజాప్రతినిధులు**





మఠంపల్లి మార్చి 9 ప్రభాతవార్త

మఠంపల్లి మండలకేంద్రంలో గ్రామానికి సమీపంలో ఉన్న తీగలచెరువు కింద వరిపంట సాగు చేస్తున్న రైతులకుప్రతి సంవత్సరం సాగునీటి కష్టాలు తప్పడం లేదు. పంట చేతికి వచ్చే సమయానికి చెరువులో నీళ్ల లేక పంటలు ఎండి రైతులు అనేక ఇబ్బందులు పడటం పరిపాటిగా మారిపోయింది. అరకొర దిగుబడితో రైతులుఅప్పుల పా లవుతున్నా అధికారులకు, ప్రజాప్రతినిధులు ఏమీ పట్టనట్లు వ్యవహరిస్తున్నారు. నాగార్జునసాగర్ ఆయకట్టుకు చివరి ప్రాంతంగా ఉన్న మఠంపల్లి గ్రామానికి వర్షాభావం ద్వారా చెరువులు నిండటం తప్ప సాగర్ నీటితో చెరువు నింపేందుకు శాశ్వత పరిష్కారం లేకపోవడంతో ప్రతి సంవత్సరం సాగర్ ఆయకట్టు రైతులు అనేక ఇబ్బందులు పడుతునా న్నరు. రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న చెరువులు జలకళను సంతరించుకుంటే ఇక్కడ మాత్రం రైతులు పంటను కాపాడుకునేందుకు పెద్ద యుద్ధమే చేయవలసి వస్తుంది. 120 ఎకరాల ఆయకట్టు కలిగిన తీగలచెరువు 101 ఎకరం విస్తీర్ణంలో ఉంటుంది. ఈ చెరువు కింద రైతులు ప్రతి ఏటా వరిపంటను సాగు చేస్తారు. వరా ్షకాలం వర్షాలతో చెరువులోకి నీళ్లు చేరి పంట పండినప్పటికీ యాసంగి పంట చేతికొచ్చే సమయానికి చెరువులో నీళ్లు ఎండిపోయి రైతులకు సాగునీటి కష్టాలు మొదలవుతాయి. పంటను దక్కించుకునేందుకు అనేక కష్టాలుపడాల్సి వస్తుంది. బోర్ల కింద పంటను సాగు చేసేవారికి కూడా ఇదే దుస్థితి చెరువులో నీళ్లు ఉంటేనే భూగర్భజలాలు ఉండి బోర్లలో నీళ్లు ఉంటా యి. చెరువు ఎండిపోతే భూగర్భజలాలు అడుగంటి బోర్లు సైతం ఎండిపోతుంటాయి. మఠంపల్లితోపాటు పక క్కనే ఉన న్న తీగలచెరువుతండా రైతులకు కూడా ఇవే కష్టాలు. ప్రస్తుతం చెరువులో నీళ్లు లేకపోవడంతో చెరువులో ఉన్న కొద్దిపాటి నీళ్లను మోటార్ల ద్వారా పొలాలకు అందిస్తున్నారు. చెరువు ఆయకట్టుకు చివరగా ఉన్న పొలాలు నీళ్లులేక నెర్రలు బారుతున్నాయి. ప్రతిసారీ ఎలక్షన్లు వచ్చినపుడు సాగర్ నీటితో చెరువులు నింపేందుకు శాశ్వత పరిష్కారం ఏర్పాటు చేస్తామని చెపుతున్న నాయకుల మాటలు నీటి మూటలుగా మిగులుతున్నాయి. చెరువు ఎండి రైతులు ఇ న్ని ఇబ్బందులకు గురవుతున్నా అధికారులు, ప్రజాప్రతినిధులు ఏమీ పట్టనట్లు వ్యవహరిస్తున్న తీరు రైతులకు ఆ గ్రహం తెప్పిస్తోంది. అధికారులు వెంటనే స్పందించి పంటలను కాపాడాలని రైతులు కోరుతున్నారు.

**సాగర్ నీటితో చెరువును నింపేందుకు ఫీడర్ ఛానల్ ఏర్పాటు చేయాలి..**

**- రైతు, తుమ్మ ప్రభాకర్‌రెడ్డి**



గత 15 సంవత్సరాలుగా ప్రతి సంవత్సరం తీగలచెరువు ఆయకట్టు కింద వరిపంట సాగు చేస్తున్న రైతులకు సాగు నీటి కష్టాలు తప్పడంలేదు. పంట చేతికొచ్చే సమయానికి ఎండిపోయి పెట్టుబడులు రాక ఆర్థికంగా అనేక ఇబ్బందులు పడుతున్నాం. చెరువులు నింపేందుకు శాశ్వత పరిష్కారం ఏర్పాటు చేయాలని అధికారులకు, ప్రజాప్రతినిధులకు ఎన్నిసార్లు విన్నవించుకున్నా ఫలితం లేకుండా పోయింది. ఇప్పటికైనా అధికారులు చెరువు నింపేందుకు ఫీడర్ ఛానల్ ఏర్పాటు చేసి రైతులకు సాగు నీటి కష్టాలు తీర్చాలి.

**రెండు ఎకరాలలో పంట పూర్తిగా ఎండిపోయింది.**

**- వేముల సైదులు, రైతు**

తీగలచెరువు ఆయకట్టు కింద నాలుగు ఎకరాలు వరిపంట సాగు చేస్తున్నాను. తీగలచెరువు ఎండిపోవడంతో నీళ్లులేక రెండు ఎకరాల పంట పూర్తిగా ఎండిపోయింది. ప్రతి సంవత్సరం పంటసాగు చేయడం, చెరువులో నీళ్లు ఎండిపోయి పంట పోవడం ఆనవాయితీగా మారింది. దీంతో పెట్టుబడులు రాక రైతులం అప్పులపాలవుతున్నాం. అధికారులు వెంటనే స్పందించి చెరువును సాగర్ నీటితో నింపి పంటలను రక్షించాలి.

# వ్యవసాయ మోటార్ల దొంగల అరెస్ట్

**- రూ.1.10 లక్షల విలువగల 5 విద్యుత్ మోటార్ల స్వాధీనం**

నేరేడుచర్లటౌన్ మార్చి 9 ప్రభాతవార్త

జల్సాలకు బానిసై రైతులు కాలువలలో, బావులలో, చెరువులలో సాగు నీరు అందించడం కోసం ఏరా ్పటు చేసుకున న్న వ్యవసాయ విద్యుత్ మోటార్లను దొంగతనం చేస్తున్న ముగ్గురిని అరెస్ట్ చేసి రూ.1.10 లక్షల విలువ గల 5మోటార్లను స్వాధీనం చేసుకున్నట్లు నేరేడుచర్ల ఎస్ఐ నవీన్‌కుమార్ గురువారం తెలిపారు. ఎస్ఐ తెలిపిన వివరాల ప్రకారం నేరేడుచర్ల మున్సిపాల్టీకి చెందిన గోలి సైదులు, పోరెడ్డి నాగేందర్‌రెడ్డి, షేక్ మదార్‌లు వ్యసనాలకు బా నిసై డబ్బుల కోసం వ్యవసాయ మోటార్ల దొంగతనాన్ని వ్యాపకం చేస్తున్నారని, నేరేడుచర్లలో 3, జానల్‌దిన్నలో 1, మిరా ్యలగూడ మండలం యాదగిరిపల్లిలో 1,విద్యుత్ మోటార్లను దొంగిలించినట్లు వీటిలో 7.5 హెచ్‌పి ఒకటి, 5 హెచ్‌పి మూడు మోటార్ల దొంగతనాలకు పాల్పడి గురువారం ఉదయం పాత ఇనుము కొట్టుకు అమ్మడానికి తీసుకు వెళుతుండగా అనుమానం వచ్చి పోలీస్‌సిబ్బంది పట్టుకున్నట్లు తెలిపారు. దొంగతనానికి ఉపయోగిస్తున్న టి ఎస్ 05ఈజె 4423 నెంబర్‌గల గ్లామర్ మోటార్‌సైకిల్, కటింగ్‌ప్లేయర్, యాక్స్‌బ్లేడ్‌తోపాటు దొంగిలించిన మోటార్లను స్వాధీనం చేసుకొని అరెస్ట్ చేసి రిమాండ్‌కు పంపినట్లు ఎస్ఐ తెలిపారు. ఈ మోటార్ల స్వాధీనంలో కీలక పాత్ర పోషించిన పోలీస్ సిబ్బంది నటరాజ్, ఏడుకొండలను ఎస్ఐ అభినందించారు.



# వివక్షత లేని సమాజం కావాలి

హుజూర్‌నగర్ మార్చి 9 ప్రభాతవార్త

వివక్షత లేని సమాజం కావాలని దళిత హక్కుల పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షులు కె.యేసురత్నం అన్నారు. గురువారం సిపిఐ కార్యాలయంలో దళిత హక్కుల పోరాట సమితి ప్రథమ మహాసభల పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర ్భంగా ఆయన మాట్లాడుతూ ఈనెల 11న హైద్రాబాద్ ఉస్మానియా యూనివర్సిటిలో జరిగే మహాసభను విజయవంతం చేయాలని కోరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అణిచివేత, అంటరానితనం, వివక్షత, దోపిడి కింద నలిగిపోతున్న అట్టడుగు వర్గాలైన శ్రామిక కులాల అభ్యున్నతి కోసం డిహెచ్‌పిఎస్ కృషి చేసు ్తందన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రదాన కార్యదర్శి రెమిడాల రాజు, పట్టణ అధ్యక్షురాలు కుడితొట్టి సత్యావతి,రాష్ట్ర కౌలు రైతుల సంఘం ప్రధాన కార్యదర్శి కొప్పోజు సూర్యనారాయణ, సిపిఐ పట్టణ కార్యదర్శి గుండు వెంకటేశ్వర్లు, బొడ్డు సాలమ ్మ, నాగమ్మ, తిరుపతమ్మ, స్వామి, అన్నమ్మ, ప్రకాశ్, జాషువా, ధర్మేంద్ర, నాగరాజు పాల్గొనా న్నరు.

# మున్సిపల్ కార్యాలయం ఎదుట ధర్నా

హుజూర్‌నగర్ మార్చి 9 ప్రభాతవార్త



పట్టణంలోని సిఐటియు కారా ్యలయం ఆస్తిని కాపాడాలని డిమాండ్ చేస్తూ బాధ్యులైన సిబ్బందిపై చర్య తీసుకోవాలని కోరుతూ గురువారం పట్టణ సిపిఎం, సిఐటియు, ఏఐకెఎస్, వ్యవసాయ కార్మికసంఘం ఆధ్వర్యంలో స్థానికమున్సిపల్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సిఐటియు ఆస్తిని అక్రమంగా రిజిస్ట్రేషన్ చేయించుకున్న వ్యక్తులపై, సహకరించిన సిబ్బందిపై చర్యలు తీసుకోవాలని, రిజిస్ట్రేషన్ రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి వర్గసభ్యులు, పట్టణ కార్యదర్శి నాగారపు పాండు, సిపిఎం పార్టీ సీనియర్ నాయకులు పులిచింతల వెంకటరెడ్డి , కౌన్సిలర్ ఇంద్రియాల త్రివేణి, జిల్లా కమిటి సభ్యులు పల్లె వెంకటరెడ్డి, దుగ్గి బ్రహ్మం, వట్టెపు సైదులు, పోసనబోయిన హుస్సేన్, శీలం శ్రీను,ఎలక సోమయ ్యగౌడ్, తుమ్మకొమ్మ యోనా, మురళి, వెంకటనారాయణ, పిట్టల నాగేశ్వరరావు, శీలం సాంబయ్య,చింతకుంట్ల వీరయ్య, వీరస్వామి, వీరబాబు పిన్నపురెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా స్వపరిపాలన దినోత్సవం

గరిడేపల్లి మార్చి 9 ప్రభాతవార్త



జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల గరిడేపల్లి నందు స్వపరిపాలన దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించబడ్డాయి. ఈ కార్యక్రమంలో విద్యార్థినీ విద్యార్థులు ఉపాధ్యాయినీ ఉపాధ్యాయలుగా, అధికారులుగా, రాజకీయ నాయకులుగా చక్కని వేషదారణలలో అలరించారు. ప్రధానోపాధా ్యయులు సత్యనారాయణరెడ్డి మాట్లాడుతూ ప్రతి సంవత్సరం ఈ కార ్యక్రమాన్ని నిర్వహించుకోవడం జరుగుతుందన్నారు. విద్యార్థులలో సృజనాత్మకశక్తి వెలికి తీయబడుతుందని, సమాజంలోని అన్ని రకాల హోదాలలో సాదక బాధకాలు అవగతం అవుతాయని, విద్యార్థులకు అన్ని రంగాల పట్ల అన్ని పదవుల పట్ల సద్భావం ఏర్పడుతుందన్నారు.

# ఆకట్టుకున్న సతీష్ మహిళ డప్పు కళాబృందం

గరిడేపల్లి మార్చి 9 ప్రభాతవార్త

తెలంగాణ రాష్ట్ర ప్రభుత ్వం అంతర్జాతీయ మహిళ దినోత్సవం సందర్భంగా కాకతీయ యూనివర్సిటీ వరంగల్‌లోఏర్పాటు చేసిన సాంస్కృతిక కార్య క్రమంలో తెలంగాణ బాషా సాంస్కృతికశాఖ సౌజన్యంతో తెలంగాణ భాషా సాంస్కృతిక డైరెక్టర్ సంచాలకులు డాక్టర్ మామిడి హరికృష్ణ సహకారంతో అందె మ్యూజిక్ అకాడమీ చైర్మన్ అందె భాస ్కర్ సారథ్యంలో గరిడేపల్లి మండలంకు చెందిన సతీష్ మహిళ డప్పు వాయిద్య కళాబృందం మైమరపించే విధంగా డప్పులు నిప్పుల వాన కురిపించారు. సతీష్ డప్పు కళాబృందం ప్రదర్శన నైపుణ్యాన్ని రాష్ట్ర మంత్రి శ్రీమతి సత్యవతి రాఠోడ్ అభినందించారు. ఈ కార్య క్రమంలో టీం లీడర్, డప్పు కళాకారులు అమరవరపు సతీష్, అజిత, రేణుక, కల్పన, నాగలక్ష్మి, అనిత, జ్యోతి, లావణ్య, సుజాత, స్వరూప, జ్యోతి, నాగమణి, సంధ్య, అనూరాధ, లలిత, వీరబాబు తదితరులు పాల్గొన్నారు.



# మార్కెట్ పాలక మండలి రైతులకు మెరుగైన సేవలు అందించాలిః

*హాలియా, ప్రభాతవార్త. మార్చి 9ః*

హాలియా మార్కెట్ నూతన పాలక మండలి రైతులకు మెరుగైన సేవలను అందించాలని ఎమ్మెల్యే నోముల భగత్ సూచించారు. గురువారం మార్కెట్ కర్యాలయంలో నిర్వహించిన మాలియా మార్కెట్ కమిటీ మొదటి సమావేశానికి ముఖ్య అతిధిగా హాజరై మాట్లాడుతూ నూతనంగా బాధ్యతలు స్వీకరించిన పాలక మండలి రైతులను, వ్యాపారులను సమన్వయం చేస్తూ రైతులకు గిట్టుబాటు ధర అందించేందుకు కృషి చేయాలన్నారు. మార్కెట్ అభివృద్ధికి కృషి చేస్తానని కవాల్సి న సౌకర్యాల కోసం ప్రతిపాదనలు తయారు చేయాలన్నారు. ఈసందర్భంగా మార్కెట్ చైర్మన్ జవ్వాజి వెంకటేశ్వర్లు అధ్వర్యంలో పాలక మండలి ఎమ్మెల్యే భగత్‌ను ఘనంగా సన్మానించారు. మార్కెట్‌కు సంబంధించిన అధాయ వ్యవయాలను పరిశీలించి అభివృదిక్ష పనులపై చర్చించారు. కార్యక్రమంలో చైర్మన్ జవ్వాజి వెంకటేశ్వర్లు, మున్సిపాలిటీ చైర్‌పర్సన్ వెంపటి పార్వతమ్మశంకరయ్య,



పీఏసీఎస్ చైర్మన్ గుంటుక వెంకట్‌రెడ్డి, వైస్ చైర్మన్ రామలింగయ్య, డైరెక్టర్లు సురభి రాంబాబు, పొదిల శ్రీనివాస్, పోషం శ్రీనివాస్‌గౌడ్, రాజేష్‌నాయక్, చిట్టిపోలు వెంకటేశ్వర్లు, ముప్పారపు శేఖర్, సెక్రటరీ శ్రీనాధరాజు తదితరులు పాల్గొన్నారు.

# క్రీడాకారులు క్రీడా స్ఫూర్తితో మెలగాలిః ఎమ్మెల్సీ ఎంసీ కోటిరెడ్డి

*హాలియా, ప్రభాతవార్త. మార్చి 9ః*

క్రీడాకారులు అటలో క్రీడాస్ఫూర్తి ప్రదర్శించాలని, క్రీడల్లో గెలుపు ఓటములు సహజమని ఎమ్మెల్సీ ఎంసీ కోటిరెడ్డి అన్నారు. గురువారం హాలియా మినీ స్టేడియంలో కేసీఆర్ జన్మదినాన్ని పురస్కరించుకొని సీకే యూత్ అధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఉమ్మడి జిల్లా క్రికెట్ టోర్నమెంట్ బహుమతి ప్రధానోత్సవంలో పాల్గొని మాట్లాడుతూ క్రీడాకారులు విజయవం సాధించేందుకు ఏవిధంగా లక్ష్యంతో పని చేస్తారో దానిని జీవితాన్ని కూడా అనవాయించుకొని ముందుకు సాగాలన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం క్రీడలకు ఎంతో ప్రాముఖ్యత ఇస్తూ గ్రామాల్లో కూడా క్రీడా మైనదానాలను ఏర్పాటు చేసినట్లు గుర్తు చేశారు. ఈపోటీల్లో మొదటి బహుమతి కామారెడ్డిగూడెం నల్లగొండ, రెండవ బహుమతి సీకే యూత్, 3వ బహుమతి ఎమ్‌సీఆర్ యువసేన బోయగూడెం, నాల్గవ బహుమతి కామారెడ్డిగూడెం, ఐదవ బహుమతి పంగవానికుంట, అరవ బహుమతి గాయత్రి ట్రావెల్స్ బంకాపురం గెలుపొందాయి. వీరికి మెమెంటో, షీల్డ్‌లను ప్రధానం చేశారు. కార్యక్రమంలో సీకే యూత్ గౌరవ అధ్యక్షులు మలిగిరెడ్డి



లింగారెడ్డి, జెడ్పీ వైస్ చైర్మన్ ఇరిగి పెద్దులు, బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు కెవీ రామారావు, మన్నెం రంజిత్‌యాదవ్, జెడ్పీటీసీ సూర్యబాష్యానాయక్, ఎంపీపీ భగవాన్‌నాయక్, ఎంపీటీసీల ఫోరం అధ్యక్షులు రావుల రాంబాబుయాదవ్, వద్దిరెడ్డి శ్రీనివాస్‌రెడ్డి, సీకే యూత్ సభ్యులు బండి రమేష్, ఎల్లయ్య, మల్లేష్, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

# మహిళా అభ్యున్నతికి ప్రభుత్వ కృషి

## ఎమ్మెల్యే పైళ్ల శేఖర్‌రెడ్డి

*బీబీనగర్, మార్చి 9 ప్రభాతవార్త*

రాష్ట్ర వ్యాప్తంగా మహిళల అభ్యున్నతికి ప్రభుత్వం ఎల్లవేళలా కృషి చేస్తుందని భువనగిరి ఎమ్మెల్యే పైళ్ల శేఖర్‌రెడ్డి అన్నారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని గురువారం బీబీనగర్ మండలం నెమరుగొమ్ముల గ్రామంలోని వీఎల్ఎన్ గార్డెన్స్‌లో ఎంపిపి యర్కల సుధాకర్‌గౌడ్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన ముఖ్య అతిధిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహిళ కేవలం కుటుంభంలోనే కాదు సమాజంలో కూడా అన్ని రకాలుగా వివిధ స్థాయిల్లో తన పాత్ర పోషిస్తుందన్నారు. గత ప్రభుత్వాల్లో మహిళలు అనుకున్న పురోగతి సాధించలేదని, ఈ విషయాన్ని సిఎం కేసిఆర్ గుర్తించి అన్ని రంగల్లో మహిళలకు సముచిత గౌరవం లభించేలా పదవులను





కేటాయించడం జరిగిందన్నారు. మహిళల రక్షణ, పోషణ కోసం అత్యధిక ప్రాధాన్యత ఇవ్వడం జరుగుతుందన్నారు. మహిళల సంక్షేమం కోసం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ఈ సందర్భంగా వివరించారు. ఈ సందర్భంగా ప్రపంచ వ్యాపతంగా ఎన్నో ఎత్తైన శిఖరాలను అధిరోహించిన పడమటి అన్వితరెడ్డిని శాలువాతో సన్మానించి అభినందించారు. ఎంపిపి యర్కల సుధాకర్‌గౌడ్ మాట్లాడుతూ మహిళలు సాధించలేనిది అంటూ ఏది లేదని, మహిళలు అన్ని రంగాల్లో అగ్రభాగంలో నిలబడాలన్నారు. కటుంబ బాద్యతల్లో మహిళల పాత్ర కీలకమన్నారు. తెలంగాణ ప్రభుత్వం వచ్చాక మహిళల అభివృద్ధికి అధిక ప్రాధాన్యత ఇస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో పర్వత అదిరోహకురాలు అన్వితరెడ్డి, ఎంపిడిఓ శ్రీవాణి, ఎంఇఓ నాగవర్ధన్‌రెడ్డి, వివిధ గ్రామాల సర్పంచులు, ఎంపిటిసిలు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# బొడ్డు కవితకు నిత్యవసర సరుకుల అందజేత

*చౌటుప్పల్, మార్చి 9 ప్రభాతవార్త*

చౌటుప్పల్ మున్సిపాలిటీలోని తంగడపల్లిలో తల్లిదండ్రులు లేని, నిరుపేద కుటుంబానికి చెందిన బొడ్డు కవితకు ఆ గ్రామ మాజీ సర్పంచు ముటుకుల్లోజు దయాకరాచారి సహకారంతో కెవిఎస్ ఫౌండేషన్ చైర్మన్ కొండమడుగు శ్రావణ్‌కుమార్ ఆద్వర్యంలో గురూవరం 25 కిలోల బియ్యం, నిత్యవసర సరుకులు, కూరగాయలు, పండ్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా దయాకరాచారి మాట్లాడుతూ కవిత దీన స్ధితిని స్థానిక ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి దృష్టికి తీసుకెళ్లి మరింత సహాయం అందించేలా కృషి చేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో జిట్టా కృష్ణ, కొయ్యడ లింగస్వామి, ఎండి.అస్లాంఖాన్, రాగీరి సత్యనారాయణ, సిలువేరు శేఖర్,



గోపాల్‌రెడ్డి, మిద్దల వీరేశం, చిలువేరు శివ, జిట్టా వెంకటేశం, పందుల మహేష్, ఉదయ్ తదితరులున్నారు.

# ఇంటింటా టీడీపీ పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమం

*హాలియా, ప్రభాతవార్త. మార్చి 9ః*



తెలంగాణ తెలుగుదేశం పార్టీ ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న ఇంటింటికి తెలుగుదేశం పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని అనుముల మండలం కొత్తపల్లి గ్రామంలో బుధవారం గ్రామ శాఖ అధ్యక్షులు కనకరాజు శ్రీనివాస్ అధ్వర్యంలో నిర్వహించారు. ఈసందర్భంగా నాగార్జునసాగర్ నియోజకవర్గ ఇన్‌చార్జ్ మువ్వా అరున్‌కుమార్ మాట్లాడుతూ గతంలో టీడీపీ పార్టీ చేసిన అభివృద్ధి గురించి ప్రజలకు వివరిస్తూ పార్టీ సభ్యత్వాలను నమోదు చేశారు. కార్యక్రమంలో అనుముల మండల పార్టీ కన్వీనర్ ఉడుతూరి నర్సింహారెడ్డి, నిడమనూరు మండల అధ్యక్షులు మందా తిరుపతయ్య, నాయకులు వేముల రామస్వామి, మట్టపల్లి ముత్తారెడ్డి, ముజ్జా రవి, పూల వెంకటయ్య, ఊరా శ్రీను, ఊరా శోభా, గడ్డమీది చంద్రయ్య, గార్లపాటి జయమ్మ, బూడిద రాములమ్మ, గడ్డమీది గంగులమ్మ తదితరులు పాల్గొన్నారు.

# వినియోగదారులకు అందుబాటులో బ్యాంకు సేవలు

*హాలియా, ప్రభాతవార్త. మార్చి 9ః*



గ్రామీణ ప్రాంతాల్లో వినియో.గదారులకు మెరుగైన బ్యాంకు సేవలను అందించేందుకు ఏపీజీవీబీ మినీ బ్యాంకు ఏర్పాటు చేశామని మేనేజర్ దేవులానాయక్ అన్నారు. గురువారం అనుముల మండలంలోని పేరూరు గ్రామంలో మినీ బ్యాంకును ప్రారంభించి మాట్లాడుతూ అన్ని రకాల బ్యాంకు సేవలు వినియోగదారులకు పొందుపు, సంఘాలకు అందుబాటులో ఉంటాయని ప్రజలు వీటిని సద్వినియోగం చేసూకవాలని కోరారు. ఈసందర్భంగా బ్యాంకు మిత్ర ఏజెంటుగా అర్కపల్లి శ్రీకాంత్‌ను నియమించారు. కార్యక్రమంలో స్టేట్ ఇన్‌చార్జ్ పవన్‌కుమార్; జోనల్ మేనేజర్ రమేష్, ఫీల్డ్ అఫీసర్ శివప్రసాద్, అర్కపల్లి అంజనేయులు, సర్పంచ్ సుధారాణినాగరాజు, శ్రీరాములు, జానీపాషా, సోమయ్య, కొండూరు శోభన్‌బాబు తదితరులు పాల్గొన్నారు

# లయన్స్ క్లబ్ ఆఫ్ చౌటుప్పల్ ఆద్వర్యంలో చలివేంద్రం

*చౌటుప్పల్, మార్చి 9 ప్రభాతవార్త*



వేసవిలో ప్రజల, ప్రయాణికుల దాహార్తిని తీర్చడం కోసం చలివేంద్రాన్ని ఏర్పాటు చేయడం అభినందనీయమని మున్సిపల్ చైర్మన్ వెన్‌రెడ్డి రాజు అన్నారు. స్థానిక చిన్నకొండూరు రోడ్డులో గల కొండా లక్ష్మణ్ బాపూజీ విగ్రహం వద్ద లయన్స్ క్లబ్ ఆఫ్ చౌటుప్పల్ సేవా ఆద్వర్యంలో నాంపల్లి రమేష్‌గుప్తా సహకారంతో ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని గురువారం ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా నిర్వాహకులను, దాతలను ఆయన అభినందించారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ ప్రతినిధులు దాచెపల్లి ప్రకాష్‌గుప్తా, గోశిక కరుణాకర్, కాసుల వెంకటేశం, కటకం ప్రశాంత్, నాంపల్లి రమేష్, వేముల నర్సింహా, సూరోజు సత్యనారాయణ, గోవర్ధన్, మంగయ్య, దాచెపల్లి శ్రీనివాస్‌గుప్తా, వనం రాజు, అనిల్ తదితరులున్నారు.

# ఊస తిరుగుడుకు మందు కొడితే ఉన్న పంట నాశనం

**-నకిలీ పురుగుల మందు వాడకంతో పంట నష్టం**

**-నష్టం పరిహారం అందించి రైతును ఆదుకోవాలి**

**-సిపిఎం మండల కార్యదర్శి రొండి శ్రీనివాస్**

*మాడ్గులపల్లి, మార్చి9 ప్రభాతవార్త:*

ఆరుగాలం శ్రమించి వ్యయ ప్రయసలు పడి రైతు సాగు చేసిన వరిపంటకు వ్యాపించిన ఊస తిరుగుడు రోగనివారణకు మందుకొని కొడితే ఉన్నపంట పొలం కాస్తా ఎర్రబారి ఎండిపోవడంతో కొండ నాలుకకు మందు పెడితే ఉన్న నాలుక ఊడి పోయిందన్న చందంగా రైతు పరిస్థితి మారిపోయిందని మాడ్గులపల్లి మండలం సిపిఎం కార్యదర్శి రొండి శ్రీనివాస్ అన్నారు. మాడ్గులపల్లి మండలం చిరుమర్తి గ్రామానికి చెందిన ఉరుకొండ శ్రీను అనే రైతు సాగు చేసిన రెండు ఎకరాల వరిపంటకు ఊస తెగులు వైరస్ సోకడంతో చిరుమర్తి గ్రామంలోని వెంకటేశ్వర ఫెర్టిలైజర్, పెస్టిసైడ్స్, సీడ్స్, దుకాణంలో ఊస తెగులు వైరస్ నివారణకు మందును కొనుగోలు చేసి వరిపంటపై పిచికారి చేయడం జరిగింది. మందును వరిపంటపై పిచికారి చేసిన ఐదు గంటలకు ఉన్న వరిపొలం మొత్తం ఎర్రబారి నాశనం కావడంతో రైతు అయోమయంలో పడి సదరు ఫెర్టిలైజర్, పెస్టిసైడ్స్, సీడ్స్, దుకాణ యాజమానికి విషయం తెలియజేయగా నేనేమీ చేసేదని చేతులెత్తయడంతో ఆరుగాలం కష్టపడి సాగుచేసిన పంటపొలం నకిలీ మందు కారణంగా అయిదు గంటల్లోనే నాశనమవడంతో పూటగడవని పరిస్థితి ఏర్పడిందని



ఆవేదన చెందుతున్నదన్నారు. నకిలీ పురుగుల మందు పిచికారీ చేయడంతో ఎర్రబారి నష్టం జరిగిన వరి పంటను స్థానిక గ్రామపంచాయతీ సర్పంచ్ నాంపల్లి శ్రీశైలం తదితరులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పొలానికి సోకిన వైరస్ నివారణకు మందు కొనుగోలు చేయగా నకిలీ మందులు అంటగట్టిన ఫెర్టిలైజర్ దుకాణం కారణంగా ఎకరానికి 30వేల పెట్టుబడి పెట్టి తీర చేతికొచ్చే సమయానికి నష్ట వాటిల్లడంతో రెండు లక్షల వరకు నష్టం జరిగిందన్నారు. రైతుకు జరిగిన నష్టాన్ని ఫర్టిలైజర్ దుకాణం యాజమాని, కంపెనీ భర్తీ చేయాలని సీపీఎం పార్టీ పక్షాన డిమాండ్ చేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో రైతు ఊరుగొండ శ్రీను, తండు రాములు, ఎండి ముంతాజ్, ఎల్లమ్మ తదితరులు పాల్గొన్నారు.

# రుణాలు సకాలంలో చెల్లించాలి

*మిర్యాలగూడ క్రైం, మార్చి 9 ప్రభాతవార్త*

స్వయం సహాయక సంఘాలు స్వయం ఉపాధి కొరకు తీసుకున్న రుణాలను సకాలంలో చెల్లించాలని జిల్లా లీడ్ బ్యాంక్ మేనేజర్ శ్రామిక్ అన్నారు. గురువారం స్థానిక మండల పరిషత్ కార్యాలయ సమావేశమందిరంలో ఏర్పాటు చేసిన సంయుక్త బ్యాంకర్ల అధికారుల సమావేశంలో అయన మాట్లాడుతూ మిర్యాలగూడ నియోజకవర్గంలోని వివిధ మండలాలతో పాటు పట్టణంలోని మెప్మా పరిధిలో బ్యాంక్ లీంకేజి, స్త్రీనిధి రుణాలు పొందిన స్వయం సహాయక సంఘాల సభ్యులు తాము పొందిన రుణాలను సద్వినియోగం చేసుకొని వడ్డీరాయితీలు పొందాలన్నారు. 2022-23 అర్థిక సంవత్సరానికి రూ.కోటల్ల రుణ లక్ష్యాన్ని నిర్దేశించగా ప్రస్తుతం రూ.కోటుల్ల వివిధ బ్యాంక్ ద్వారా సంఘాలకు అందజేసినట్లు తెలిపారు. రుణాల రికవరీలో అలసత్వం వహించవద్దని, వసూళ్లపై సభ్యులకు అవగాహన కల్పించి సకాలంలో చెల్లిస్తే కలిగే ప్రయోజనాలను సంబంధిత అధికారులు తెలియజేయాలన్నారు. క్రమం తప్పకుండా సంఘాలకు నెలవారి సమావేశాలను ఏర్పాటు చేసి రుణాల వసూళ్లకు ప్రత్యేక కార్యాచరణ రూపొందించాలన్నారు. జిల్లాలో నిర్దేశించిన లక్ష్యాల్లో ఇప్పటి వరకు



80శాతం మాత్రమే పూర్తి అయిందని, మిగిలిన 20శాతం ఈనెలాఖరిలోగా పూర్తి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో నాబార్డు అసిస్టెంట్ మేనేజర్ వినయ్‌కుమార్, మెప్మా సమన్వయకర్త శివాజి, ఎంపిడిఓ వీరారెడ్డి, బ్యాంక్ మేనేజర్ బాలునాయక్, ఎఓ కళ్యాణ్‌చక్రవర్తి, మండలాల ఎపిఎంలు కృష్ణమూర్తి, శేషన్న, అశోక్‌కుమార్, జ్యోతి, అనూక్, నిజామోద్దీన్, సిసిలు రాజేష్,హైమావతి,వినీల, గోపి, దేవ్‌సింగ్, శంకర్, సైదులు, మెప్మా

# రుణాలను సకాలంలో చెల్లించి వడ్డీ రాయితీలను పొందాలి

*త్రిపురారం, మార్చి 9 ప్రభాతవార్త*

మహిళలు అర్థికా స్వావలంబన దిశలో పయణించి ప్రభుత్వం స్వయం ఉపాధి కొరకు స్వయం సహాయ సంఘాల ద్వారా అందిస్తున్న రుణాలను సకాలంలో చెల్లించి వడ్డీ రాయితీలను పొందాలని నిడమనూర్ ఎఎంసి చైర్మన్ మర్ల చంద్రారెడ్డి అన్నారు. ముఖ్యమంత్రి కెసిఅర్ ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు వడ్డీ లేని రుణాలు అందిస్తామన్న ప్రకటన మేరకు మండలంలోని 1154 స్వయం సహాయక సంఘాలకు గాను 1098 సంఘాలకు బ్యాంక్ లింకేజి, స్త్రీ నిధి రుణాలు పొందిన లబ్దిదారులకు అంతరాజ్తీయ మహిళా దినోత్సవం సందర్భంగా మొదటి విడతగా 2018-19, 2019-20 అర్థిక సంవత్సరానికి సుమారు 9కోటల్ల వడ్డీ లేని రుణాల పైకాన్ని వారి ఖాతాల్లో అధికారులు జమ చేసినట్లు తెలిపారు. స్వయం సహాయక సంఘాలను ప్రోత్సహించేందుకు అధికారులు అయా సంఘాలతో క్రమం తప్పకుండా సమావేశాలు ఏర్పాటు చేయడంతో పాటు ఇచ్చిన రుణాలను సద్వినియోగం చేసుకునేలా



చూడాలన్నారు. మహిళా సంఘాలను ప్రోత్సహించేందుకు వారి షీల్డులు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎపిఎం అశోక్‌కుమార్,మండల మహిళా సమాఖ్య బాధ్యులు పడిశెల మంగమ్మ, యశోధబాయి, లక్ష్మి, బిఅర్ఎస్ మండల మహిళా విభాగం అధ్యక్షురాలు మాదా ధనలక్ష్మి, సిసిలు దేవ్‌సింగ్, మురళీ, హేమానాయక్ తదితరులు పాల్గొన్నారు.

## నూతన వధూవరులను అశీర్వదించిన ఎమ్మెల్యే భాస్కర్‌రావు

*మిర్యాలగూడ రూరల్, మార్చి 9 ప్రభాతవార్త*

మిర్యాలగూడ మండలంలోని రుద్రారం గ్రామ సర్పంచ్ బొడ్డు మల్లయ్యయాదవ్-దంపతుల కుమారుడు నరేష్‌యాదవ్ -ల వివాహా వేడుకల్లో మిర్యాలగూడ ఎమ్మెల్యే నల్లమోతు భాస్కర్‌రావు హాజరై నూతన వధూవరులను అశీర్వదించారు. అదే విధంగా ఎంపిపి నూకల సరళహన్మంతరెడ్డి, కాంగ్రెస్ మున్సిపల్ ఫ్లోర్‌లీడర్ బత్తుల



లక్ష్మారెడ్డి (బిఎల్అర్), సర్పంచులు బోగబోయిన రాజుయాదవ్, శంకర్‌నాయక్, బిసి సంఘం నాయకులు పోలగాని వెంకటేష్‌గౌడ్, నాయకులు హరిబాబు, వినోద్, విక్టర్ తదితరులు పాల్గొన్నారు.

## స్వామిని పరామర్శించిన గుత్తా అమిత్‌రెడ్డి

*చిట్యాల రూరల్, మార్చి 9 ప్రభాతవార్త*



మండల పరిధిలోని చిన్నకాపర్తి గ్రామానికి చెందిన వార్డు సభ్యుడు హెచ్చు స్వామి సతీమణి నిఖిత ఇటీవల మృతి చెందడంతో గురువారం రాష్ట్ర శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్‌రెడ్డి తనయుడు గుత్తా వెంకట్‌రెడ్డి మెమోరియల్ ట్రస్టు చైర్మన్ గుత్తా అమిత్‌కుమార్‌రెడ్డి గ్రామంలోని మృతురాలి నివాసానికి వెళ్లి స్వామిని పరామర్శించి రూ. 15 వేల నగదును ఆర్థిక సాయంగా అందజేశారు. ఆయన వెంట ఆర్యవైశ్య సంఘం జిల్లా అధ్యక్షుడు వనమా వెంకటేశ్వర్లు, సింగిల్‌విండో చైర్మన్ రుద్రారపు భిక్షపతి, బిఆర్ఎస్ జిల్లా నాయకులు బోయపల్లి శ్రీనివాస్‌గౌడ్, గ్రామశాఖ అధ్యక్షుడు పెర్క సైదులు, వలిగొండ రామచంద్రం, మాదగోని రామకృష్ణ, గంగాపురం నరేందర్, ఉయ్యాల నరేష్, రాచమల్ల వెంకన్న తదితరులు ఉన్నారు.

## భాదిత కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేత



*చిట్యాల రూరల్, మార్చి 9 ప్రభాతవార్త*

మండలంలోని ఉరుమడ్ల గ్రామానికి చెందిన రూపని పార్వతమ్మ ఇటీవల మృతి చెందింది. విషయం తెలుసుకున్న గుత్తా వెంకట్‌రెడ్డి మెమోరియల్ ట్రస్టు చైర్మన్ గుత్తా అమిత్‌కుమార్‌రెడ్డి గ్రామంలోని మృతురాలి నివాసానికి వెళ్లి ఆమె చిత్రపటానికి పూలు వేసి నివాళులర్పించారు. కుటుంబ సభ్యులను పరామర్శించి రూ. 10 వేలు నగదును ఆర్థిక సాయంగా అందజేశారు. ఆయన వెంట ఆర్యవైశ్య సంఘం జిల్లా అధ్యక్షుడు వనమా వెంకటేశ్వర్లు, పోలగోని స్వామి, రూపని యాదయ్య, భిక్షమయ్య, ట్రస్టు సభ్యులు ఉయ్యాల నరేష్‌గౌడ్, రాచమల్ల వెంకన్న ఉన్నారు.

## సమాజ సేవలో మహిళల పాత్ర కీలకం

*మిర్యాలగూడ రూరల్, మార్చి 9 ప్రభాతవార్త*



సమాజంలో సగభాగమైన మహిళలు విద్యతోనే సామాజిక రుగ్మతలు రూపుమాపడంలో తనకు అవకాశాలను వినియోగించుకొని వారు పోషిస్తున్న పాత్ర కీలకమని జిల్లా రైతుబంధు సమితి అధ్యక్షులు చింతరెడ్డి శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవ సందర్భంగా స్థానిక ఎంపిపి నూకల సరళహన్మంతరెడ్డి, ఎంపిడిఓ గార్లపాటి జ్యోతిలక్ష్మిల అధ్వర్యంలో మహిళా ప్రజాప్రతినిధులతో పాటు వివిధ రంగాల్లో ఉన్న మహిళలను గుర్తించి సన్మానించడం అభినందనీయన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఓ వీరారెడ్డి, కార్యాలయ సూపరింటెండెంట్ పి.కరుణాకర్‌రావు తదితరులు పాల్గొన్నారు.

# నియర్ కళాశాల , సంక్షేమ హాస్టళ్లు ఏర్పాటు చేయాలి



**కొండమల్లేపల్లి,మార్చి 9,(ప్రభాతవార్త):**
అన్ని రంగాలలో అభివృద్ధి చెందుతున్న కొండమల్లేపల్లి మండలంలో ప్రభుత్వ జూనియర్ కళాశాల , సంక్షేమ హాస్టళ్లు ఏర్పాటు చేయాలని ఎన్ఎస్‌యుఐ తెలంగాణ స్టేట్ కోఆర్డినేటర్ ఎండి.ఖదీర్ అన్నారు. మండలంలోని ప్రైవేట్ , ప్రభుత్వ పాఠశాలల్లో సంవత్సరానికి దాదాపుగా 8వందల నుండి వెయ్యి మంది విద్యార్థులు 10వ తరగతి పరీక్షలు రాస్తున్నారని అన్నారు. ఇందులో చాలామంది విద్యార్థులు స్థానికంగా ప్రభుత్వ జూనియర్ కళాశాలలు లేక హైద్రాబాద్, నల్లగొండ , మిర్యాలగూడ లాంటి పట్టణాలకు వెళ్లి వేలల్లో ఫీజులు కడుతూ ఆర్థిక ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. మరికొంతమంది దేవరకొండలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో చదువుతుండగా, వారికి సరైన రవాణా సౌకర్యం లేక దూరప్రాంతాలనుండి వచ్చే విద్యార్థులు తీవ్రఇబ్బందులకు గురిఅవుతున్నారని అన్నారు. ఆర్థిక స్థోమతలేనివారు 10వ తరగతినుండే విద్యకు దూరమై దుకాణాలలో గుమాస్తాలుగా, కూలీలుగా పనిచేస్తున్నారని,అదేవిధంగా ప్రస్తుతం ప్రైవేటు పాఠశాలలలో చదువుతున్న సుదూర ప్రాంత విద్యార్థులకు సంక్షేమ వసతి గృహాలు లేక ఇబ్బందిలు పడుతున్నారని అన్నారు. ప్రభుత్వ విద్యార్థులు ఇబ్బందులు దృష్టిలో ఉంచుకుని వచ్చే విద్యాసంవత్సరం కల్లా కళాశాలలు, సంక్షేమ వసతి గృహాలు ఏర్పాటు చేయాలని ఎండి.ఖదీర్ డిమాండ్ చేశారు.

# అంధత్వ రహిత తెలంగాణనే ప్రభుత్వ లక్ష్యం

**చింతపల్లి,మార్చి 9,(ప్రభాతవార్త):**
అంధత్వ రహిత తెలంగాణనే ప్రభుత్వ లక్ష్యం అని,కంటి వెలుగు శిబిరాలను తండావాసులు సద్వినియోగం చేసుకోవాలని ప్రశాంతపురి తండా సర్పంచ్ కేతావత్ బంగారి జగన్ అన్నారు. గురువారం చింతపల్లి మండలం ప్రశాంతపురి తండా గ్రామపంచాయితీ పాలకవర్గం ఆధ్వర్యంలో కంటివెలుగు శిబిరాన్ని ఏర్పాటు చేశారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కుర్మేడ్ ఎంపిటిసి శ్వేత శ్రీశైలం గౌడ్ హాజరై శిబిరాన్ని ప్రారంభించి మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం ముఖ్యమంత్రి కెసిఆర్ ప్రతిష్ఠాత్మకంగా చేపడుతున్న రెండవసా కంటివెలుగు కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని,కంటిచూపుపై నిర్లక్ష్యం చేస్తున్నవారిని చైతన్యపరచాలని తెలిపారు. కెసిఆర్ ఆలోచన నుండి పుట్టిందే కంటివెలుగు అని, ఈ తరహా పథకం తెలంగాణలో మినహా ఎక్కడా లేదని అన్నారు. ఆరోగ్య శాఖ చేస్తున్న కంటివెలుగు ఉద్యమంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని అన్నారు. మానవ శరీరంలో కళ్ల అన్నింటికంటే ప్రధానమని కంటిచూపు పట్ల నిర్లక్ష్యం వహించవద్దని సూచించారు. 18సంవత్సరాలు పైబడి కంటి సమ్యలు ఉన్నవారు ప్రతి ఒక్కరూ కంటివెలుగు శిబిరంలో పరీక్షలు చేయించుకోవాలని, ఉచితంగా కంటి అద్దాలు, మందులు అందజేస్తారని తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ సెనరకటరీస్వాతి,ఉప సర్పంచ్ పరమేష్ వార్డు మెంబర్లు లలిత, సుజాత, కౌసల్య, నరేంద్ర, పాండు, మెడికల్ ఆఫీసర్ మీనా మాధురి, ఆప్తోమేజిస్టు సుకన్య, డిఇవో కీర్తి, ఏఎన్ఎంలు, ఆశావర్కర్లు, వైద్యసిబ్బంది,తదితరులు పాల్గొన్నారు .

# శ్రీవెంకటేశ్వరస్వామి బ్రహ్మోత్సవాలు ప్రారంభం

**చింతపల్లి,మార్చి 9,(ప్రభాతవార్త):**
చింతపల్లి మండలం గొడకొండ్లలోని అలివేలుమంగ పద్మావతి సమేత శ్రీవెంకటేశ్వరస్వామి బ్రహ్మోత్సవాలు నేటితో ప్రారంభం కానున్నందున ఆలయ కమిటీ సభ్యులు సర్వ సిద్ధం చేశారు. 9 గురువారం నుండి ఈనెల 14వ తేదీవరకు నిర్వహించనున్న ఈ ఉత్సవాలలో భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలుగకుండా ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు.ఈ సందర్భంగా స్వామివారి కళ్యాణం,రథోత్సవం, పూర్ణాహుతి, యాగాలు, అన్నదానం,భజన లు తదితర కార్యక్రమాలు నిర్వహించబడతాయని వారు పేర్కొన్నారు. అదేవిధంగా పలు సేవా సంఘాలు, భక్తుల సహకారంతో కార్యక్రమాలు చేపడుతున్నట్లు ఆలయ పాలకవర్గం మల్లోజు జగన్ శైలజ దేవస్థాన కమిటీ చైర్మన్ తెలిపారు. కార్యక్రమంలో కొండూరు శ్రీదేవి శ్రీనివాస్,గొడకొండ్ల సర్పంచ్, కంకణాల రాజేశ్వరిరెడ్డి, రాచమల్ల కార్తీక్, కొండూరు భవాని పవన్‌కుమార్, ఎంపిపి చింతపల్లి,ధర్మకర్తలు మాస



మంజుల బాస్కర్, అండెకార్ హరిప్రసాద్‌లు ఉన్నారు. కాగా,బ్రహ్మోత్సవాల వేడుకలను,జాతర ఏర్పాట్లను నాంపల్లి సర్కిల్ సిఐ విఠల్‌రెడ్డి, చింతపల్లి ఎస్ఐ రమేష్‌లు పరిశీలించారు

## నిజాయితీ చాటుకున్న ఆర్‌టిసి డ్రైవర్

**దేవరకొండ,మార్చి 9,(ప్రభాతవార్త):**



దేవరకొండ ఆర్టీసి డిపోకు చెందిన డ్రైవర్ ఎం.జి.రెడ్డి బస్సులో తనకు దొరికిన బ్యాగును డిపోలో అందజేసి తన నిజాయితీని చాటుకున్నారు.గురువారం హైద్రాబాద్‌నుండి దేవరకొండకు వస్తున్న బస్సులో గుర్రంగూడకు చెందిన కె. విజయలక్ష్మిఅనే ప్రయాణికురాలు మాల్ వరకు ప్రయాణించి కంగారులో తన బ్యాగును బస్సులో మర్చిపోయి బస్సు దిగింది.అనంతరం బ్యాగును గమనించిన డ్రైవర్ ఎం.జి రెడ్డి బ్యాగును దేవరకొండ డిపోలో అందజేశారు. అసిస్టెంట్ మేనేజర్ భారతీబాయి విచారణ జరిపి బాధిత మహిళకు బ్యాగును అప్పగించారు. బ్యాగులో 5తులా బంగారం బాధిత మహిళ తెలిపింది.తన బ్యాగును భద్రంగా అప్పగించినందుకు ఆమె డ్రైవర్‌కు , ఆర్‌టిసి అధికారులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా డిపో మేనేజర్ రాజీవ్ ప్రేమ్‌కుమార్, అసిస్టెంట్ మేనేజర్ భారతీబాయిలు నిజాయితీతో బ్యాగును అప్పను అప్పగించిన డ్రైవర్ ఎంజి రెడ్డిని అభినందించారు.

## గ్రామాలలో మౌళిక సదుపాయాల కల్పనకు కృషి

**దేవరకొండ,మార్చి 9,(ప్రభాతవార్త):**



గ్రామాలలో మౌళిక సదుపాయాల కల్పనకు కృషి చేస్తానని జెడ్‌పిటిసి మారుపాకుల అరుణ సురేష్‌గౌడ్ అన్నారు. గురువారం దేవరకొండ మండలం తాటికోల్ గ్రామంలో గౌడ కులస్తు కోరిక మేరకు లింగమయ్య స్వామి దేవస్థానం ప్రహరీగోడ, అదేవిధంగా గుడి ముందు నంది మండపం తమ సొంత ఖర్చులతో చేపడతామన్నారు.ఈ సందర్భంగా నిర్మాణానికి శంకుస్థాపన చేశారు.అనంతరం వారు మాట్లాడుతూ స్థానిక ఎమ్మెల్యే రవీంద్రకుమార్ సహకారంతో గ్రామాన్ని ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దుతామని,గ్రామంలో ప్రజలకు అన్ని సౌకర్యాలు కల్పిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో జూలూరి గిరి, ఉప సర్పంచ్ సామల రవిగౌడ్, మాజి ఉప సర్పంచ్ పల్లకటం గౌడ్, ఎరుకల లక్ష్మీనారాయణ, గౌని సత్యనారాయణ, పల్ల కృష్ణ, బాలయ్య, పల్ల కృష్ణయ్య, అంజయ్య, లాలయ్య, పెద్ద నాగయ్య,చిన్నా నాగయ్య, వెంకటయ్య, పాల్గొన్నారు.

## ఘనంగా పోషణ్ అభియాన్ కార్యక్రమం

**త్రిపురారం, మార్చి 9 (ప్రభాతవార్త)**




సుపోషణ్ దివాస్ కార్యక్రమంలో భాగంగా నిర్వహించే పోషణ్ అభియాన్ కార్యక్రమాన్ని గురువారం మండలకేంద్రంలోని 4వ అంగన్‌వాడీ కేంద్రంలో ఘనంగా నిర్వహించారు. చిన్నారులు, గర్భిణీలు, బాలింతలు తదితరులకు పౌష్టికాహారం కలిగిన అహార పదార్థాలను అందజేశారు. ఈ సందర్భంగా సూపర్‌వైజర్ ఫరీదాబేగం మాట్లాడుతూ అంగన్‌వాడీ కేంద్రాల్లో 0-6ఏళ్ల చిన్నారులు విధిగా తమ బరువులను చూసుకోవాలని, వయస్సు తగిన బరువు లేకుంటే అవసరమైన అదనపు పోషకాహారాలను అందించాలన్నారు. ఈ కార్యక్రమంలో అంగన్‌వాడీ టీచర్ మంగమ్మ, ఆశాకార్యకర్తలు సలోమీ, లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

## హైకోర్టు జడ్జి చేతులమీదుగా అవార్డు అందుకున్న కవిత



**మిర్యాలగూడ రూరల్, మార్చి 9 (ప్రభాతవార్త)**
మిర్యాలగూడ మండలం తుంగపాడ్ మోడల్‌స్కూల్‌లో పిజిటి తెలుగు ఉపాధ్యాయురాలుగా పనిచేస్తున్న ఎన్వీ కవితకు సావిత్రిబాయిపూలే ఫౌండేషన్ అధ్వర్యంలో జాతీయ శ్రీశక్తి అవార్డును అంతర్జాతీయ మహిళా దినోత్సవ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో హైకోర్టు జడ్జి సూర్యపల్లి నందిని చేతులమీదుగా అందుకున్నారు. అవార్డు గ్రహీతకవితను ప్రిన్సిపాల్ దీన సుజాత, అధ్యాక బృందం తదితరులు అభినందించారు.

## అవార్డుతో బాధ్యత పెరిగింది: శైలజ



**త్రిపురారం, మార్చి 9 (ప్రభాతవార్త)**
సమగ్ర శిశు అభివృద్ధి పథకంలో అందిస్తున్న సేవలను గుర్తించి అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా దామరచర్ల ప్రాజెక్టు పరిధిలో తనను ఉత్తమ అంగన్‌వాడీ టీచర్‌గా ఎంపిక చేయడంతో తన బాధ్యత మరింత పెరిగిందని అంగన్‌వాడీ టీచర్ కంచనపల్లి శైలజ అన్నారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా ప్రాజెక్ట్ పరిధిలో మహిళా దినోత్సవ వేడుకల్లో భాగంగా జిల్లా మహిళా సంక్షేమాధికారిణి సుభద్ర చేతులమీదుగా ఆమెకు అవార్డుతో పాటు ప్రశంసాపత్రాన్ని అందజేయడం తాను చేసిన సేవలకు గుర్తింపు అన్నారు. చిన్నారులు, కిశోర బాలికలు, గర్భిణీలు, బాలింతలకు రక్తహీనత తగ్గించడంతో పాటు పౌష్టికాహారం అందించి మాతాశిశుమరణాలను నిలువరించి బాల్య వివాహాలను అరికట్టడంలో అంగన్‌వాడీల సేవలు అభినందనీయమన్నారు. లబ్ధిదారులకు అంగన్‌వాడీ కేంద్రాలు అందిస్తున్న సేవల పట్ల విస్తృత ప్రచారం కలిపించి కేంద్రాలను సక్రమంగా నిర్వహించి తమశాఖకు గుర్తింపు తేవాలన్నారు. అనంతరం అమెను సిడిపిఓ చంద్రకళ, సూపర్‌వైజర్లు

# అసంఘటిత కార్మికుల సమస్యల పరిష్కారానికి కృషి

### పరిష్కారానికి కృషి కార్మికుల సంక్షేమానికి ప్రభుత్వం కృషి

దేవరకొండ,మార్చి 9,(ప్రభాతవార్త):
హోటల్ అసంఘటిత కార్మికుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని దేవరకొండ శాసనసభ్యులు,బిఆర్ఎస్ పార్టీ నల్లగొండ జిల్లా అధ్యక్షులు రమావత్ రవీంద్రకుమార్ అన్నారు.గురువారం దేవరకొండ పట్టణంలోని తెలంగాణ రాష్ట్ర హోటల్ అసంఘటిత కార్మికుల సంక్షేమ సంఘం సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడుతూ కార్మికుల సంక్షేమానికి ప్రభుత్వ కృషి చేస్తుందని అన్నారు. కార్మికుల భవన నిర్మాణానికి 10లక్షల రూపాయలు మంజూరు చేస్తానని ఆయన హామి ఇచ్చారు.కార్మికులకు అండగా ఉంటానని ,అసంఘటిత కార్మికుల సమస్యలపై అసెంబ్లీలో ప్రస్తావిస్తానని ఆయన తెలిపారు. అనంతరం యూనియన్ కార్డులను కార్మికులకు ఎమ్మెల్యే అందజేశారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపిపి



చింతపల్లి సుభాష్,బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు రాష్ట్ర నాయకులు హన్మంత్ వెంకటేష్‌గౌడ్, సంఘం రాష్ట్ర అధ్యక్షుడు అనిల్ కుమార్, రాష్ట్ర కార్యదర్శి ఎర్ర రాజు, నియోజకవర్గ అధ్యక్షుడు తిరుమల దుర్గేష్, కుంభం శ్రీశైలంగౌడ్, బొడ్డుపల్లి కృష్ణ,బియా మహేష్, తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులకు స్టడీ మెటీరియల్ పంపిణి

చింతపల్లి,మార్చి 9,(ప్రభాతవార్త):
చింతపల్లి మండల పరిధిలోని కుర్మేడ్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 10వ తరగతి విద్యార్థులకు పిఆర్ఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో స్టడీమెటీరియల్ అందించారు.కార్యక్రమానికి ముఖ్య అతిథిలుగా ఫౌండేషన్ చైర్మన్ చేల్లం పాండురంగారావు హాజరై మాట్లాడుతూ మంచిఫలితాలు రావాలంటే విద్యార్థులకు ఆసక్తి పట్టుదల క్రమశిక్షణ ముఖ్యం అని పేర్కొన్నారు.విద్యార్థులు విద్యతోపాటు క్రీడలు, సాంస్కృతిక తదితర రంగాలపై ఆసక్తి పెంచుకోవాలని అన్నారు. స్టడీ మెటీరియల్‌ను సద్వినియోగం చేసుకుని మంచి ఫలితాలు సాధించాలని ఆయన ఆకాంక్షించారు. కార్యకక్రమంలో ప్రధానోపాద్యాయులు డాక్టర్ ఆడపాల వాణి,



ఫౌండేషన్ ఎగ్జిక్యూటివ్ నెంబర్ గండికోట రాజేష్, మేకల జగన్‌రెడ్డి, మనోహర్‌రెడ్డి,ఉపాద్యాయులు సుమతి,సునీత, వసుందర, తస్లీమ్, హేమలత,శోభ మోహన్‌లాల్,తదితరులు పాల్గొన్నారు

# మహిళలు అన్ని రంగాలలో రాణించాలి

### .జెడ్‌పిటిసి సరస్వతమ్మ

కొండమల్లేపల్లి,మార్చి 9,(ప్రభాతవార్త):
మహిళలు అన్ని రంగాలలో రాణించాలని కొండమల్లేపల్లి జెడ్‌పిటిసి పసునూరి సరస్వతమ్మ అన్నారు.మహిళాదినోత్సవాన్ని పురస్కరించుకుని ఆదరణ ఫ్రెండ్స్ గ్రూప్ సొసైటీ దేవరకొండవారి ఆధ్వర్యంలో కొండమల్లేపల్లి దోనియాల గ్రామపంచాయితీ పరిధిలోని ఎంజెపి ప్రభుత్వ బాలికల గురుకుల పాఠశాలలో గురువార ప్రత్యేక కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమానికి ఆమె ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ సృష్టికి మూలం స్త్రీఅని,సమాజంలో స్త్రీలు ఉన్నతంగా అన్ని రంగాలలో రాణించాలని ఆకాంక్షించారు. బాలికలు శ్రద్ధతో విద్యనభ్యసించి ఉన్న స్థాయికి ఎదగాలని అన్నారు. అనంతరం పాఠశాలలోపనిచేస్తున్న ఉపాద్యాయినిలను, ఇతర మహిళ సిబ్బందిని శాలువాలు, మెమొంటోలతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు నిర్వహించిన వ్యాసరచన, వక్తృత్వ పోటీలు నిర్వహించి ప్రతిభ కనబరిచిన వారికి బహుమతులను అందజేశారు.ఈ సందర్భంగా కార్యక్రమ నిర్వాహకులు ఆధరణ సొసైటి సభ్యులకు జెడ్‌పిటిసితో పాటు పాఠశాల ప్రిన్సిపాల్, అద్యాపకులు, విద్యార్థినిలు



కృతజ్ఞతలు తెలిపారు.కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ దయానంద్ ఆదరణ సొసైటీ అధ్యక్షురాలు పందిరి జ్యోతి వెంకన్న, ప్రధాన కార్యదర్శి కొమ్మినేని ఆంజనేయులు యాదవ్, కోశాధికారి సముద్రాల వెంకన్న, ఉపాధ్యక్షులు మారం ఇందిరారెడ్డి,ఆలంపల్లి పద్మ, చెరుపల్లి కళ్యాణి, రాపోలు మల్లిక, కుంచకూరి సంధ్య, అద్యాపకులు సోమనబోయిన ధనలక్ష్మి, స్వప్న, కరుణాదేవి, పారిజాత, జహీదా, జబీన్,వసంత,సుశీల,అంజలి, నాగమణి, నాగలక్ష్మి, , తదితరులు పాల్గొన్నారు.

# నిరుపేదకు" చేయూత"గా ఆర్ధిక సహాయం

నార్కట్‌పల్లి,మార్చి 9 ప్రభాతవార్త



విద్యుత్ పని చేసుకుని జీవనాధారం కొనసాగించే పట్టణ కేంద్రానికి చెందిన బత్తిని రవి ఇటీవలి విద్యుత్ షాక్‌కు గురై తీవ్రమైన గాయాలపాలయ్యారు.విషయం తెలుసుకున్న చిరుమర్తి చేయూత ఫౌండేషన్ చైర్మన్ చిరుమర్తి మనోజ్ ఆయన నివాసంలో రవిని కలుసుకుని ధైర్యం చెప్పి 15 వేల రూపాయల తక్షణ ఆర్థిక సహాయాన్ని అందజేశారు.ఆయన వెంట కోఆప్షన్ సభ్యులు వాజిద్ అలీ, ఎంపిటిసి-2 దుబ్బాక శ్రీధర్ పావని, వార్డు సభ్యులు పుల్లెంల మహేశ్,బొబ్బలి దేవేందర్, రాజు,జనిగె కార్తిక్, రాగిరి శివశంకర్, రమేశ్ జాల తదితరులు పాల్గొన్నారు.

# కంటి వెలుగును సద్వినియోగం చేసుకోవాలి

నార్కట్‌పల్లి,మార్చి 9 ప్రభాతవార్త



ప్రతి గ్రామంలో కూడా అంధత్వ నివారణే లక్ష్యంగా ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రవేశ పెట్టిన కంటి వెలుగు కార్యక్రమాన్ని ప్రతీ ఒక్కరూ సద్వినియోగపరుచుకోవాలని మండల ప్రజా పరిషత్ అధ్యక్షుడు సూదిరెడ్డి నరేందర్ రెడ్డి అన్నారు.గురువారం మండలంలోని పల్లెపహాడ్ గ్రామంలో కంటి వెలుగు శిబిరాన్ని ఆయన ప్రారంభించి మాట్లాడారు.కంటి చూపు లోపం ఉన్న ప్రతి ఒక్కరూ పరీక్షలు నిర్వహించుకోవానలి, అర్హులైన వారికి అద్దాలు, మందులు అందజేస్తారని, అవసరమైతే శస్త్రచికిత్సలకు కూడా సిఫారసు చేస్తారని తెలిపారు.కార్యక్రమంలో సర్పంచ్ రమేశ్ రెడ్డి, వైద్య సిబ్బంది, ఆశా వర్కర్లు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# మహిళావారోత్సవాలలో భాగంగా చీరల పంపిణి

చండూరు,మార్చి 9,(ప్రభాతవార్త):



మహిళా వారోత్సవాల సందర్భంగా చండూరు మన్సిపాలిటీలో పనిచేస్తున్న కార్మికులకు గురువారం మున్సిపాలిటీలో పనిచేస్తున్న కార్మికులకు గురువారం మున్సిపల్ చైర్మన్ తోకల చంద్రకళ వెంకన్న తన సొంత ఖర్చులతో ఘనంగా సన్మానించి,చీరలను బహుకరించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మహిళలు అన్ని రంగాలలో రాణించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో కమీషనర్ ఎండి.మోహినిద్దీన్, మేనేజర్ ప్రభాకర్, కౌన్సిలర్ కొండ్రెడ్డి యాదయ్య, మున్సిపల్ కార్మికులు,తదితరులు పాల్గొన్నారు.

# రామలింగేశ్వరస్వామి జాతర,రథోత్సవం

చండూరు,మార్చి 9,(ప్రభాతవార్త):



మండల పరిధిలోని తుమ్మలపల్లి గ్రామంలో గల రామలింగేశ్వరస్వామి జాతరలో భాగంగా గురువారం రథోత్సవం అంగరంగవైభవంగా నిర్వహించారు.ఈ సందర్భంగా భక్తులు పెద్దసంఖ్యలో రథోత్సవంలో పాల్గొని స్వామివారిని దర్శించుకున్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ చైర్మన్ గజ్జెల కృష్ణారెడ్డి, ఎత్తపు మధుసూదన్‌రావు, గ్రామ సర్పంచ్ బోయపల్లి రాజేష్‌గౌడ్ , కురుపాటి లక్ష్మయ్య,ఆలయ కమిటి డైరెక్టర్‌లు గ్రామస్తులు, భక్తులు, అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# పలు వివాహ వేడుకలకు హాజరైన బిల్యానాయక్

దేవరకొండ,మార్చి 9,(ప్రభాతవార్త):



దేవరకొండ పట్టణంలోని వివిధ ఫంక్షన్ హాల్‌లలో జరిగిన పలు వివాహ వేడుకలకు గురువారం టిపిసిసి సభ్యులు , దేవరకొండ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ నాయకులు కేతావత్ బిల్యానాయక్ హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. వారి వెంట దేప తిరుమల్‌రెడ్డి, అజయ్, మురళి, పవన్, హరిలాల్‌నాయక్, నాగార్జున ,సీతానాయక్, బాస్కర్ ,తదితరులు ఉన్నారు.

## ఘనంగా అమ్మవారి విగ్రహ, ఆలయ ధ్వజస్థంభ ప్రతిష్ఠాపన

నార్కట్‌పల్లి,మార్చి 9 ప్రభాతవార్త



మండలంలోని ఎ.పి.లింగోటం గ్రామంలోని హాసిని ఎస్టేట్స్ వాసవి శాండిల్ కౌంటీలో శ్రీ గోగులమ్మ అమ్మవారి విగ్రహ మరియు ధ్వజస్థంభ ప్రతిష్ఠాపన మహోత్సవాలు ఘనంగా జరిగాయి.ఆదివారం ప్రారంభమయిన కారర్యక్రమాలు, హోమాలు గురువారం పూర్ణాహుతితో పూర్తయ్యాయి.గురువారం తెల్లవారుఝామునుండే ప్రారంభమయిన పూజా కార్యక్రమాలలో భాగంగా ఆలయ ధ్వజస్థంభ ప్రతిష్ఠాపన అనంతరం గోపూజ, వేద స్వస్తి, గవ్యాంత పూజలు, ధాతు స్థాపన, సుముహూర్తం, యంత్ర, బింబ స్థాపనలు, అష్ట బంధనం, యాగశాలలో మహాపూర్ణాహుతి, ప్రదక్షణ క్రమంగా కళశాలను ఆలయ ప్రవేశం, జీవన్యాసం, కుంభాబిషేకం, గోపృష్ఠ దర్శనం, మహా నైవేద్యం, అవబృద స్నానం, మహాదాశీర్వచనం, పండిత సత్కారం, అన్నసమారాధనలు అర్చకుల పర్యవేక్షణలో శాస్త్రోక్తంగా నిర్వహించారు.ఎస్టేట్ చైర్మన్ మరయిఉ మేనేజింగ్ డైరెక్టర్ కుంచారపు నవీన రవి దంపతుల చేతుల మీదుగా పూజా కార్యక్రమాలను నిర్వహించారు.అనంతరం భక్తులకు తీర్ధ ప్రసాద,అన్నప్రసాద వితరణ జరిపించారు.కార్యక్రమాలలో పాల్గొని అమ్మవారిని దర్శించుకున్న భక్తులకు, అర్చకులకు, గ్రామస్థులకు వారు కతజ్ఞతలు తెలిపారు.

## నేడు ప్రీబిడ్ సమావేశం

నార్కట్‌పల్లి,మార్చి 9 ప్రభాతవార్త

నార్కట్‌పల్లి మండలం ఎల్లారెడ్డిగూడెం గ్రామంలో ఎంజియు ఎదురుగా ఉన్న శ్రీవల్లి టౌన్ షిప్ లో మిగిలి ఉన్న ఓపెన్ ప్లాట్లు మరియు పాక్షికంగా నిర్మితమయిన గృహాల నాలుగవ విడత ప్రత్యక్ష వేలానికి ప్రీబిడ్ సమావేశాన్ని నేడు జిల్లా కలెక్టర్ కార్యాలయం ఉదయాదిత్య భవన్‌లో ఉదయం 10 నుండి సాయంత్రం 4 గంటల వరకు నిర్వహించనున్నట్లు జిల్లా కలెక్టర్ టి.వినయ్ కృష్ణారెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు.మరిన్ని వివరాలకు 9154339209 చరవాణిపై సంద్రించాలని, ఔత్సాహికులు, ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని ఆయన కోరారు

## ఘనంగా సాగర్ మాత ఉత్సవాలు

:

నాగార్జునసాగర్, మార్చి 9 ప్రభాతవార్త:






విజయపురి సౌత్‌లో మూడు రోజుల నుండి జరుగుతున్న సాగర్ మాత ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు. విజయపురి సౌత్‌లో జరుగుతున్న సాగర్‌మాత మహోత్సవాల్లో గురువారం గుంటూరు పీఠాధిపతులు డా.చిన్న బత్తిన భాగయ్య ముఖ్యఅతిథిగా హాజరైయ్యారు. సాగర మాత ఆలయ విచారణ గురువులు పామిశెట్టి జోసఫ్ బాలసాగర్ ఆధ్వ్యంలో ఈనెల 7 నుంచి మూడు రోజుల పాటు జరుగుతున్న సాగరమాత మహోత్సవాల్లో వేలాది మంది భక్తులు పాల్గొన్నారు. ముందుగా పీఠాధిపతులు డా.చిన్నా బ్తిన భాగ్యయ్య సమిష్టి దివ్య బలి పూజలో పాల్గొని అనంతరం భక్తులను ఉద్దేశించి ప్రసంగించారు. మేరిమాత అను గ్రహం భక్తులకు ఎల్లవేళలా ఉంటుందని ఆయ ఉద్బోధించారు. ప్రతి ఒక్కరూ దేవుని మార్గంలో మనం పయనించాలన్నారు. కష్టాలను అనుభవిస్తేనే మనిషికి సుఖం లభిస్తుందన్నారు. .

## విద్యార్థులకు పరీక్ష సామాగ్రి పంపిణీ

నార్కట్‌పల్లి,మార్చి 9 ప్రభాతవార్త



పరీక్షల సమయం ఆసన్నమయిన వేళ ప్రభుత్వ పాఠశాలలో చదువుకునే పేద విద్యార్థులకు ప్రోత్సాహకరంగా వారిని పరీక్షలకు సన్నద్ధం చేయడానికి గాను ఆర్జాలబావి శ్రీ భక్తాంజనేయ స్వామి సేవా సంస్థ వ్యవస్థాపకులు సిరిప్రగడ శ్రీనివాస్ శర్మ పరీక్షలకు ఉపయోగపడే పెన్నులు, పెన్సిళ్ళు, నోటు పుస్తకాలు, రబ్బర్లు, షార్పనర్లు, పరీక్ష ప్యాడ్లను మండలంలోని తొండల్‌వాయి గ్రామంలోని కర్నాటి మెమోరియల్ జడ్‌పిహెచ్‌ఎస్ పాఠశాలలో విద్యార్థులకు అందజేశారు.పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు నీరజ మాట్లాడుతూ పేద విద్యార్థులు చదువుకునే ప్రభుత్వ పాఠశాలల్లో ఇలాంటి సేవా కార్యక్రమాలను చేపట్టడం హర్షణీయమని అన్నారు.కార్యక్రమంలో సంస్థ గౌరవ అధ్యక్షులు పోచంపల్లి రమణారావు, బాధ్యులు రుద్రాక్షి నరసింహ,వసంత,కిరణ్ కుమార్, పులిజాల వెంకటేవ్వర్ రావు, బోయినపల్లి మనోహర్ రావు, ఉపాధ్యాయులు యాదగిరి, సత్యనారాయణ,విజలక్ష్మి,ఏలెందర్, నయీమ్ తదితరులు పాల్గొన్నారు.

## జాతీయ పోటీలకు ఎంపిక


నార్కట్‌పల్లి,మార్చి 9 ప్రభాతవార్త




అంగవైకల్యం కలిగినప్పటికీ తాము ఎందులోనూ తక్కువకాదని చాటి చెపుతున్న ప్యారా స్పోర్ట్స్ విభాగంలో లక్నోలో జరుగనున్న ఐదవ జాతీయ ప్యారా బ్యాడ్మింటన్ పోటీలకు తెలంగాణ రాష్ట్ర జట్టులో మహాత్మాగాంధి విశ్వవిద్యాలయం బయో కెమిస్ట్రీ విభాగంగలో అధ్యాపకులుగా ఉన్న పల్లా మురళి ఎంపికయ్యారని తెలంగాణ ప్యారా బ్యాడ్మింటన్ అసోసియేషన్ ఒక ప్రకటనలో తెలిపారు.మురళి గతంలో కూడా ఎన్నో పోటీలలో పాల్గొని ఉత్తమ ప్రతిభ కనబరిచి బహుమతులను అందుకున్న ఆయన గతేడాది పోటీలలో ఓడినా మరోసారి అవకాశం ఆయనను వరించడం పట్ల సర్వత్రా హర్షోల్లాసాలు వ్యక్తమయ్యాయి.తమ అధ్యాపకుడు అవరోధాలను అధిగమించి అత్యుత్తమ ప్రతిభ కనబరిచి జాతీయ స్థాయిలో రాష్ట్రానికి ప్రాతినిధ్యం వహించడం గర్వకారణమని అధ్యాపక బృందం ప్రశంసించి ఆయనకు శుభాకాంక్షలు తెలిపారు.

## ప్రత్యేక పూజలు నిర్వహించిన ఉషయ్య

నార్కట్‌పల్లి,మార్చి 9 ప్రభాతవార్త



మండలంలోని బ్రాహ్మణ వెల్లెంల గ్రామంలో శ్రీశ్రీశ్రీ జమదగ్ని రేణుక ఎల్లమ్మ తల్లి కళ్యాణ మహోత్సవంలో నార్కట్‌పల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బత్తుల ఉషయ్య పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు.కార్యక్రమంలో నల్లబోతు సత్తయ్య, రఘుపతి, బొడిగె స్వామి, పల్లె నరేందర్, కృష్ణయ్య, మోదుగు శేఖర్, మంద లింగయ్య, పల్లె వెంకట్ రెడ్డి, అశోక్, బింగి శ్రీను, కొంపల్లి సైదులు, గణేష్, స్వామి, రాజురెడ్డి, జాని, కాంగ్రెస్ పార్టీ నాయకులు , యూత్ నాయకులు, గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.

## క్రీడాకారిణికి ప్రోత్సాహం అందించిన ఎమ్మెల్యే

నార్కట్‌పల్లి,మార్చి 9 ప్రభాతవార్త



జాతీయ కబడ్డీ పోటీలకు ఎంపికైన నార్కట్పల్లి పట్టణానికి చెందిన కబడ్డీ క్రీడాకారిణి ఉంద్రాతి దీపికను స్దానిక శాసన సభ్యులు చిరుమర్తి లింగయ్య అభినందించి ఆమెకు ప్రోత్సాహకంగా 25 వేల రూపాయల ఆర్థిక సహాయాన్ని అందజేశారు.కార్యక్రమంలో ఎంపిటిసి పుల్లెంల ముత్తయ్య, వార్డు సభ్యులు చాంద్ పాషా, అమ్మనబోలు బిఆర్ఎస్ నాయకులు రాంరెడ్డి, స్థానిక నాయకులు, దీపిక కుటుంబ సభ్యులు కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## ఘన వ్యర్ధ పదార్ధాల నిర్వహాణపై శిక్షణ

నార్కట్‌పల్లి,మార్చి 9 ప్రభాతవార్త



జిల్లా స్వచ్ఛ భారత్ మిషన్ గ్రామీణ నల్గొండ ఆధ్వర్యంలో ఓడిఎఫ్ ప్లస్ మరియు గ్రామపారిశుధ్య ప్రణాళికపై ఏర్పాటు చేసిన మూడు రోజుల శిక్షణ కార్యక్రమాన్ని గురువారం మండల పరిషత్ కార్యాలయంలో స్థానిక ఎంపిపి సూదిరెడ్డి నరేందర్ రెడ్డి జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు.గ్రామీణ ప్రాంతాలలో ఘన వ్యర్ధ పదార్ధాల నిర్వహణతో కలిగే లాభాలను, చేసే విధానాన్ని అవగాహన చేసుకుని అమలు పరిచేలా చర్యలు చేపట్టాలని ఆయన అన్నారు.మొదటి రోజు శిక్షణలో బాగంగా ఓడిఎఫ్ జిల్లా కోఆర్డినేటర్ జి.శంకర్ బాబు ఓడిఎఫ్ ప్లస్, ఓడిఎఫ్ సుస్థిరత,ఘన వ్యర్ధ పదార్ధాల నిర్వహణ,ప్లాస్టిక్ నిర్వహణ మీద శిక్షణ ఇచ్చారు.వాడిన నీటి నిర్వహణ పై నరసింహాచారి, రిసోర్స్ పర్సన్ శిక్షణ ఇచ్చారు.శిక్షణలో భాగంగా నేడు ఏనుగుల దొరి గ్రామపంచాయితీని సందర్శించి సర్వే నిర్వహించి గ్రామ పారిశుధ్య ప్రణాళిక తయారు చేస్తారని తెలిపారు.కార్యక్రమంలో స్వచ్ఛ భారత్ మిషన్ జిల్లా కోఆర్డినేటర్ మోహినుద్దీన్, ప్రభాకర్ రెడ్డి, ఎంపిడిఓ యాదగిరి, ఎంపిఓ సత్యనారాయణ, ఏపిఎం శ్రీనివాస్ , ఏపిఓ యాదయ్య, వివిధ గ్రామాల సర్పంచ్‌లు, కార్యదర్శులు, ఫీల్డ్ అసిస్టెంట్లు, విఓఏలు మరియు టెక్నికల్ అసిస్టెంట్‌లు పాల్గొన్నారు.

## ఆచార్య విద్యుల్లతకు శుభాకాంక్షలు



నార్కట్‌పల్లి,మార్చి 9 ప్రభాతవార్త

తెలంగాణ మహిళా విశ్వవిద్యాలయానికి ఉపకులపతిగా నియమింపబడిన మహాత్మాగాంధి విశ్వవిద్యాలయ అధ్యాపకురాలు ఆచార్య విద్యుల్లతని మహాత్మాగాంధి విశ్వవిద్యాలయ ఉపకులపతి ఆచార్య గోపాల్ రెడ్డి గురువారం మర్యాదపూర్వకంగా కలుసుకుని పుష్పగుఛ్చాలను అందజేసి శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తమ సహచర అధ్యాపకురాలు ప్రతిష్ఠాత్మకమైన మహిళా విశ్వవిద్యాలయానికి తొలి ఉపకులపతిగా నియమింపబడడం గర్వకారణం అని అన్నారు.శుభాకాంక్షలు తెలిపిన వారిలో పాలమూరు విశ్వవిద్యాలయం ఉపకులపతి ఆచార్య రాథోడ్, ఎంజియు ఓఎస్‌డి ఆచార్య అలువాల రవి లు ఉన్నారు.

# లింగయ్య పేద ప్రజలకు చేసిన సేవలు మరువలేనివి

## సిపిఐ జాతీయ కమిటీ సభ్యులు పల్లా వెంకట్‌రెడ్డి

*సంస్థాన్‌నారాయణపురం, మార్చి 9 ప్రభాతవార్త*

సంస్థాన్‌నారాయణపురం కేంద్రంగా స్వర్గీయ కురుమిద్ద లింగయ్య పేద ప్రజలకు చేసిన సేవలు మరువలేనివని సిపిఐ జాతీయ కమిటీ సభ్యులు, మాజీ ఎమ్మెల్యే పల్లా వెంకట్‌రెడ్డి అన్నారు. సిపిఐ జిల్లా కమిటీ సభ్యులు స్వర్గీయ కురుమిద్దె లింగయ్య సంతాప సభ గురువారం కోతులాపురంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్ర పటానికి పూలమలాలు వేసి నివాళ్లు అర్పించారు. అనంతరం జరిగిన సంతాప సభలో ఆయన మాట్లాడుతూ నిరంతరం ప్రజాసమస్యలపై ఎర్రజెండా నీడలో అనేక ఉద్యమాలను నిర్వహించాడన్నారు. రాచకొండలో ఫీల్డ్ ఫైరింగ్ రేంజ్‌కి వ్యతిరేకంగా గులాం రసూల్‌తో కలిసి ప్రజా ఉద్యమాలను నిర్వహించాడన్నారు. ఈ ప్రాంతానికి సాగు, తాగునీటి కోసం అనేక ఉద్యమాలను నిర్వహించారని, అసెంబ్లీ వరకు సిపిఐ ఆధ్వర్యంలో పాదయాత్ర నిర్వహిస్తే అందులో లింగయ్య ఈ ప్రాంతంలో అనేక మందిని సమీకరించి అందించిన తోడ్పాటు మరువలేనిదన్నారు. ఆయన మన మధ్య లేకపోయినా ఆయన ఆశయాలు ఉన్నాయని, ఆశయ సాధన కోసం పాటుపడాలన్నారు. సిపిఐ సీనియర్ నాయకులు ఉజ్జిని రత్నాకర్‌రావు, టిజెఎఫ్ అధ్యక్షులు పల్లె రవికుమార్, బిసి సంఘం జాతీయ అధ్యక్షులు జాజుల శ్రీనివాస్‌గౌడ్‌లు మాట్లాడుతూ లింగయ్య మన మధ్య లేదన్న



విషయాన్ని జీరి ్ణంచుకోలేకపోతున్నామన్నారు. నిరంతరం ప్రజా సమస్యలపై పోరాడే నాయకుడి ఆశయ సాధన కోసం పాటుపడాలన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యదర్శి గోద శ్రీరాములు, నల్లగొండ జిల్లా కార్యదర్శి నెల్లికంటి సత్యం, రాష్ట్ర సభ్యులు ముత్యాల యాదిరెడ్డి, బచ్చునగోని గాలయ్య, కురుమిద్దె శ్రీనివాస్, పొట్ట సత్యం , పొట్ట శంకరయ్య, జగన్, స్టాలిన్, కలకొండ సంజీవ, చిలువేరు అంజయ్య, మంజుల, జంగయ్య, నర్సింహా, వెంకటేవం, అల్లందేవిచెర్వు సర్పంచు సుర్వి యాదయ్య, పెద్ద సంఖ్యలో సిపిఐ నాయకులు, కార్యకర్తలు, కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

# టిఎస్ యుటిఎఫ్ ఎమ్మెల్సీ అభ్యర్థిని గెలిపించాలని ప్రచారం

*చిట్యాల రూరల్, మార్చి 9 ప్రభాతవార్త*

మహబూబ్‌నగర్ - రంగారెడ్డి - హైద్రాబాద్ ఉపాధ్యాయ ఎమె ్మల్సీ అభ్యర్థిగా పోటీ చేస్తున్న టిఎస్ యుటిఎఫ్ ఉపాధ్యాయ అభ్యర్థి పాపన్నగారి మాణిక్‌రెడ్డికి ఉపాధ్యాయులంతా మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని ఆ సంఘం జిల్లా కోశాధికారి నర్రా శేఖర్‌రెడ్డి అన్నారు. గురువారం మండలంలోని పలు గ్రామాల్లోని ప్రభుత్వ పాఠశాలల్లో ఆ సంఘం ఆధ్వర్యంలో ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులను కలిసి ఓట్లు అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో పగిడిపాటి నరసింహ, మండల శాఖ అధ్యక్ష. ప్రధాన కార్యదర్శులు బొప్పని




యాదయ్య, ఏశమల్ల నాగయ్య, దాసరి శ్రీరాములు, నార్కెట్‌పల్లి మండల శాఖ భాద్యులు వెంకన్న, విజయపాల్ తదితరులు పాల్గొన్నారు.

# ఆధ్యాత్మిక చింతనతోనే మానసిక ప్రశాంతత

*చిట్యాల రూరల్, మార్చి 9 ప్రభాతవార్త*

ప్రతి ఒక్కరు ఆధ్యాత్మిక చింతన అలవర్చుకుంటే మానసిక ప్రశాంతత చేకూరుతుందని నకిరేకల్ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య అన్నారు. చిట్యాల మండలంలోని పేరేపల్లి గ్రామంలో గురువారం నిర్వహించిన శ్రీశ్రీశ్రీ ఈదమ్మ అమ్మవారి విగ్రహ ప్రతిష్టాపన మహోత్సవానికి ఆయన హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించారు. దేవాలయ అభివృద్ధికి తన వంతుగా లక్ష రూపాయలు విరాళంగా అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ కొలను సునీత వెంకటేష్‌గౌడ్, జడ్పీటీసి సుంకరి ధనమ్మ యాదగిరిగౌడ్, మాజీ సర్పంచ్ కొలను సతీష్‌గౌడ్, ఉపసర్పంచ్ అనగంటి కిరణ్ పాల్గొన్నారు.



# విద్యార్థులకు స్పోకెన్ ఇంగ్లీష్ పుస్తకాలు వితరణ

*చిట్యాల రూరల్, మార్చి 9 ప్రభాతవార్త*



చిట్యాల మండలంలోని వనిపాకల గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులకు స్పోకెన్ ఇంగ్లీష్ పుస్తకాలను ఇప్పించాలని ఆ పాఠశాల ఉపాధ్యాయులు రాపోలు శ్రీనివాసులు వశిష్ట - 360 యూట్యూబ్ ఛానెల్ వారిని కోరారు. వెంటనే స్పందించిన వారు గురువారం విద్యార్థులకు సమకూర్చిన 95 స్పోకెన్ ఇంగ్లీష్ పుస్తకాలను ఎస్‌సీఇఆర్‌టి మానిటరింగ్ సభ్యులు నన్నూరి ఉపేందర్‌రెడ్డి, రాజేందర్‌రెడ్డిల చేతుల మీదుగా పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు దంతూరి సైదులుగౌడ్, ఉపాధ్యాయులు రవీందర్‌రెడ్డి, మల్లేష్, సరిత, ఇమామ్, కరీం, శోభారాణి తదితరులు పాల్గొన్నారు.

# ఎన్‌ఎంఎంఎస్ పరీక్షలో జిల్లా ద్వితీయ స్థానం సాధించిన శృతి

*చిట్యాల రూరల్, మార్చి 9 ప్రభాతవార్త*



కేంద్ర ప్రభుత్వం 8వ తరగతి చదువుతున్న విద్యార్థులకు జాతీయ స్థాయిలో నిర్వహించిన నేషనల్ మీన్స్ కం మెరిట్ స్కాలర్‌షిప్ పరీక్షలో చిట్యాల మండలంలోని నేరెడ గ్రామానికి చెందిన జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థిని కర్నాటి శృతి 180 మార్కులకు గాను 144 మార్కులతో అర్హత పొంది జిల్లా స్థాయిలో ద్వితీయ ర్యాంకు సాధించిందని పాఠశాల ప్రధానో పాధ్యాయులు జె. శేఖర్‌రెడ్డి తెలిపారు. ఆర్థికంగా వెనుకబడిన పేద, మధ్యతరగతి విద్యార్థులను చదువులో ప్రోత్సహించేందుకు కేంద్ర ప్రభుత్వం 2008 నుండి పథకం అమలు చేస్తుందన్నారు. అర్హత సాధించిన విద్యార్థికి ఏడాదికి రూ. 12 వేలు చొప్పున నాలుగేళ్ల పాటు ఉపకార వేతనం అందుకోనున్నారని ఆయన పేర్కొన్నారు. విద్యార్థిని ఎంపిక పట్ల ఆయనతో పాటు ఉపాధ్యాయులు, గ్రామస్తులు శృతిని అభినందించారు.

# కన్నుల పండుగగా సింహా ద్వారం కడప ప్రతిష్టాపన

*బీబీనగర్, మార్చి 9 ప్రభాతవార్త*



బీబీనగర్ మండలం వెంకిర్యాల గ్రామంలోని శ్రీ లక్ష్మీ నారాయణ స్వామి వారి దేవాలయం రాజగోపుర నిర్మాణంలో భాగంగా గురువారం శ్రీ భారతీ శంకర పీఠం వ్యవస్థాపకులు అన్నవరపు తిరుపతి మూర్తి అవధాని పర్యవేక్షణలో వేద బ్రహ్మణులు వెలిగంటి నర్సింహాచారి, యాగ్నికుల చేత సింహద్వారం కడప వైభవంగా ప్రతిష్టాపన వేడుకలను నిర్వహించారు. ఆలయ అభివృద్ధి కోసం దాతలు తమ విరాళాలను అందించి మరింత అభివృద్ధి చేసుకునేందుకు సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ ఛైర్మన్ రాచమల్ల లక్ష్మీ పద్మావతి శ్రీనివాస్, ధర్మకర్తల మండలి సభ్యులు, గ్రామ సర్పంచు అరిగె సుదర్శన్, మాజీ ఛైర్మన్ వెల్లంకి హర్షవర్ధన్‌రెడ్డి, పల్లెగూడెం సర్పంచు సప్పిడి భారతమ్మ సంజీవరెడ్డి, బీబీనగర్ సర్పంచు మల్లగారి భాగ్యలక్ష్మీ శ్రీనివాస్‌గుప్తా, ఉప సర్పంచు కొండూరి వెంకటేశం, సిసి బ్యాంకు డైరెక్టర్ చింతల గణపతి, చింతల శ్రీనివాస్‌రెడ్డి, హైకోర్టు అడ్వకేట్ కసిరెడ్డి జగత్పాల్‌రెడిడ, మాజీ ఎంపిటిసి గౌట్ అండాలు, రంగయ్య, కో-ఆప్షన్ సభ్యులు మడుపు రాకేష్, జాన లావణ్య మల్లేశం, కసిరెడ్డి పెద్ద నారాయణరెడ్డి, దేవులపల్లి హనుమాన్, తమ్మిలి ఇస్తారి, మద్ది రామాంజనేయులు, మంద లక్ష్మీనారాయణ తదితరులున్నారు.

# క్షేత్ర పరిశీలన కోసం నర్సరీని సందర్శించిన గుజ్జ పాఠశాల విద్యార్థులు

*సంస్థాన్‌నారాయణపురం, మార్చి 9 ప్రభాతవార్త*



విద్యార్థులు విద్యతో పాటు బాహ్య జీవితాన్ని ఆన్వాయించాలని గుజ్జ ప్రభుత్వ పాఠశాల ప్రధానోపాద్యాయులు చొల్లేటి శ్రావణ్‌కుమార్ అన్నారు. గుజ్జ గ్రామంలోని ప్రభుత్వ పాఠశాల విద్యార్థులను గురువారం క్షేత్ర స్థాయి పరిశీలన, సమాచార సేకరణ నైపుణ్యం, పాఠ్య పుస్తకాన్ని బాహ్య జీవితానికి అన్వమయించజేయుటకు గాను విద్యార్థులను గ్రామంలోని నర్సరీకి తీసుకెళ్లారు. పరిసరాలపై విద్యారు ్ధలకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో సర్పంచు మైలా యాదవరెడ్డి, ఉపాధ్యాయులు శ్రీనివాస్‌రెడ్డి, విద్యార్థులు తదితరులున్నారు.

# మహిళలకు చీరెల పంపిణీ

*చిట్యాల రూరల్, మార్చి 9 ప్రభాతవార్త*



అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని మండలంలోని పెద్దకాపర్తి గ్రామంలోని పంచాయితీ సిబ్బందికి, ఆరోగ్య కార్యకర్తలు, అంగన్‌వాడీ టీచర్లు, ఆయాలు, వైద్య మహిళా సిబ్బందికి నకిరేకల్ మాజీ ఎమ్మెల్యే, ఉద్దీపన ఛైర్మన్ వేముల వీరేశం స్వంత డబ్బులతో కొనుగోలు చేసి పంపించిన చీరెలను గురువారం మార్కెట్ కమిటీ మాజీ ఛైర్మన్ కాటం వెంకటేశం బహుకరించారు. ఈ కార్యక్రమంలో దేవాలయ మాజీ ఛైర్మన్ తెల్సూరి సైదులు, విద్యా కమిటీ ఛైర్మన్ ఏర్పుల సైదులు, వైస్ ఛైర్మన్ నీలకంఠం నరేష్, ఓర్సు స్వామి, బత్తుల లింగస్వామి, జక్కల వీరమల్లు, కిష్టయ్య, ధర్మయ్య, యాదయ్య తదితరులు పాల్గొన్నారు.

# నిద్దరోతున్న నిఘా నేత్రాలు..

## - పోలీస్‌స్టేషన్ సహా పని చేయని సిసి కెమెరాలు
## - ఏర్పాట్లపై ఉదాసీన వైఖరి

*దామరచర్ల మార్చి 9 ప్రభాతవార్త*

నేరాల నిరూపణ, నియంత్రణలలో మూడో కన్నుగా.. నిఘానేత్రంగా అభివర్ణించే సిసి కెమెరాల పనితీరు, కీలకంగా ఉందన్నది యదార్థం. మూడోకన్నుగా వ్యవహరించే సిసి కెమెరాలను పోలీస్‌స్టేషన్లలో ఏర్పాటు చేయాలంటూ కోర్టులు ఆదేశిస్తున్నా.. పోలీస్ ఉన్నతాధికారులు వాటి ఏర్పాటు కోసం ప్రత్యేక దృష్టి సారించారు. పారి శ్రామిక,వా ్య పార వర్గాల సహకారంతో పెద్ద ఎత్తున సిసి కెమెరాలు ఏర్పాటు చేసేందుకు ప్రయత్నిస్తునా ్నరు. కానీ దామరచర్ల మండలంలో మాత్రం పరిస్థితి అందుకు విరుద్ధంగా ఉంది. పోలీస్‌స్టేషన్‌లో సిసి కెమెరాలు పని చేయకుండా పోవడం, గతంలో వ్యాపార సంస్థల సహకారంతో ఏర్పాటు చేసిన సిసి కెమెరాలు మాయమైపోవడం, నిర్లక్ష్య వైఖరికి దర్పణం పడుతుండగా అక్రమ దందాలు, దొంగతనాలకు ఊతమిస్తున్న పరిస్థితి ఇక్కడ నెలకొంది. వివరాలలోకి వెళితే రాష్ట్ర సరిహద్దులో ఉన్న దామరచర్ల మండలం పారిశ్రామికంగా శరవేగంగా అభివృద్ధి జరుగుతున్న ప్రాంతం. రెండు భారీ కర్మాగారాలు, ఎరువుల పరిశ్రమ, మరో 100 వరకు చిన్న పరిశ్రమలు, వీటికితోడు ప్రభుత్వం ప్రతిష్టాత ్మకంగా నిర్మిస్తున్న అతిపెద్ద యాదాద్రి థర్మల్ పవర్ ప్రాజెక్ట్ ఉండటంతో దేశంలోని వివిధ రాష్ట్రా ్టలనుండి వేల సంఖ్యలో వలస కార్మికులు, ఉద్యోగులు నివసిస్తునా ్నరు. సరిహద్దు ప్రాంతం కావడంతో పిడిఎస్ బియ్యం అక్రమ రవాణా, ఇసుక రవాణా దందాలకు కొదవలేదు.ఇక దొంగతనాలు జరుగుతూనే ఉన్నాయి. పోలీస్‌స్టేషన్‌లో కొం దరు అధికారుల తీరుతో జరిగే లాకప్ డెత్‌లపై స్పందించిన ఉన్నత న్యాయస్థానాలు సిసి కెమెరాల ఏర్పాటు తప ్ప నిసరంటూ 2018లోనే ఆదేశాలు ఇవ్వడంతో రాష్ట్రంలోని అనేక పోలీస్‌స్టేషన్లలో సిసి కెమెరాలు ఏర్పాటు చేయడం జరిగింది.దానిలో భాగంగా స్థానిక పోలీస్‌స్టేషన్‌తో పాటు కొందరు వ్యాపారుల సహకారంతో దామరచర్ల మండలకేం ద్రం, అద్దంకి- నార్కట్‌పల్లి రహదారిపై పెద్ద ఎత్తున సిసి కెమెరాలు ఏరా ్పటు చేసి వాటిని స్టేషన్‌కు అను సంధానం చేశారు. కానీ మూణ్ణాళ్ల ముచ ్చటగా కొద్దికాలానికే సిసి కెమెరాలు ఏమీ పని చేయకపోగా ప్రస్తుతంఏర్పా టు చేసిన కెమెరాలు కూడా మాయమైపోయాయి, ఇదే అదునుగా అక్రమ దందారాయుళ్లు తమ వ్యాపారాలను రేయింబవళ్లు కొనసాగించినట్లు, వారి దందాలకు అనుకూలంగా నిఘానేత్రాలు తొలగించినట్లు ప్రజలు ఆరోపణలు వ్యక్తం చేస్తునా ్నరు. సాక్షాత్తు పోలీస్‌స్టేషన్‌లోనే సిసి కెమెరాలు పని చేయకపోవడంతో ఎస్ఐసహా సిబ్బంది ఫిర్యా దుదారుల పట్ల దురుసుగా వ్యవహరిస్తున్నట్లు ఆరోపణలు వ్యక్తమవుతున్నాయి. ఇటీవల అధికార పార్టీ నాయకులు అటవీ భూములు ఆక్రమించేందుకు చెట్లు నరికివేసి చదును చేస్తున్నారని ఫారెస్ట్ అధికారులు ఫిర్యాదు చేయగా అ ధికార పార్టీ నాయకులకు వత్తాసు పలుకుతూ ఫిరా ్యదు చేసిన అధికారులపైనే ఎస్ఐ దురుసుగా ప్రవర్తించాడంటూ అటవీశాఖ అధికారులు పేర్కొనడం, మరో సంఘటనలో పంచాయితీ కార్యదర్శి తన సంతకం ఫోర్జరీ చేశారంటూ ఫిర్యాదు చేయగా అతని పట్లకూడా ఎస్ఐ దురుసుగా ప్రవర్తించి కేసు నమోదులో జాప ్యం చేసినట్లు ఆరోపణలు వ్యక్తమవుతున్నాయి. కొద్దిరోజుల క్రితమే పంజాబ్‌లో జరిగిన కస్టోడియల్ డెత్ సందర్భంగా సుప్రీంకోర్టు ఖచ్చితం గా అన్ని పోలీస్‌స్టేషన్లలో సిసి కెమెరాలు ఏర్పాటు చేయాలంటూ ప్రభుతా ్వలను ఆదేశిస్తూ, విచారణ సందర్భంగా మానవ హక్కుల ఉల్లంఘన జరగకుండా సిసి టివి పుటేజీను 18 నెలలపాటు జాగ్రత్త చేయాలని, ఇండిపెండెంట్ ప్యానల్ ద్వారా తరుచు సిసి టివి పుటేజ్‌లు తనిఖీలు జరపాలని ఆదేశాలు జారీ చేయడం గమనార్హంకాగా ఎన్ని పరిశ్రమలు, వ్యాపార సంస్థలను అవగాహన కల్పించి సిసి కెమెరాల ఏర్పాటు చేయడంలో సంబంధిత అధికారులు నిర్లక్ష్య వైఖరి అవలంబిస్తున్నారని ఇప్పటికైనా సిసి కెమెరాల ఏర్పాట్లు చేయాలని ప్రజలు కోరుతున్నారు.ఈ విషయమై స్థానిక ఎస్ఐ మామిడి రవికుమార్‌ను వివరణ కోరగా టెకి ్నకల్ సమస్యలతో కొన్ని రోజులుగా పోలీస్‌స్టేష న్‌లో కెమెరాలు పనిచేయడం లేదని, రహదారులలో ఎక్కడా సిసి కెమెరాల ఏర్పాటు లేదని అన్నారు. ఇటీవల కొన్ని ధార్మిక సంస్థల సహకారం కోరామని, నిఘా

# సిబ్బంది సంక్షేమం కోసం ఎల్లవేళలా కృషి

*నల్లగొండ టౌన్, మార్చి 9 ప్రభాతవార్త*

జిల్లా పోలీస్ కార్యాలయంలో జిల్లా ఎస్పీ అపూర్వరావు ఆధ్వర్యంలో ఇండియన్ మెడికల్ అసోసియేషన్, స్నేహ లయన్ ్స క్లబ్ వారి సహకారంతో మహిళా పోలీస్ అధికారులు, పోలీస్ కుటుంబ సభ్యులకు సంబంధించిన వివిధ ఆరోగ్య సమస్యల పట్ల వైద్యుల బృందం గురువారం మెడికల్ క్యాంపు నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని ఆమె జ్యోతిప్రజ్వలన చేసి ప్రారంభించి మాట్లాడుతూ పోలీస్ అధికారులు, సిబ్బంది విధి నిర్వహణలో బిజీ కారణంగా అనేక రకాల అనారోగ్య సమస్యలతో భాదపడుతున్నారన్నారు. సిబ్బంది యొక్క సంక్షేమం కోసం జిల్లాలోని ఇండియన్ మెడికల్ అసోసియేషన్ సహకారంతో మహిళా పోలీస్ అధికారులు, సిబ్బంది కుటుంబ సభ్యులకు అన్ని రకాల రక్త పరీక్షలు, థైరాయిడ్, మహిళా సమస్యలు, గుండె సంబంధిత సమస్యలు, చర్మ సంబంధిత సమస్యలపై డాక్టర్ల బృందం మెడికల్ క్యాంపు నిర్వహించారు. ఈ అవకాశాన్ని సిబ్బంది సద్వినియోగం చేసుకోవాలన్నారు. అనంతరం సిబ్బందికి ప్రమాద సమయంలో వ్యక్తి పడిపోతే అతనికి తక్షణ చర్యగా చేయాల్సి న సహాయంగా సిపిఆర్ నందు శిక్షణ కల్పించారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ కెఆర్‌కె ప్రసాదరావు, డిఎస్పీలు నర్సి ంహారెడ్డి, రమేష్, సురేష్, మొగిలయ్య, ఐఎంఎ అధ్యక్షులు డాక్టర్ సుచరిత, కార్యదర్శి గౌరీ, సీనియర్ గైనకాలజిస్టు సునీత అమరేందర్, రుక్మిణిరావు, సత్యశ్రీ, లయన్స్ క్లబ్ స్నేహ సత్యశ్రీ, వైద్యులు వసంతకుమారి, మంజుల, అనిత, రాణి, పుల్లారావు, శోభారాణి, రాజేశ్వరి, లీలావతి, రాజశేఖర్, సంతోషరెడ్డి, వెంకటకృష్ణ, రమేష్, శ్రీనివాస్, ఫణికుమార్, మౌనిక, దీప్తి,



# మగువలేనిదే మనుగడ లేదు

*హుజూర్‌నగర్‌టౌన్ మార్చి 9 ప్రభాతవార్త*

మగువ లేనిదే మనుగడ లేదని, సృష్టికి మూలం స్త్రీయేనని సీనియర్ సివిల్ జడ్జి జిట్టా శ్యామ్‌కుమార్ అన్నారు.అంతర్జాతీయ మహిళ దినోత్సవం సందర్భంగా గురువారం స్థానిక న్యాయస్థానంలో జరిగిన మహిళ న్యాయవిజ్ఞాన సదస్సులో ఆయన పాల్గొని మాట్లాడారు. ప్రతి పురుషుడి విజయం వెనుక స్త్రీ హస్తం ఉంటుందనే నానుడి ముమా ్మటికి వాస్తం అన్నారు. బాలికలు, స్త్రీల సంరక్షణ కొరకు భారత రాజా ్యంగంలోని ఆర్టికల్ 15 ప్రకారం అనేక రకాల చట్టాలు చేయబడ్డాయన్నారు. ఈ చట్టాల ద్వారా మహిళలను ఎవరైనా వేధించినా, ఇబ్బంది పెట్టినా కఠిన శిక్షలకు గురికాక తప్పదన్నారు. జూనియర్ సివిల్ జడ్జి సంకేతమిత్ర మాట్లాడుతూ అనాదికాలం నుండి మహిళలను పూజించే ఏకైక దేశం భారతదేశం అన్నారు. లింగ వివక్షకు ఎవరైనా పాల్పడి గర్భస్రావం చేయిస్తే కఠిన శిక్షలకు గురికాక తప్పదన్నారు. ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ కార్యదర్శి జక్కుల నాగేశ్వరరావు,అధికార ప్రతినిధి కాల్వ శ్రీనివాసరావు, ఏజిపి ఉప్పల గోపాలకృష్ణమూర్తి, సిడిపివో విజయలక్ష్మి, సిఐ రామలింగారెడ్డి, ఎస్ఐవెంకటరెడ్డి, ఉపాధ్యక్షులు చనగాని యాదగిరి, న్యాయవాదులు సుంకరి ప్రదీప్తి, పార్ధనబోయిన మౌనిక, రవికుమార్, కృష్ణయ్య, అంజయ్య, రాఘవరావు, కొట్టు సురేష్, రామినేని వెంకటేష్, కమతం నాగార్జు న, చంద్రయ్య,అంగన్‌వాడీ టీచర్లు, ఆయాలు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా సిడిపివో విజయలక్ష్మిని మహిళ న్యాయవాదులు సుంకరి ప్రదీప్తి, ప్రార్ధనబోయిన మౌనికలను




# విద్యా వ్యవస్థ పటిష్టతకు కృషి చేయాలి

*పెద్దవూర, మార్చి 9 ప్రభాతవార్త:*

నాగర్ కర్నూల్ జిల్లా అచ్చంపేట మండల సాంఘీక సంక్షేమ బాలికల పాఠశాలలో ఏడవ తరగతి చదువుతున్న విద్యార్థిది ఆత్మహత్య కాదని హత్యచేసి ఆత్మహత్యగా చిత్రీకరిస్తున్నారని బిసి విద్యార్థి సంఘం నియోజకవర్గ అధ్యక్ష, కార్యదర్శులు జోగు రమేష్‌ముదిరాజ్, జెజవాడ అనిల్‌గౌడ్ ఆరోపించారు. మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో వారు మాట్లాడుతూ రాష్ట్రంలో ఉన్నటువంటి ప్రైవేట్, ప్రభుత్వ విద్యాసంస్థల్లో విద్యార్థుల మరణాలు రోజుకోటి చొప్పున సంభవిస్తున్నాయని ఇది అత్యంత బాధకరమని దీని మీద సీఎం కెసిఆర్ సమీక్ష నిర్వహించాలని కోరారు. రాష్ట ్రంలో విద్యార్థుల హత్య ఆత్మహత్యలకు సంబందించి ప్రభుత్వం సిట్టింగ్ న్యాయమూర్తి చేత విచారణ జరిపించి విద్యార్థులకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. విద్యా వ్యవస్థ పటిష్టతకు కృషి చేయాలని నాణ్యమైన ప్రమాణాలు పాటించాలని విదా ్యశాఖ అధికారులకు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బీసీ యువజన సంఘం మండల ప్రధాన కార్యదర్శి మేకల పవన్‌ముదిరాజ్, వేముల శ్రావణ్, శివకుమార్, అంజలి, గీత, స్రవంతి తదితరులు పాల్గొన్నారు.

# ఈడీ, మోడీలకు బెదిరేది లేదు:

*రాజాపేట ప్రభాతవార్త:*



బిజేపీ పార్టీ ఈడీ, మోడీ బెదిరింపులకు బిఆర్ఎస్ పార్టీ నాయకులు బెదిరే ప్రసక్తే లేదని రాష్ట్ర రజక సంఘం ప్రధాన కార్యదర్శి సట్టు తిరుమలేష అన్నారు. గురువారం రాజాపేట మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన పాత్రికేయుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. బీజేపీ పార్టీ ఉనికి చాటుకోవడం కోసం తెలంగాణ నాయకులపై కక్షపూరిత చర్యలకు పాల్పడుతుందన్నారు. ఈడీ, మోడీలకు తెలంగాణ ప్రజా ప్రతినిధులు తల వచ్చేదే లేదని తెలిపారు. తెలంగాణ ప్రజానీకం కన్నెర్ర చేస్తే బీజేపీ మాడి మసైపోతుందని హెచ్చరించారు. కల్వకుంట్ల కవిత ఒక్క పిలుపునిస్తూ లక్షలాదిమంది అభిమానులు తరలివస్తారు. కానీ ఆమె ఇంత కూడా జంక కుంట ఢిల్లీకి తరలివెళ్లిన వీర వనిత అని కొనియాడారు. కవితక్కపై కక్షపూరితంగా కేసులు పెట్టి ఇరికించాలని బీజేపీ చూస్తున్నారన్నారు. కవిత అక్రమ కేసులు బనాయించడం హాస్యాస్పందనమని అన్నారు. రాబోయే కాలంలో ఢిల్లీ పీఠాన్ని బీఆర్ఎస్ కైవసం చేసుకోవడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఆయనతో పాటు మండల బిఆర్ఎస్ పార్టీ ఉపాధ్యక్షులు ఎర్రగోగుల జశ్వంత్, రాజాపేట మండలం బిఆర్ఎస్ పార్టీ సెక్రెటరీ జనరల్ సందిల భాస్కర్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ స్వామివారి సేవలో ఆర్యవైశ్య మహిళా ప్రముఖులు

*యాదగిరిగుట్ట ప్రభాతవార్త:*



యాదాద్రి శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి వారిని గురువారం తెలంగాణ రాష్ట్ర ఆర్యవైశ్య మహాసభ మహిళా విభాగం ప్రముఖులు దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. మొకుకలు చెల్లించుకున్నారు. రాష్ట్ర అధ్యక్షురాలు ఉప్పల శారద, ప్రధాన కార్యదర్శి కాచం సుష్మ, కోశాధికారి కల్వ సుజాతతోపాటు పలువురు రాష్ట్ర మహిళా విభాగం ఆర్యవైశ్య మహిళలు దర్శించుకున్నారు. ప్రధానాలయంలో వద్ద మొక్కుకున్న అనంతరం వారికి అర్చకులు వేద ఆశీర్వచనం చేశారు. తీర్థప్రసాదాలు అందజేశారు. వీరి వెంట పొద్దుటూరి నవీన్‌కుమార్, ఉప్పల రమేష్ తదితరులు పాల్గొన్నారుయాదాద్రి శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి వారిని గురువారం తెలంగాణ రాష్ట్ర ఆర్యవైశ్య మహాసభ మహిళా విభాగం ప్రముఖులు దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. మొకుకలు చెల్లించుకున్నారు. రాష్ట్ర అధ్యక్షురాలు ఉప్పల శారద, ప్రధాన కార్యదర్శి కాచం సుష్మ, కోశాధికారి కల్వ సుజాతతోపాటు పలువురు రాష్ట్ర మహిళా విభాగం ఆర్యవైశ్య మహిళలు దర్శించుకున్నారు. ప్రధానాలయంలో వద్ద మొక్కుకున్న అనంతరం వారికి అర్చకులు వేద ఆశీర్వచనం చేశారు. తీర్థప్రసాదాలు అందజేశారు. వీరి వెంట పొద్దుటూరి నవీన్‌కుమార్, ఉప్పల రమేష్ తదితరులు పాల్గొన్నారు